# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

LGTV

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 12, | సంచిక 262, | పేజీలు -12 | మంగళవారం - 29 - జూలై - 2025 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094




## ఆపరేషన్ సిందూర్‌లో మేడిన్ ఇండియా

### ఆయుధాలు సత్తా చాటాయి: ప్రధాని మోదీ

తమిళనాడులో పర్యటించిన ప్రధాని మోదీ

పలు ప్రాజెక్టులను ప్రారంభించిన ప్రధాని

భారత్‌లో తయారైన ఆయుధాలు ఉగ్రవాదుల గూళ్లను నేలమట్టం చేయడంలో కీలక పాత్ర పోషించాయన్న మోదీ

ఢిల్లీ: ఆపరేషన్ సిందూర్‌లో మేడిన్ ఇండియా ఆయుధాలు సత్తా చాటాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పునరుద్ఘాటించారు.

## మీ అపార్ట్‌మెంట్ మెయింటెనెన్స్‌పై జీఎస్టీ వర్తిస్తుందా..?

### క్లారిటీ ఇచ్చిన నిర్మలా సీతారామన్



అపార్ట్‌మెంట్ల జీఎస్టీపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టత

నెలవారీ మెయింటెనెన్స్ రూ.7,500 దాటితేనే జీఎస్టీ వర్తింపు

సంవత్సర టర్నోవర్ రూ.20 లక్షలు దాటిన అసోసియేషన్లకు మాత్రమే ఈ నిబంధన

జీఎస్టీ చెల్లించాల్సింది అసోసియేషన్లే... ఫ్లాట్ల నివాసితులు కాదని స్పష్టీకరణ

రూ.7,500 లోపు ఛార్జీలుంటే జీఎస్టీ నుంచి పూర్తి మినహాయింపు

## పాలన గాలికి.. ప్రగతి కాటికి..

### ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటికీ మద్యం



మద్యం దుకాణాలను పల్లెలకు విస్తరించాలన్న కాంగ్రెస్ నిర్ణయంపై కేటీఆర్ ఫైర్

ఆదాయం కోసం మద్యం అమ్మకాలనే నమ్ముకుందని విమర్శ

నాడు ప్రగతి బాట పట్టిన తెలంగాణను తాగుబోతుల తెలంగాణగా మారుస్తున్నారని ఆగ్రహం

# వనమహోత్సవానికి ఉమ్మడి ఖమ్మంలో పైలెట్ ప్రాజెక్టు



## మహిళా సంఘాలకు చేపపిల్లల బాధ్యత..

యంగ్ ఇండియాకు 25 ఎకరాలు ఉండాల్సిందే

కొత్తగూడెంలో జరిగిన సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి

భద్రాద్రి కొత్తగూడెం: యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణానికి 25 ఎకరాలకు తగ్గకుండా స్థలాన్ని సేకరించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. 2,600 మంది పిల్లలు ఉండే క్యాంపస్‌లో అన్ని రకాల సౌకర్యాలు కల్పించాల్సి ఉంటుందని, 25 ఎకరాలకు పైగానే స్థలాన్ని తీసుకునేందుకు ప్రయత్నించాలన్నారు. కొత్తుగూడెంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ పథుకాల అమలు, అభివృద్ధి పనులపై జరిగిన సమీక్షలో భట్టి మాట్లాడారు. హరితహారం పేరుతో విరివిగా మొక్కలు నాటమని గత ప్రభుత్వం చెప్పుకుందని, ఉమ్మడి జిల్లాలో ఏదైనా ఒక మేజర్ పంచాయతీని యూనిట్‌గా తీసుకొని గడిచిన పదేళ్లలో అక్కడ నాటిన మొక్కలు ఎన్ని చేసిన ఖర్చు ఎంత? ఇప్పటివరకు బతికి ఉన్న మొక్కలు ఎన్ని అనే కచ్చితమైన వివరాలు సేకరించాలని అధికారులను ఆదేశించారు. ఈ పైలెట్ ప్రాజెక్టు ద్వారా వచ్చే ఫలితాలను అనుసరించి రాబోయే రోజుల్లో వనమహోత్సవం కార్యక్రమాన్ని లోపరహితంగా అమలు చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు.

మహిళా సంఘాలకు చేపపిల్లల బాధ్యత..

మత్స్యకారులకు ప్రభుత్వం ఉచితంగా అందజేసే చేపపిల్లల పెంపకం బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగించే యోచనలో ఉన్నట్టు మంత్రి వాకిటి శ్రీహరి వెల్లడించారు. గతంలో నిర్మించిన, మధ్యలో ఆగిపోయిన డబుల్ బెడ్‌రూం ఇళ్ల వివరాలను గ్రామాల వారీగా సేకరించాలని, వీటిని ఆగస్టు 15లోగా పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులకు సూచించారు. మంత్రి తుమ్మల మాట్లాడుతూ వానాకాలంలో వరద ముప్పు ఎదుర్కొనేందుకు ఉమ్మడి జిల్లాకు చెందిన అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు.



## రూ. కోటి పరిహారం ఇస్తానని రేవంత్ రెడ్డి చెప్పారు కానీ హరీశ్ రావు ఆగ్రహం

- సిగాచీ పరిశ్రమ ప్రమాద బాధితులకు పరిహార అందలేదన్న హరీశ్ రావు
- బాధిత కుటుంబాలకు న్యాయం జరగాలని అదనపు కలెక్టర్‌ను కలిసిన హరీశ్ రావు
- పరిహారం అందకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారన్న మాజీ మంత్రి

## ఫిడే వరల్డ్ కప్ లో చరిత్ర సృష్టించిన దివ్య దేశ్ ముఖ్... ఫైనల్లో హంపికి నిరాశ





ఫిడే వరల్డ్ కప్ విజేతగా మహారాష్ట్ర టీనేజర్ దివ్య దేశ్ ముఖ్

ఫైనల్లో ట్రైబ్రేకర్ లో ఓటమిపాలైన హంపి

75వ ఎత్తు తర్వాత ఓటమిని అంగీకరించిన తెలుగుతేజం



## పహల్గామ్ ఉగ్రవాదుల ఎన్ కౌంటర్!

జమ్మూలోని దాచిగామ్ లో ఎదురుకాల్పులు

'ఆపరేషన్ మహదేవ్' చేపట్టిన బలగాలు..

పహల్గామ్ ఉగ్రవాదులు ముగ్గురు హతం

# సింగపూర్ లో టువాస్ పోర్టును సందర్శించిన సీఎం చంద్రబాబు



- సింగపూర్ లో రెండో రోజు పర్యటన
- పలు కార్యక్రమాలతో చంద్రబాబు బిజీ
- సింగపూర్ ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న టువాస్ పోర్టు
- పోర్ట్ ఆఫ్ సింగపూర్ అథారిటీ రీజనల్ సీఈఓ విన్సెంట్ తో సీఎం చంద్రబాబు భేటీ

అమరావతి: రెండో రోజు సింగపూర్ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ దేశం ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న టువాస్ పోర్టును సందర్శించారు. ఆసియాలోనే రెండో అతి పెద్ద కంటైనర్ టెర్మినల్ పోర్టుగా టువాస్ పోర్టును సింగపూర్ ప్రభుత్వం నిర్మిస్తోంది. కాగా, ఏపీలో పెద్ద ఎత్తున తీర ప్రాంతం ఉందని.. తీర ప్రాంతం ఆధారంగా పెద్ద ఎత్తున పెట్టుబడులు ఆకర్షించాలని కూటమి ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. దీంట్లో భాగంగా రాష్ట్రంలో పోర్టుల అభివృద్ధికి. పోర్టు ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తోంది. ఈ క్రమంలో సింగపూర్ ప్రభుత్వం నిర్మిస్తున్న అతిపెద్ద టువాస్ పోర్టును సీఎం బృందం సందర్శించి అధ్యయనం చేసింది. టువాస్ పోర్టు సందర్శనలో భాగంగా పోర్ట్ ఆఫ్ సింగపూర్ అథారిటీ రీజనల్ సీఈఓ విన్సెంట్ తో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. పోర్టు నిర్మాణం మొదలుకుని పోర్టు నిర్వహణ, కార్యకలాపాలు వంటి అంశాలపై టువాస్ పోర్టు అధికారులతో చంద్రబాబు బృందం చర్చించింది. పోర్టు కార్యకలాపాల నిర్వహణకు ఏఐ లాంటి సాంకేతిక అంశాలను ఏ విధంగా వినియోగిస్తున్నారనే అంశంపై ఆరా తీసిన చంద్రబాబు.. టువాస్ పోర్టులోని ఆర్టిఫిషియల్ మిగతా..2లో



## ఇలాంటి ఆపరేషన్లు జరిగినప్పుడు చిన్నచిన్న విషయాలు పట్టించుకోకూడదు: రాజ్ నాథ్ సింగ్

పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత ఆపరేషన్ సిందూర్ చేపట్టిన భారత్



ఆపరేషన్ సిందూర్ పై సభకు వివరాలు తెలిపిన రాజ్ నాథ్ సింగ్



## ఏపీలో సోలార్ సెల్ యూనిట్ ఏర్పాటు చేయండి

### సింగపూర్ కంపెనీ చైర్మన్ తో మంత్రి లోకేశ్

- సింగపూర్‌లో పర్యటిస్తున్న మంత్రి నారా లోకేశ్
- ఎవర్ వోల్ట్ ఛైర్మన్ సైమన్ టాన్ తో లోకేశ్ భేటీ

## ఆపరేషన్ సిందూర్‌తో... భారత్ బలం తెలిసింది

ప్రధాని నరేంద్ర మోదీతూత్తుకుడి విమానాశ్రయంలో కొత్త టెర్మినల్ ప్రారంభం



తూత్తుకుడి విమానాశ్రయంలో టెర్మినల్‌ను ప్రారంభించి, పరిశీలిస్తున్న ప్రధాని మోదీ. చిత్రంలో కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు

చెన్నై(ప్యారిస్): ఆపరేషన్ సిందూర్‌తో భారత్ బలం తెలిసిందని, ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేయడంలో మేక్ ఇన్ ఇండియా కీలక పాత్ర వహించిందని ప్రధాని మోదీ అన్నారు. మాల్దీవుల పర్యటన ముగించుకున్న ఆయన శనివారం రాత్రి తమిళనాడులోని తూత్తుకుడికి ప్రత్యేక విమానంలో చేరుకున్నారు. తమిళుల సంప్రదాయ దుస్తులతో విచ్చేసిన మోదీకి



## విజయవాడ మెట్రోకు టెండర్లకు ఆహ్వానం

ఏపీలోనూ మెట్రో కూత

ఇప్పటికే విశాఖలో మెట్రోకు టెండర్లకు ఆహ్వానం

తాజాగా విజయవాడలోనూ ఈపీసీ విధానంలో టెండర్లు

# పహల్గామ్ ఉగ్రవాదుల ఎన్ కౌంటర్!

జమ్మూకశ్మీ: జమ్మూకశ్మీర్ లోని దాచిగామ్ లో ఎన్ కౌంటర్ కొనసాగుతోంది. పహల్గామ్ లో దాడికి పాల్పడిన ఉగ్రవాదుల కదలికలకు సంబంధించిన సమాచారంతో దాచిగామ్ లో భద్రతా బలగాలు సోదాలు చేపట్టగా ఉగ్రవాదులు కాల్పులు జరిపినట్లు సమాచారం. దీంతో భద్రతా బలగాలు ఎదురుకాల్పులు జరుపుతున్నాయి. పహల్గామ్ ఉగ్రవాదులను తుదముట్టించే లక్ష్యంతో 'ఆపరేషన్ మహదేవ్' చేపట్టినట్లు ఉన్నతాధికారులు తెలిపారు. ఈ ఆపరేషన్ లో భద్రతా బలగాలతో పాటు జమ్మూకశ్మీర్ పోలీసులు పాల్గొన్నారు.ఇప్పటి వరకు ముగ్గురు ఉగ్రవాదులను భద్రతా బలగాలు హతమార్చినట్లు సమాచారం. ఈ ముగ్గురు ఉగ్రవాదులూ పహల్గామ్ లో దాడికి పాల్పడిన వారేనని తెలుస్తోంది. అయితే, ఈ విషయంపై భద్రతా బలగాల నుంచి అధికారిక ప్రకటన ఏదీ వెలువడలేదు. ఓవైపు పార్లమెంట్ లో 'ఆపరేషన్ సిందూర్' పై చర్చ జరుగుతుండగా జమ్మూకశ్మీర్ లో ఎన్ కౌంటర్ జరగడం, అదికూడా పహల్గామ్ ఉగ్రవాదుల ఏరివేత లక్ష్యంతో ఆపరేషన్ చేపట్టడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది.

## మద్యం దుకాణాలను పల్లెలకు విస్తరించాలన్న

# కాంగ్రెస్ నిర్ణయంపై కేటీఆర్ ఫైర్



హైదరాబాద్: ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటికీ మద్యం అంటూ.. మేజర్ పంచాయతీల వరకే పరిమితమైన మద్యం దుకాణాలను పల్లెలకు విస్తరించాలన్న రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో మద్యం అమ్మకాలపై విమర్శలు చేసిన కాంగ్రెస్.. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆదాయం కోసం మద్యం అమ్మకాలనే నమ్ముకుందని దుయ్యబట్టారు. నాడు ప్రగతి బాట పట్టిన తెలంగాణను తాగుబోతుల తెలంగాణగా మారుస్తున్నారని విమర్శించారు. మద్యం ప్రియుల బలహీనతను రాష్ట్ర ఖజానాకు ఆదాయ వనరుగా మార్చుకునేందుకు కుట్ర పన్నుతుందని మండిపడ్డారు. ఈ మేరకు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఆయన పోస్టు పెట్టారు. "నాడు కేసీఆర్ పాలనలో పల్లె, పల్లెకు ప్రగతి రథచక్రాలు. ప్రతి చేనుకు నీళ్లు.. ప్రతి చేతికి పని. ఇంటింటికి తాగునీళ్లు.. ఆడబిడ్డలకు తప్పిన ఇబ్బందులు. నాడు ప్రగతిబాట పట్టిన తెలంగాణను తాగుబోతుల తెలంగాణగా మారుస్తున్నారని నిందలు. నేడు పల్లె, పల్లెలో మద్యం దుకాణాలు ఏర్పాటు చేసి మద్యం ప్రియుల బలహీనతను రాష్ట్ర ఖజానాకు ఆదాయ వనరుగా మార్చుకునే కుట్ర. అన్ని రంగాలలో తెలంగాణ ప్రగతిని దెబ్బతీసి .. ఇప్పుడు తీరిగ్గా ఆదాయం కోసం మద్యం అమ్మకాలను నమ్ముకున్న అసమర్థ కాంగ్రెస్ సర్కార్. ఏడాది క్రితం సగటున ఒక వ్యక్తి మద్యం కోసం చేసే ఖర్చు రూ.897. ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో సగటున ఒక వ్యక్తి మద్యం మీద చేస్తున్న ఖర్చు రూ.1623కు పెరిగింది. లైసెన్స్ గడువు మూడేళ్లకు పెంచి, ధరఖాస్తు ధర రూ.3 లక్షలకు పెంచాలని నిర్ణయం. నాడు మద్యం అమ్మకాలపై విమర్శలు, నేడు అధికారం దక్కించుకుని ఆదాయం కోసం మద్యం అమ్మకాలనే నమ్ముకున్న కాంగ్రెస్ సర్కార్. ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటికీ మద్యం. పాలన గాలికి.. ప్రగతి కాటికి" అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

## ఆపరేషన్ సిందూర్‌తో... భారత్ బలం తెలిసింది

చెన్నై(ప్యారిస్): ఆపరేషన్ సిందూర్‌తో భారత్ బలం తెలిసిందని, ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేయడంలో మేక్ ఇన్ ఇండియా కీలక పాత్ర వహించిందని ప్రధాని మోదీ అన్నారు. మాల్దీవుల పర్యటన ముగించుకున్న ఆయన శనివారం రాత్రి తమిళనాడులోని తూత్తుకుడికి ప్రత్యేక విమానంలో చేరుకున్నారు. తమిళుల సంప్రదాయ దుస్తులతో విచ్చేసిన మోదీకి రాష్ట్ర గవర్నర్ ఆర్.ఎన్.రవి, కేంద్ర మంత్రులు రామ్మోహన్‌నాయుడు, ఎల్.మురుగన్, రాష్ట్ర మంత్రి తంగం తెన్నరసు తదితరులు స్వాగతం పలికారు. రూ.450 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తూత్తుకుడి విమానాశ్రయంలో విస్తరించిన కొత్త టెర్మినల్‌ను మోదీ ప్రారంభించారు. రాష్ట్రంలో రూ.4,900 కోట్లతో పూర్తిచేసిన వివిధ రహదారులు, రైల్వే మార్గాలను ఆయన జాతికి అంకితం చేశారు. అనంతరం మాట్లాడుతూ.. బ్రిటన్, మాల్దీవుల పర్యటనల్లో చారిత్రక ఒప్పందాలపై సంతకాలు చేసినట్లు చెప్పారు. ఆత్మవిశ్వాసంతో భారత్ అభివృద్ధి చెందుతోందన్నారు. తమిళనాడును అభివృద్ధి చేసే పని 2014లో ప్రారంభం అయిందని, ఈ 11 ఏళ్లలో రహదారులు, ఇంధనం, విమానాశ్రయాలు సహా పలు పథకాలను పూర్తి చేసినట్లు చెప్పారు. తూత్తుకుడి విమానాశ్రయం కొత్త టెర్మినల్ ద్వారా ఏడాదికి 20 లక్షల మంది రాకపోకలు సాగించొచ్చన్నారు. పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ.. దక్షిణ తమిళనాడు ముఖద్వారంగా తూత్తుకుడి మారుతుందని, వాణిజ్యం వృద్ధి చెందుతుందని, కొత్త విమానాశ్రయాల వల్ల లక్షల మందికి ఉపాధి లభిస్తుందని చెప్పారు.

# తెలంగాణలో జోరుగా - స్విగ్గీ పాలిటిక్స్

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. రాజకీయాలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దేశ రాజకీయాల్లో చోటు చేసుకుంటోన్న మార్పులు, విపరీత ధోరణిపై ఆందోళన వ్యక్తం చేశారు. భారత్ వంటి ప్రజాస్వామ్య దేశాలకు ఇలాంటి రాజకీయాలు ఏ మాత్రం మంచివి కావని ఆయన అభిప్రాయపడ్డారు. హైదరాబాద్ లో క్యాపిటల్ ఫౌండేషన్ సొసైటీ, ఇక్ఫాయ్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఉత్తమ పార్లమెంటేరియన్ స్వర్గీయ ఎస్ జైపాల్ రెడ్డి డెమాక్రసీ అవార్డును ప్రముఖ రచయిత మోహన్ గురుస్వామికి అందించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడారు. ధన ప్రభావం విపరీతంగా పెరిగిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామిక స్ఫూర్తికి ప్రమాదకర పరిస్థితులు తలెత్తుతున్నాయని అన్నారు. ధన ప్రభావం తగ్గి విలువలతో కూడిన సిద్ధాంతపరమైన రాజకీయాలు ఉండాలని చెప్పారు. సిద్ధాంతపరమైన రాజకీయాలు కాకుండా ఎవరెంత వేగంగా డెలివరీ చేస్తారన్న 'స్విగ్గీ పాలిటిక్స్' తెరమీదకొచ్చాయని, ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదకర పరిణామమని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. యూనివర్సిటీల్లో సిద్ధాంతపరమైన విద్యార్థి రాజకీయాలు రావలసిన అవసరం ఉందని అన్నారు. జైపాల్ రెడ్డి విద్యార్థి నాయకుడిగా, శాసనసభ్యుడిగా, పార్లమెంట్ సభ్యుడిగా, కేంద్ర మంత్రిగా... వివిధ హోదాల్లో ప్రాతినిధ్యం వహించి సుదీర్ఘంగా సిద్ధాంతపరమైన రాజకీయాలు చేశారని గుర్తు చేశారు. 1984లో పార్లమెంట్‌లో అడుగుపెట్టినప్పటి నుంచి 35 ఏళ్లు వెనుదిరిగి చూడకుండా దేశ రాజకీయాల్లో రాణించారని, దీనికి కారణం.. విలువలు, సిద్ధాంతాలే కారణమని పేర్కొన్నారు. 1969 లో రాజకీయాల్లో అడుగుపెట్టి 50 సంవత్సరాల పాటు అంటే 2019 చివరి శ్వాస వరకు ప్రజల పక్షాన, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారని రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణ నుంచి దేశ రాజకీయాల్లో జైపాల్ రెడ్డి బలమైన ముద్ర వేశారని, ఆయనకు రాజకీయ ప్రత్యర్థులే గానీ శత్రువులు ఎవరూ లేరని అన్నారు. సిద్ధాంతపరమైన రాజకీయాలే తప్ప వారు ఏనాడూ పదవులను ఆశించలేదని వ్యాఖ్యానించారు. తెలంగాణ నుంచి గొప్పగా రాణించిన పీవీ నరసింహారావు తర్వాత జైపాల్ రెడ్డి చట్ట సభల్లో ఈ ప్రాంతానికి గుర్తింపు తెచ్చారని చెప్పారు. తెలంగాణ ఏర్పాటులో జైపాల్ రెడ్డి పాత్ర విస్మరించలేనిదని, ఆయన లేకపోతే తెలంగాణ వచ్చి ఉండేది కాదని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఆయన సమయస్ఫూర్తి, అనుభవంతో ఉభయ సభల్లో బిల్లును ఆమోదింప జేయడంలో అత్యంత కీలక పాత్ర పోషించారని, రాజ్యసభలో సవరణలు ప్రతిపాదించినప్పుడు గాని, కేంద్ర కేబినేట్‌లో గాని జైపాల్ రెడ్డి గారు చూపించిన చొరవ మరువలేనిదని చెప్పారు. సిద్ధాంతపరమైన రాజకీయాలను నమ్మేవారు, పాటించేవారు, సిద్ధాంతాల కోసమే పనిచేసే వాళ్లు దేశ రాజకీయాల్లో తగ్గుతూ వస్తున్నారని, ఇది దేశానికి, ప్రజాస్వామిక స్ఫూర్తికి ప్రమాదకరమని రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. దేశం వేగంగా ప్రమాదం వైపు ప్రయాణిస్తోందని, ప్రజాస్వామిక విలువలు తగ్గి పొలిటికల్ మేనేజ్‌మెంట్లు, పొలిటికల్ మేనేజర్స్ ఎక్కువయ్యారని అన్నారు. కార్యకర్తలు పోయి వాలంటీర్స్ వచ్చారని, కార్యకర్తలు లేని రాజకీయాలు దేశ భవిష్యత్తుకు ప్రమాదకరమని పేర్కొన్నారు. దేశ రాజకీయాల్లో ధన ప్రభావం తగ్గాల్సిన అవసరం ఉందని, వ్యక్తిగత రాజకీయాలకంటే సిద్ధాంతపరమైన భిన్నాభిప్రాయాలు ఉండే రాజకీయాలు ప్రజాస్వామిక విలువలను కాపాడుతాయని అన్నారు.

## సింగపూర్ లో టువాస్ పోర్టును సందర్శించిన సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

టువాస్ పోర్టులోని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సుతో కూడిన ఆటోమేషన్ వ్యవస్థను పరిశీలించారు. అతిపెద్ద కంటైనర్ టెర్మినల్ పోర్టు నిర్మాణానికి ఎంత ఖర్చు అయింది... ఎన్ని విడతల్లో టువాస్ పోర్టు నిర్మాణం చేపడుతున్నారనే అంశాలను సీఎం అడిగి తెలుసుకున్నారు. మొత్తంగా రూ. 1.70 లక్షల కోట్ల వ్యయంతో టువాస్ పోర్టు నిర్మాణం చేపడుతున్నట్టు పోర్టు అథారిటీ సీఈఓ విన్సెంట్ చెప్పారు. నాలుగు విడతలుగా పోర్టును నిర్మించాలని తమ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందని విన్సెంట్ చెప్పారు. ఏపీలో ప్రతి 50 కిలోమీటర్ల తీర ప్రాంతంలో ఓ పోర్టు నిర్మించాలనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించుకుంటోంది. పోర్టుల నిర్మాణం మొదలుకుని ఆయా పోర్టుల్లో ఆపరేషన్స్, కార్గో హ్యాండ్లింగ్ తదితర అంశాల్లో ఆటోమేషన్, ఏఐ టెక్నాలజీని వినియోగించాలని ప్రభుత్వం భావిస్తోంది. పోర్టులు, ఎయిర్ పోర్టులు, పారిశ్రామిక కారిడార్లతో ఏపీని లాజిస్టిక్ హబ్ గా తీర్చిదిద్దేందుకు టువాస్ పోర్టు అనుసరిస్తున్న విధానాలు ఎంతవరకు ఉపకరిస్తాయన్న అంశంపై సీఎం చంద్రబాబు, మంత్రుల బృందం అధ్యయనం నిర్వహించింది. పోర్టు ఆధారిత పరిశ్రమలు, కార్యకలాపాలు నిర్వహణ వివరాలను ముఖ్యమంత్రి చంద్రబాబు సింగపూర్ పోర్టు అథార్టీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు ఏపీ పోర్టులను సింగపూర్ భాగస్వామ్యంతో అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దే అవకాశాలపై సింగపూర్ అధికారులతో ముఖ్యమంత్రి బృందం సమాలోచనలు జరిపింది. రియల్ టైమ్ కార్గో ట్రాకింగ్, గ్రీన్ పోర్టు డెవలప్మెంట్, పోర్టుల్లో అనుబంధ పరిశ్రమల ఏర్పాటుకు సమగ్రమైన ప్రణాళికలు వంటి విషయాల్లో సింగపూర్ అనుసరిస్తున్న విధానాలను అడిగి తెలుసుకున్నారు. ఏపీలోని పోర్టుల ఆధునీకరణలో సింగపూర్ మోడల్ ను అనుసరించే అంశాన్ని కూడా సీఎం, మంత్రుల బృందం అధ్యయనం చేసింది. దీంట్లో భాగంగా సింగపూర్ ప్రభుత్వ భాగస్వామ్యం, టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్, జాయింట్ వెంచర్ల ఏర్పాటు వంటి విషయాలపై పోర్టు ఆఫ్ సింగపూర్ అథారిటీ అధికారులతో సీఎం బృందం చర్చించింది. ముఖ్యమంత్రితో పాటు మంత్రులు నారా లోకేశ్, టీజీ భరత్, ఏపీ ప్రభుత్వ ఉన్నతాధికారులు టువాస్ పోర్టును సందర్శించారు.

# గ్రీన్ ఎనర్జీ, డేటా సెంటర్ల ఏర్పాటుకు సహకరించండి



అమరావతి: గ్రీన్ ఎనర్జీ రంగంలో ఆంధ్రప్రదేశ్ భారీ ప్రాజెక్టులను చేపట్టిందని ఇందులో సింగపూర్ నుంచి మరింత సహకారాన్ని ఆశిస్తున్నామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. సింగపూర్ లో రెండో రోజు పర్యటనలో భాగంగా ఆ దేశ వాణిజ్య పరిశ్రమల శాఖలోని మానవ వనరులు, శాస్త్ర సాంకేతిక విభాగం మంత్రి టాన్ సీ లాంగ్ తో సీఎం చంద్రబాబు, మంత్రులు, అధికారుల బృందం భేటీ అయింది. అలాగే గ్రీన్ హైడ్రోజన్, ట్రాన్స్ మిషన్ కారిడార్లు, పోర్టులు తదితర రంగాల్లో సింగపూర్ కంపెనీలు భాగస్వామ్యం వహించాలని ముఖ్యమంత్రి కోరారు. డేటా సెంటర్ల ఏర్పాటుకు సంబంధించిన అంశంలోనూ సింగపూర్ భాగస్వామ్యం అవసరమని సీఎం చంద్రబాబు అన్నారు. లాజిస్టిక్ రంగంలో సింగపూర్ బలంగా ఉందని.. ప్రస్తుతం ఏపీలోనూ పోర్టుల నిర్మాణం వేగంగా జరుగుతోందని సింగపూర్ మంత్రికి సీఎం చంద్రబాబు వివరించారు. పోర్టులు, లాజిస్టిక్స్ రంగంలో ఉత్తమ విధానాలను అనుసరించటంలో సింగపూర్ ఏపీకి సహకరించాలని సీఎం కోరారు. మానవ వనరులు, సైన్స్ అండ్ టెక్నాలజీ, ట్రేడ్ రంగాల్లో సింగపూర్ భాగస్వామ్యం అవసరమని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. మరోవైపు గత ప్రభుత్వం హయాంలో సింగపూర్ కంపెనీలు ఎదుర్కొన్న ఇబ్బందులు, వాటిని పరిష్కరించే అంశంపై సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్ తో సీఎం చర్చించారు. గతంలో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా రికార్డులు సరి చేసేందుకే సింగపూర్ వచ్చానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సింగపూర్ పై ఉన్న అభిమానంతో గతంలో హైదరాబాద్ లో సింగపూర్ టౌన్ షిప్ నిర్మించామని చంద్రబాబు గుర్తు చేశారు. సింగపూర్ ను చూసే గతంలో హైదరాబాద్ లో రాత్రిపూట రోడ్లను శుభ్రం చేసే కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. మరోవైపు ఏపీలో నవంబరు నెలలో జరిగే భాగస్వామ్య సదస్సుకు హాజరు కావాలని సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్ ను సీఎం చంద్రబాబు ఆహ్వానించారు.

గృహ నిర్మాణం, సబ్ సీ కేబుల్ రంగాల్లో కలిసి పని చేసేందుకు సింగపూర్ ఆసక్తి

ఏపీలో గృహ నిర్మాణం, సబ్ సీ కేబుల్ రంగంలో కలిసి పని చేసేందుకు ఆసక్తిగా ఉన్నామని సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్ సీఎంకు తెలిపారు. ఈ రంగంలో సింగపూర్- ఏపీ కలిసి పని చేస్తామని వెల్లడించారు. గ్రీన్ ఎనర్జీ, గృహనిర్మాణం లాంటి అంశాల్లో ప్రపంచ బ్యాంకుతో కలిసి పని చేస్తున్నామని సింగపూర్ మంత్రి ఏపీ సీఎంకు వివరించారు. గతంలో హైదరాబాద్ వచ్చి సీఎం చంద్రబాబుతో కలిశానని సింగపూర్ మంత్రి నాటి సంగతులను గుర్తు చేసుకున్నారు. ఈ సమావేశానికి మంత్రులు నారా లోకేశ్, నారాయణ, టీజీ భరత్ సహా ఏపీ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## వేగవంతమైన ట్రాన్స్ ఫర్మేషన్ కోసం

# సింగపూర్ తో కలిసి పనిచేస్తాం



అమరావతి: వేగంగా అభివృద్ధి చెందుతున్న నేటి సాంకేతిక యుగంలో సంప్రదాయ విద్యా విధానం సరిపోదని, నాలుగో పారిశ్రామిక విప్లవం కేవలం సాంకేతిక నైపుణ్యాలను మాత్రమే కాకుండా, సంక్లిష్ట సమస్యలను పరిష్కరించగల సామర్థ్యాలను కూడా కోరుకుంటుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. సింగపూర్ లో 'నైపుణ్యాల నుంచి సామర్థ్యాలకు శ్రామికశక్తి పరివర్తనను వేగవంతం చేయడం' అనే అంశంపై జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, డైనమిక్ వాతావరణంలో సవాళ్లను స్వీకరించే, నూతనన అంశాలను ఆవిష్కరించే, సమస్యలను పరిష్కరించే సామర్థ్యం యువతకు అవసరమని ఉద్ఘాటించారు.

ఆవిష్కరణలకు కేంద్రంగా ఆంధ్రప్రదేశ్

ఆంధ్రప్రదేశ్‌ను ఆవిష్కరణలకు కేంద్రంగా, శ్రామిక శక్తి పరివర్తనలో అగ్రగామిగా నిలబెట్టేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని లోకేశ్ తెలిపారు. యువతను కేవలం ఉద్యోగాల కోసం మాత్రమే కాకుండా, భవిష్యత్తుకు అవసరమైన నైపుణ్యాలతో సిద్ధం చేస్తున్నామని చెప్పారు. అంతర్జాతీయ సాంకేతిక మార్పులకు అనుగుణంగా రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో నైపుణ్యాభివృద్ధి కోర్సులను ప్రవేశపెడుతున్నామని, సంప్రదాయ విద్యా విధానానికి స్వస్తి పలకాలని, పాఠ్యప్రణాళికలో సమూల మార్పులు తీసుకురావాలని పిలుపునిచ్చారు. పరిశోధన, ఆవిష్కరణలు, విద్యార్థి మార్పిడి కార్యక్రమాలు, వ్యవస్థాపకతపై సింగపూర్ విశ్వవిద్యాలయాలతో కలిసి పనిచేయడానికి ఆంధ్రప్రదేశ్ సిద్ధంగా ఉందని ఆయన ప్రకటించారు.

సింగపూర్ నుంచి పాఠాలు: నిరంతర అభ్యాసం మరియు నైపుణ్య విశ్వవిద్యాలయాలు

నైపుణ్యాన్ని ఉపయోగించుకోవడం, శ్రామిక శక్తి అభివృద్ధి, ముఖ్యంగా జీవితకాల అభ్యాస రంగంలో సింగపూర్ ప్రపంచవ్యాప్తంగా అగ్రగామిగా ఉందని లోకేశ్ ప్రశంసించారు. నాన్యాంగ్ టెక్నలాజికల్ యూనివర్సిటీ (%చీఖ%), సింగపూర్ యూనివర్సిటీ ఆఫ్ సోషల్ సైన్సెస్ (%ూఖూ%) వంటి సంస్థలు నిరంతర విద్య, నైపుణ్యాల పెంపుదలకు ప్రాధాన్యత ఇచ్చే కార్యక్రమాలను ప్రారంభించాయని ఆయన గుర్తు చేశారు. %చీఖ%లో అసోసియేట్ ప్రొఫెసర్ సియా సీవ్ కీన్, %ూఖూ%లో డాక్టర్ యాప్ మీన్ షెంగ్ అభివృద్ధి చేసిన నమూనాల మాదిరిగానే ఆంధ్రప్రదేశ్‌లో జీవితకాల అభ్యాసంపై దృష్టి సారించే నైపుణ్య విశ్వవిద్యాలయాలను స్థాపించే ప్రక్రియను ప్రారంభించినట్లు మంత్రి తెలిపారు.

పరిశ్రమ-విద్యా సంస్థల సహకారం: నైపుణ్య అంతరాన్ని తగ్గించడం

సింగపూర్ విద్యా వ్యవస్థ బలాల్లో పరిశ్రమ-విద్యా రంగ సహకారం ముఖ్యమైందని లోకేశ్ పేర్కొన్నారు. సింగపూర్ మేనేజ్‌మెంట్ యూనివర్సిటీ , సింగపూర్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ అండ్ డిజైన్‌వంటి సంస్థలు పరిశ్రమ అవసరాలను తమ పాఠ్యాంశాల్లో విజయవంతంగా చేర్చాయని, విద్యార్థులు విద్యాపరంగా నైపుణ్యం కలిగి ఉండటమే కాకుండా పరిశ్రమలకు సిద్ధంగా ఉండేలా తయారుచేస్తున్నాయని ఆయన వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లోని విశ్వవిద్యాలయాలు, పరిశ్రమలు సంయుక్తంగా పాఠ్యాంశాలు, ఇంటర్న్‌షిప్‌లు, పరిశోధన ప్రాజెక్టులను రూపొందించేలా ఇండస్ట్రీ-విద్యారంగ కన్సార్టియం ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నామని లోకేశ్ తెలిపారు. విద్యారంగం, పరిశ్రమల మధ్య అంతరాన్ని తగ్గించే నమూనాలను అభివృద్ధి చేయడానికి %ూవీఖ, ూఖుఱ%లతో కలిసి పనిచేయడానికి ఆసక్తిగా ఉన్నామని ఆయన వెల్లడించారు.

నైపుణ్యాభివృద్ధి మిషన్ మరియు అంతర్జాతీయ భాగస్వామ్యాలు

సింగపూర్‌లోని స్కిల్స్ఎస్‌జి వెంచర్స్ పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను రూపొందించడంలో కీలక పాత్ర పోషించిందని లోకేశ్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఉద్భవిస్తున్న సాంకేతికతలు వంటి రంగాలలో యువతలో నైపుణ్యాన్ని పెంపొందించేందుకు నైపుణ్యాభివృద్ధి మిషన్‌ను అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు. తమ పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను అభివృద్ధి చేయడానికి స్కిల్స్ఎస్‌జి వెంచర్స్ సహకారాన్ని కోరుతున్నామని లోకేశ్ ప్రకటించారు.

ఈ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌లో నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ సింగపూర్ రిజిస్ట్రార్ ఆర్. రాజారామ్, నన్యాంగ్ టెక్నాలజీ యూనివర్సిటీ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ సియా స్యూ, సింగపూర్ మేనేజ్‌మెంట్ యూనివర్సిటీ ప్రొఫెసర్ ప్రదీప్ రెడ్డి, సింగపూర్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ అండ్ డిజైన్ చైర్ ప్రొఫెసర్ రాజేష్ ఎలర మోహన్, సింగపూర్ యూనివర్సిటీ ఆఫ్ సోషల్ సైన్స్ అసోసియేట్ ప్రొఫెసర్ యాప్ మీన్ షెంగ్, స్కిల్ ఎస్ఎస్ జి వెంచర్స్ బిజినెస్ డెవలప్‌మెంట్ డైరెక్టర్లు చెన్, హాంగ్ సియాంగ్ పాల్గొన్నారు.

## మీ అపార్ట్‌మెంట్ మెయింటెనెన్స్‌పై జీఎస్టీ వర్తిస్తుందా..?

ఢిల్లీ: దేశవ్యాప్తంగా అపార్ట్‌మెంట్లలో నివసించే లక్షలాది మందికి, వాటి సంక్షేమ సంఘాలకు జీఎస్టీ విషయంలో కేంద్ర ప్రభుత్వం పూర్తి స్పష్టత ఇచ్చింది. అపార్ట్‌మెంట్ నిర్వహణ (మెయింటెనెన్స్) ఛార్జీలపై జీఎస్టీ విధింపునకు సంబంధించిన గందరగోళానికి తెరదించుతూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సోమవారం నాడు లోక్‌సభలో కీలక వివరాలు వెల్లడించారు. నెలవారీ మెయింటెనెన్స్ ఛార్జీ ప్రతి సభ్యుడికి రూ.7,500 దాటినప్పుడు మాత్రమే జీఎస్టీ వర్తిస్తుందని ఆమె తేల్చిచెప్పారు. లోక్‌సభలో ఓ ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానం ఇస్తూ, జీఎస్టీ నిబంధనలను మంత్రి వివరించారు. ఏ అపార్ట్‌మెంట్ అసోసియేషన్ అయినా రెండు పరిధులు దాటినప్పుడే జీఎస్టీ పరిధిలోకి వస్తుందని తెలిపారు. మొదటిది, అసోసియేషన్ వార్షిక టర్నోవర్ రూ.20 లక్షలు దాటాలి (ప్రత్యేక కేటగిరీ రాష్ట్రాల్లో ఇది రూ.10 లక్షలు). రెండవది, సభ్యుల నుంచి వసూలు చేసే నెలవారీ నిర్వహణ ఛార్జీ రూ.7,500 కంటే ఎక్కువగా ఉండాలి. ఈ రెండు నిబంధనలు వర్తించినప్పుడే ఆ అసోసియేషన్ 18 శాతం జీఎస్టీ చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ జీఎస్టీ భారం ఫ్లాట్లలో నివసించే వారిపై నేరుగా పడదని మంత్రి హామీ ఇచ్చారు. జీఎస్టీని చెల్లించాల్సిన బాధ్యత పూర్తిగా అపార్ట్‌మెంట్ అసోసియేషన్లదేనని, ఎందుకంటే అవే సేవలను అందిస్తున్నాయని పేర్కొన్నారు. "నివాసితులు చెల్లించే నెలవారీ మెయింటెనెన్స్ ఎంత ఉన్నప్పటికీ, వారిపై జీఎస్టీకి సంబంధించి ఎలాంటి నిబంధనలు లేవు" అని ఆమె తన సమాధానంలో పేర్కొన్నారు. గతంలో ఈ మినహాయింపు పరిమితి రూ.5,000గా ఉండేదని, 2018 జనవరి 18న జరిగిన 25వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశం సిఫార్సుల మేరకు దానిని రూ.7,500కు పెంచినట్లు మంత్రి గుర్తుచేశారు. ఒకవేళ బకాయిపడ్డ పన్నును నిర్ణీత గడువులోగా చెల్లిస్తే, జరిమానా లేకుండా లేదా తక్కువ జరిమానాతో చెల్లించే వెసులుబాటు కూడా కల్పించినట్లు తెలిపారు. జీఎస్టీపై అవగాహన కల్పించేందుకు వర్క్‌షాప్‌లు, ఫెసిలిటేషన్ సెంటర్ల ద్వారా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, జీఎస్టీ స్టేటస్ కోసం అసోసియేషన్లు తమ నివాసితుల నుంచి ఎలాంటి అధికారిక లేఖలు తీసుకోవాల్సిన అవసరం లేదని ఆమె స్పష్టం చేశారు.

## రూ. కోటి పరిహారం ఇస్తానని

## రేవంత్ రెడ్డి చెప్పారు కానీ.. హరీశ్ రావు ఆగ్రహం

హైదరాబాద్: సిగాచీ పరిశ్రమ ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు రూ. కోటి పరిహారం అందేలా చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారని, కానీ రోజులు గడుస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. సిగాచీ బాధిత కుటుంబాలకు ఇప్పటికీ పరిహారం అందలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సిగాచీ ప్రమాద బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలంటూ ఆయన సంగారెడ్డి అదనపు కలెక్టర్‌ను కలిశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పరిహారం అందలేదని బాధిత కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. పరిహారం ఎప్పుడు ఇస్తారని వారు నిలదీస్తున్నారని హరీశ్ రావు ప్రశ్నించారు. పరిహారం కోసం అధికారులను కలిస్తే నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని ఆరోపించారు. కొన్ని కుటుంబాలకు లక్ష రూపాయలు మాత్రమే పరిహారం అందిందని ఆవేదన వ్యక్తం చేశారు. మృతులు, క్షతగాత్రుల వివరాలను ఇంకా ప్రకటించలేదని విమర్శించారు. ఎంతమందికి పరిహారం ఇచ్చారో అధికారికంగా చెప్పాలని డిమాండ్ చేశారు.

## ఫిడే వరల్డ్ కప్ లో చరిత్ర సృష్టించిన

## దివ్య దేశ్ ముఖ్... ఫైనల్లో హంపికి నిరాశ

ఢిల్లీ: జార్జియాలో జరిగిన ఫిడే చెస్ వరల్డ్ కప్ లో తెలుగుతేజం కోనేరు హంపికి నిరాశ ఎదురైంది. కోనేరు హంపి, దివ్య దేశ్ ముఖ్ మధ్య జరిగిన ఫైనల్లో తొలి రెండు గేములు డ్రాగా ముగియడంతో, విజేతను నిర్ణయించేందుకు టైబ్రేకర్ నిర్వహించారు. టైబ్రేకర్ పోరులో హంపి ఓటమిపాలైంది. మహారాష్ట్రకు చెందిన 19 ఏళ్ల అమ్మాయి దివ్య దేశ్ ముఖ్ విజేతగా నిలిచింది. తద్వారా, ఫిడే మహిళల చెస్ వరల్డ్ కప్ లో విజేతగా నిలిచిన తొలి భారతీయురాలిగా చరిత్ర సృష్టించింది. ఇప్పటివరకు ఇంటర్నేషనల్ మాస్టర్ గా ఉన్న దివ్య ఈ విజయంతో గ్రాండ్ మాస్టర్ హోదా పొందింది. నేటి టైబ్రేకర్ పోరులో 75వ ఎత్తు అనంతరం కోనేరు హంపి ఓటమిని అంగీకరించింది.

## ఇలాంటి ఆపరేషన్లు జరిగినప్పుడు చిన్నచిన్న

## విషయాలు పట్టించుకోకూడదు: రాజ్ నాథ్ సింగ్

ఢిల్లీ: పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ పాకిస్థాన్ ను కాళ్లబేరానికి తీసుకువచ్చిందని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అన్నారు. మే 7న చేపట్టిన ఈ ఆపరేషన్ లో భారత్ తిరుగులేని విజయం సాధించిందని, ఇంత భారీ ఆపరేషన్ చేపట్టినప్పుడు చిన్న చిన్న విషయాలు పట్టించుకోకూడదని అన్నారు. భారత సైన్యం ఘనతలను విపక్షాలు తక్కువ చేసి మాట్లాడడం సరికాదని హితవు పలికారు. ఉధంపూర్, భుజ్ సైనిక స్థావరాలకు వెళ్లి తాను ప్రత్యక్షంగా చూశానని, కానీ విపక్షాలు మన సైనిక సత్తాను ప్రశ్నిస్తుండడం బాధాకరమని రాజ్ నాథ్ పేర్కొన్నారు.

రాజ్ నాథ్ వ్యాఖ్యల ముఖ్యాంశాలు

ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత సైన్యం ఎన్నో జాగ్రత్తలు తీసుకుంది. పాక్ లోని సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆపరేషన్ నిర్వహించాం.

పీఓకే, పాక్ లోని ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేసి 100 మంది ఉగ్రవాదులను హతమార్చాం. 7 ఉగ్రవాద స్థావరాలు పూర్తిగా నేలమట్టం అయ్యాయి.

ఆపరేషన్ సిందూర్ కేవలం 22 నిమిషాల్లోనే ముగిసింది. కానీ ఆపరేషన్ సిందూర్ తర్వాత పాక్ సైన్యం మనపై ప్రతీకార దాడులకు దిగింది. దాంతో మన సైనికులు మిసైళ్లతో విరుచుకుపడ్డారు. పాక్ అస్త్రాలను మన రక్షణ వ్యవస్థలు సమర్థంగా అడ్డుకుని, తిప్పికొట్టాయి. మన దాడుల్లో పాక్ గడ్డపై ఓ మిస్సైల్ లాంచింగ్ స్టేషన్ ధ్వంసమైంది.మన వాయుసేన పరాక్రమంతో పాక్ వణికిపోయింది. త్రివిధ దళాలు సమన్వయంతో సాగించిన దాడులకు పాక్ వద్ద సమాధానం లేకపోయింది. దాంతో కాళ్లబేరానికి వచ్చింది. ఆపరేషన్ సిందూర్ తర్వాత ఉగ్రవాదుల అంత్యక్రియల్లో పాక్ సైనికాధికారులు పాల్గొన్నారు. అదీ పాక్ చరిత్ర. ఉగ్రవాదాన్ని పాక్ పెంచి పోషిస్తోందనడానికి అదే బలమైన నిదర్శనం. 1999లో శాంతిని కోరుతూ అటల్ బిహారీ వాజ్ పేయి లాహోర్ యాత్ర చేపట్టారు. కానీ ఆనాడు వాజ్ పేయి కఠిన నిర్ణయం తీసుకుని ఉంటే పాకిస్థాన్ ఆ మర్నాటి సూర్యోదయం చూసేది కాదు.

## ఏపీలో సోలార్ సెల్ యూనిట్ ఏర్పాటు చేయండి

అమరావతి: సీఎం చంద్రబాబుతో పాటు రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ కూడా సింగపూర్‌లో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ఈ పర్యటనలో భాగంగా ఈ రోజు ఎవర్‌వోల్ట్ గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ ఛైర్మన్ సైమన్ టాన్ తో మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పలు కీలక ప్రతిపాదనలు చేశారు. "2029 నాటికి ఏపీలో 160 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యం కలిగి ఉండాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇందుకు అనుగుణంగా ఇంటిగ్రేటెడ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ-2024ను ప్రకటించాం. రెన్యూ, సుజలాన్ వంటి బడా సంస్థలు ఇప్పటికే రాష్ట్రంలో తమ కార్యకలాపాలు ప్రారంభించాయి. ఏపీలో పెద్దఎత్తున సోలార్ సెల్, మాడ్యూల్, బ్యాటరీ తయారీ యూనిట్ ఏర్పాటు చేయాలని కోరుతున్నాం" అని తెలిపారు. ఏపీలో అధునాతన సౌరశక్తి నిల్వ ఆవిష్కరణల కోసం ఎవర్ వోల్ట్ రిసెర్చ్ అండ్ డెవలప్ మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఏపీలోని ఐటీఐలలో రెన్యువబుల్ ఎనర్జీ స్కిల్ డెవలప్ మెంట్ ట్రైనింగ్ కు సహకారం అందించాలని మంత్రి లోకేశ్ కోరారు. దీనిపై ఎవర్ వోల్ట్ ఛైర్మన్ సైమన్ టాన్ స్పందిస్తూ... ఏపీ ఎంపికచేసిన ఒక ఐటీఐలో రెన్యువబుల్ ఎనర్జీపై ప్రత్యేకంగా నైపుణ్య శిక్షణ ఇస్తామని తెలిపారు. బెంగుళూరు ప్రధాన కేంద్రంగా పనిచేస్తున్న ఎవర్ వోల్ట్ గ్రీన్ ఎనర్జీ సంస్థ... సోలార్ సెల్స్, మాడ్యూల్స్, రూఫ్ టాప్ సొల్యూషన్స్, ఎనర్జీ స్టోరేజీ ఉత్పత్తుల్లో ప్రత్యేకతను కలిగి ఉందని చెప్పారు. ఈ ఏడాది మార్చినాటికి 1 గిగావాట్ ఉత్పత్తి సామర్థ్యాన్ని సాధించిన తమ సంస్థ... 2026 నాటికి 3 గిగావాట్ల చేరుకునే లక్ష్యంతో పనిచేస్తోందని చెప్పారు. తమ సంస్థ ఉన్నతస్థాయి బృందంతో మాట్లాడి, ఏపీలో యూనిట్ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తామని సైమన్ టాన్ చెప్పారు.

## విజయవాడ మెట్రోకు టెండర్లకు ఆహ్వానం

అమరావతి: ఇక ఏపీలోనూ మెట్రో రైలు కూత వినిపించనుంది. విజయవాడ, విశాఖపట్నం నగరాల్లో మెట్రో రైలు వ్యవస్థల ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. ఇప్పటికే విశాఖ మెట్రోకు టెండర్లు పిలవగా... తాజాగా, విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టు కోసం టెండర్లు ఆహ్వానించారు. ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ ఈ మేరకు ఈపీసీ విధానంలో టెండర్లకు ఆహ్వానం పలికింది. ఇందులో భాగంగా 32 మెట్రో స్టేషన్లు, ఒక అండర్ గ్రౌండ్ మెట్రో స్టేషన్ నిర్మించనున్నారు. విజయవాడ మెట్రో తొలి దశలో రెండు కారిడార్ల నిర్మాణం చేపట్టనున్నారు. కారిడార్-1లో భాగంగా నెహ్రూ బస్టాండ్ నుంచి గన్నవరం బస్టాండ్ వరకు పనులు చేపడతారు. కారిడార్-1లో 4.7 కిలోమీటర్ల మేర డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టనున్నారు. కారిడార్-2లో బస్ స్టేషన్ నుంచి పెనమలూరు వరకు నిర్మాణం చేపడతారు. తొలి దశలో భాగంగా మొత్తం 38.4 కిలోమీటర్ల మేర మెట్రో నిర్మాణం జరగనుంది.

## ఆపరేషన్ సిందూర్‌లో మేడిన్ ఇండియా

## ఆయుధాలు సత్తా చాటాయి: ప్రధాని మోదీ



ఢిల్లీ: ఆపరేషన్ సిందూర్‌లో మేడిన్ ఇండియా ఆయుధాలు సత్తా చాటాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పునరుద్ఘాటించారు. తమిళనాడులోని తుత్తుకుడిలో నిన్న పలు ప్రాజెక్టులను ప్రారంభించిన సందర్భంగా జరిగిన సభలో ప్రధాని మోదీ మాట్లాడుతూ, ఇప్పుడు భారత ప్రభుత్వం 'మేక్ ఇన్ ఇండియా' మరియు 'మిషన్ మాన్యుఫ్యాక్చరింగ్'పై గట్టి దృష్టి పెట్టిందని అన్నారు. ఇటీవల 'ఆపరేషన్ సిందూర్'లో మేక్ ఇన్ ఇండియా శక్తిని ప్రజలు ప్రత్యక్షంగా చూశారని ఆయన అన్నారు. భారత్‌లో తయారైన ఆయుధాలు ఉగ్రవాదుల స్థావరాలను నేలమట్టం చేయడంలో కీలక పాత్ర పోషించాయని వివరించారు. ఇప్పటికీ భారత్‌లో తయారైన ఆయుధాలు ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే నాయకులను రాత్రంతా నిద్రపోనివ్వకుండా చేస్తున్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

## సినారె సాహిత్య ప్రదీప్తి... జ్ఞాన వీచిక

(29 జూలై 2025 మహా కవి సినారె 94 వ జయంతి సందర్భంగా)




(లోకల్ గైడ్):విశ్వ కవిగా పేరు పొందిన మహాకవి డా. సి.నారాయణ రెడ్డి సాహిత్యంపై అనేక పత్రికలలో కవి, విమర్శకులు డా. తిరునగరి శ్రీనివాస్ రాసిన విశ్లేషణాత్మక వ్యాసాలు 'జ్ఞాన వీచిక' సంకలనంగా వెలుగులోకి వచ్చాయి. ఈ సంకలనంలో మొదటగా 'స్మృతి వనం'లో సినారెతో మొదలు పెట్టి 'నా రణం మరణంపైనే' వరకు 25 వ్యాసాలను పొందుపరిచారు. సినారె గేయం, పద్యం, సంగీతం, రూపకం, కథకావ్యం, వచన కవిత్వం, గజల్ పాటలు, వ్యాకరణ రచన, నాటిక, వ్యాసం, పరిశోధన, సంభాషణ, వ్యాఖ్యానం, ఉపన్యాసం వంటి అనేక ప్రక్రియలలో తనదైన శైలిలో చూపిన ప్రజ్ఞ పాటవాలను ఈ వ్యాసాలు ఆవిష్కరించాయి. ప్రపంచ పదులలో సినారె 'కాగితాలెన్నిన్ని పితికితే కవిత ఒలికెను చుక్కలా' అన్నట్లు ఈ వ్యాసాలలో సినారెలోని నిశిత కవితా దృక్పథం కనిపించింది. 'ఎన్నిసార్లు చెక్కితే ఓ శిల్పం ఎన్నిసార్లు తీర్చితే ఓ చిత్రం కబుర్లు చెప్పకే ఓ కాలమా ఎన్నిసార్లు చస్తే ఓ జీవితం' అని ఆయనే అన్నట్లు కవిగా సినారె అంతరంగ మథనాన్ని ఈ వ్యాసాలు చిత్రిక పట్టాయి. అమ్మ జోలపాడినట్టు, నాన్నమ్మ యుద్ధగాథ కథలు చెప్పినట్లు సినారె రచన వ్యాసంగం సాగిన తీరును వ్యాసాలు ఉదాహరించాయి. మానవ జన్మ సార్థకానికై పట్టుదలతో ముందుకు పోవాలన్న సినారె లక్ష్యాన్ని వివరించారు. కవితాలోకాలంలో 'ఒద్దు చేరిన వాడికే లోకం వొంగి సలాం కొడుతుంది వాలుకు కొట్టుకు పోతే కాలం జలసమాధి కడుతుంది' అన్న పంక్తుల విశ్లేషణ ఇందులోని ఒక వ్యాసంలో విధిరాతకత్వంగా ఉంది. 'ఈ సృష్టిలో గెలుపే ప్రధానం' అన్న కవి సూచనలోని లోతును గమనించవచ్చును. 'ఒళ్లంతా కన్నీళ్లయిన జీవితం' పట్ల కనబరిచిన దాంట్లో అన్న సినారె కవితా వ్యక్తిత్వాన్ని, సాహిత్య కృషికి కవితా కృషికి ఉదాహరణలుగా నిలిచే కవితా ఖండికలను వ్యాసాలలో ప్రస్తావించారు. తెలుగు చిత్రసీమలో గీత రచయితగా తనదైన ముద్ర వేసిన సినారెకు ఎంతో పేరు తెచ్చిన పాటలను విశ్లేషించారు. దాదాపు మూడు వేల ఐదు వందల సినిమా పాటలు రాసిన కవిగా ఆయన గొప్పతనం ఏమిటో చెప్పారు. 'నా రణం మరణంపైనే' సంపుటిలో 'తొలి ఊపిరి జననం, తుది ఊపిరి మరణం' అన్న సినారె లోని తాత్విక దృష్టిని వ్యాసాలు తెలిపాయి. జీవించినంత కాలం నిత్యం ప్రజలను చైతన్య పరుస్తూ ఉండాలంటూ 'ఉప్పు మని ఊపిరే పోయే ఆశలకు ఎందుకంత ఆరాటం' అంటారు సినారె. 'బలమైన సంకల్పం ఉంటే వెన్ను పూసలు ఎదురు దెబ్బలకు వంగిపోవని' తెలియజేశారు సినారె. 2011లో సి. నారాయణరెడ్డి 81వ జన్మదిన సందర్భంగా ప్రచురితమైన 'నా చూపు రేపటి వైపు' అన్న కవితా సంపుటిలోని కవితలను చదివితే ఎంత ఆలోచనాత్మక ఆయనలో ఉందో అర్థం చేసుకోవచ్చు. 'సమయం దాటి పోయిందంటాం, సమయం దాటిపోదు, మనమే వెనకబడిపోతాం' అని ఎంతో గొప్పగా రాసిన సినారె సాహిత్యానుశీలనను ఇందులో వ్యాసాలు ప్రస్తుతపరిచాయి. సినారె లోని విశ్వ మానవతా కవితా వ్యక్తిత్వానికి ఈ వ్యాసాలు నిలువుటద్దాలుగా నిలిచాయి. (జ్ఞాన వీచిక - సాహిత్య విమర్శ వ్యాసాలు) రచయిత : డా. తిరునగరి శ్రీనివాస్,వెల రూ. 100, ప్రచురణ:జ్యోత్స్న పబ్లికేషన్స్ : ప్రతులకు :- అన్ని ప్రధాన పుస్తక కేంద్రాలు, ఫోన్ : 9441464764 మిద్దె సురేష్ కవి, వ్యాసకర్త 9701209355

## అభాగ్యులకు అండగా... ఆర్థిక భరోసాగా సీఎం సహాయ నిధి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.( లోకల్ గైడ్ ).అభాగ్యులకు అండగా.... ఆర్థిక భరోసాగా సీఎం సహాయ నిధి అందిస్తున్నామని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. సోమవారంనకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు నకిరేకల్ మండలానికి సంబంధించిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను 93 మంది లబ్దిదారులకు పంపిణీ చేసినారు. ఈ సందర్భంగానకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూనేడు 93 మంది లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి కింద చెక్కులను



అందిస్తున్నాం అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ రాష్టంన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని సంకల్పంతో నేడు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్నబియ్యం ఇస్తున్నాము అన్నారు .గడిచిన ప్రభుత్వంలో రాష్టన్ని అప్పుల పాలు చేశారు అన్నారు.గత ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వలేదు అన్నారు .మన నియోజకవర్గంకు మొదటి దఫా 3500 ఇండ్లు కేటాయించాం., త్వరలో మరో దఫా 3500 ఇండ్లలను మంజూరు చేసుకుందాం అన్నారు.చెక్కులను అందుకుంటున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గుత్తా మంజుల మాధవరెడ్డి, స్థానిక మున్సిపల్ చైర్మన్ రజిత శ్రీనివాస్ ,నాగులవంచ వెంకటేశ్వర్లు ,మండల పార్టీ అధ్యక్షులు నకిరేకంటి ఏసుపాదం, సీనియర్ నాయకులు పన్నాల రాఘవరెడ్డి ,లింగాల వెంకన్న ,స్థానిక కౌన్సిలర్లు నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ కేంద్రమంత్రి ఎస్ జైపాల్ రెడ్డి వర్ధంతి.

హైదరాబాద్ పీవీ నరసింహారావు మార్క్ లోని జైపాల్ రెడ్డి ఘాటు వద్ద నివాళులర్పించిన శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్రెడ్డి.రాష్ట రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి. డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్).స్వర్గీయ నేత , మాజీ కేంద్ర మంత్రి ఎస్ .జైపాల్ రెడ్డి వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ పీ. వి నరసింహా రావు మార్గ్ లోని, జైపాల్ రెడ్డి ఘాట్ వద్ద తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి , తెలంగాణ




డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి లు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ " జైపాల్ రెడ్డి నేటి తరానికి ఆదర్శనియులని , ఆయన వివిధ హోదాల్లో పని చేసి ప్రజలకు ఎంతో సేవ చేశారన్నారు. రాజకీయాల్లో విలువలు, నిబద్ధత , సేవతత్వం కలిగిన నేత జైపాల్ రెడ్డి ని వివరించారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన చురుకుగా పాల్గొని, రాష్ట్ర సాధన కోసం పోరాడరని , అప్పటి నేతలకు ఆయనే మార్గానిర్ధేశకులుగా నిలబడ్డారని చెప్పారు. కృషి, పట్టుదల ఉంటే ఏదైనా సాధించగలం అనే పదానికి నిదర్శనం స్వర్గీయ నేత జైపాల్ రెడ్డి ని గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు.

## ఉత్తమ పార్లమెంటేరియన్, మాజీ కేంద్రమంత్రి జైపాల్ రెడ్డి 6 వ వర్ధంతి.

తెలంగాణ ఏర్పాటులో కీలకపాత్ర పోషించిన

జైపాల్ రెడ్డి సేవలు మరువలేనివి.

జైపాల్ రెడ్డికి కేంద్రం భారతరత్న ఇవ్వాలి.

నెక్లెస్ రోడ్ లో స్ఫూర్తి స్థల్ వద్ద ఘన నివాళులు అర్పించిన

రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.( లోకల్ గైడ్).మాజీ కేంద్ర మంత్రి, ఉత్తమ పార్లమెంటేరియన్ స్వర్గీయ జైపాల్ రెడ్డి 6వ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్, నెక్లెస్ రోడ్ లో స్ఫూర్తి స్థల్ వద్ద మంత్రి కోమటిరెడ్డి




వెంకట్ రెడ్డి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగాజైపాల్ రెడ్డి పోరాటం వ్యక్తిత్వం పై ప్రచురించిన పుస్తకాన్ని కేంద్ర మాజీ మంత్రి పల్లం రాజు తో కలిసి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆవిష్కరించారు..ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా నేను ప్రజాప్రతినిధిగా కొనసాగడంలో జైపాల్ రెడ్డి ప్రేరణ ఎంతో ఉంది అన్నారు.తెలంగాణ ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన జైపాల్ రెడ్డి సేవలు మరవలేనివి అని కొనియాడారు .రాజకీయంలో ఉన్నత విలువలు పాటించిన జైపాల్ రెడ్డి జీవితం నేటి తరం నేతలకు ఆదర్శం అన్నారు . వారికి భారత రత్న ఇవ్వాలని కేంద్రాన్ని కోరుతున్నాను అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.

## బయ్యారం పరిశ్రమను మరిచిన కిషన్ రెడ్డి బండి సంజయ్ లు రాజీనామా చేయాలి



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి(**లోకల్ గైడ్**): రాష్ట్ర ప్రభుత్వం నిధులతో బయ్యారంలో ఉక్కు పరిశ్రమ స్థాపించాలి అక్రమ కేసులు ఎత్తివేయాలి సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి డిమాండ్ బయ్యారంలో ఉక్కు పరిశ్రమ సాధనకై నాడు చేసిన పోరాటంలో భాగంగా నేడు మహబూబాబాద్ జిల్లా కోర్టుకు సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి సిపిఐ నాయకుడు మిరియాల మల్లికార్జున్ కోర్టుకు హాజరైనారు ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి మాట్లాడుతూ తెలంగాణ హక్కు అయినా బయ్యారంలో ఉక్కు పరిశ్రమ గురించి మాట్లాడని కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి బండి సంజయ్లు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు రాష్ట్రంలో 8 మంది ఎంపీలు ఇద్దరు కేంద్ర మంత్రులుగా ఉండి బయ్యారంలో ఉక్కు పరిశ్రమ స్థాపించడంలో విఫలమయ్యారన్నారు రాజీనామా చేసి వెంటనే ఢిల్లీలో కొట్లాడాలని డిమాండ్ చేశారు కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవచూపి రాష్ట్ర ప్రభుత్వ నిధులతో తక్షణమే బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ప్రారంభించేలా చొరవ చూపాలన్నారు లేకపోతే సిపిఐ ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతం చేస్తామని తెలిపారు ఉద్యమకారులపై పెట్టిన అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు

## కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించిన

-ఎమ్మెల్యే గూడెం..మహిపాల్ రెడ్డి



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): పఠాన్ చేరు నియోజకవర్గంలోని రామచంద్రపురం డివిజన్ పరిధిలో గల ఎస్సీ కాలనీలో ఒక కోటి 30 లక్షల రూపాయలు అంచనా వ్యయంతో నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించిన పఠాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్సీ అంజిరెడ్డి, స్థానిక కార్పొరేటర్ పుష్ప నగేష్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




## ప్రాథమిక అంశాలపై పట్టు-విజయానికి తొలి మెట్టు

-గీతం ఆతిథ్య ఉపన్యాసంలో స్పష్టీకరించిన

-సెయింట్ వ్యవస్థాపకుడు డాక్టర్ బీవీఆర్ మోహన్ రెడ్డి



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): ప్రాథమిక అంశాలపై మంచి అవగాహన ఏర్పరచుకుని, వాటిపై పట్టు సాధించడం విజయానికి తొలి మెట్టుగా సెయింట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు, ఎగ్జిక్యూటివ్ చైర్మన్ డాక్టర్ బీవీఆర్. మోహన్ రెడ్డి అభివర్ణించారు. 'ఇంజనీరింగ్ ఒక మెరుగైన భవిష్యత్తు, ఆవిష్కరణ, బాధ్యత, ఉద్దేశం'



అనే అంశంపై సోమవారం హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ తొలి ఏడాది బీటెక్ విద్యార్థులను ఉద్దేశించి ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. విద్యార్థుల ప్రేరణ కార్యక్రమం-2025లో భాగంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో డాక్టర్ రెడ్డి మాట్లాడుతూ..విజయానికి ఆరు సూత్రాలున్నాయని, అవి ప్రాథమిక అంశాలపై పట్టు సాధించడం, ఆసక్తిగా ఉండడం, అర్థవంతమైన స్నేహాలను నిర్మించుకోవడం, నిర్భయంగా ప్రయోగాలు చేయడం, మెంటార్ల నుంచి మార్గదర్శనం పొందడం, ప్రపంచ పరిణామాల గురించి తెలుసుకోవడంగా ఆయన వివరించారు. రాబోయే 40 సంవత్సరాలలో భారతదేశం, లేదా ప్రపంచం ఎలా ఉంటుందో ఊహించమని కోరుతూ, సాంకేతిక మార్పు యొక్క అపూర్వమైన వేగాన్ని డాక్టర్ రెడ్డి ప్రముఖంగా ప్రస్తావించారు. సాంకేతికత వేగవంతం అవుతోందని, తనను తాను విస్తరించు కుంటూ సర్వవ్యాప్తి చెందుతోందని, ఇది భవిష్యత్తును రూపొందించు కోవడానికి విద్యార్థులకు అపారమైన అవకాశాలను సృష్టిస్తోందని చెప్పారు. ఈ సందర్భంగా నాలుగు కీలక సాంకేతిక స్తంభాలను నొక్కి చెప్పారు. కంప్యూటింగ్, నిల్వ-వేగంగా, చిన్నదిగా, చౌకగా మారడానికి అవి నిరంతరం వృద్ధి చెందుతున్నాయని అన్నారు. కమ్యూనికేషన్ - 5జీ వంటి పురోగతులతో తక్షణ కనెక్టివిటీని అనుమతిస్తోందని చెప్పారు. సెన్సార్లు - దేవుడు మనుషులకిచ్చిన ఐదు ఇంద్రియాలైన చూడటం, అనుభూతి చెందడం, రుచి చూడటం, వాసన చూడటం, వినడం వంటి మానవ సామర్థ్యాలను ప్రతిబింబించడానికి, అధిగమించడానికి యంత్రాలను శక్తివంతం చేయడం జరుగుతోందన్నారు. ఇక అల్గోరిథంలు, కృత్రిమ మేధస్సు (ఏఐ) వాస్తవ-సమయ డేటాను కార్యాచరణ మేధస్సుగా మారుస్తోందని డాక్టర్ రెడ్డి వివరించారు. 'భవిష్యత్తును రూపొందించడంలో ఇంజనీరింగ్ ప్రధానమైనది, మీరు (విద్యార్థులు) ఎదుర్కొనే సవాళ్లు గతంలోని వాటికి భిన్నంగా ఉంటాయి. రేపటి ప్రపంచానికి సంబంధించిన పరిష్కారాలను రూపొందించడం మీ బాధ్యత' అని డాక్టర్ రెడ్డి అన్నారు. ఆవిష్కరణ (ఇన్నోవేషన్)ను ఆయన నిర్వచిస్తూ, 'మరింత సమర్థవంతమైన, చౌకగా, ప్రభావవంతమైన ఉత్పత్తులు, సేవలు లేదా వ్యాపార నమూనాలను సృష్టించడానికి ఇప్పటికే ఉన్న సాంకేతిక పరిజ్ఞానాలను ఉప యోగించడంగా పేర్కొన్నారు.విద్యార్థుల ప్రశ్నలకు డాక్టర్ మోహన్ రెడ్డి బదులిస్తూ, తన వ్యవస్థాపక ప్రయాణాన్ని ఆరంభించడానికి 1991లో వచ్చిన ప్రపంచీకరణ, సరళీకరణ వంటివి ఉపకరించాయన్నారు. విశ్వాసం ఉన్నచోటే విజయవంతమైన చర్చలకు వీలుంటుందని చెప్పారు. మన దేశం ఎప్పటికైనా అసలు పరికరాల తయారీదారు (ఓఈఎం)గా అవుతుందా అన్న ప్రశ్నకు, భారతదేశం దానిని సాధించి తీరుతుందని డాక్టర్ రెడ్డి ఎంతో ధీమాగా, ఆత్మ విశ్వాసంతో బదులిచ్చారు.గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ - కోర్ ఇంజనీరింగ్-డీన్ ప్రొఫెసర్ వీ.ఆర్.శాస్త్రి డాక్టర్ మోహన్ రెడ్డిని సత్కరించగా, గీతం తొలి ఏడాది సమన్వయకర్త ప్రొఫెసర్ పి.త్రినాథరావు ఆయనకు సహకరించారు.

## మహదేవుని ఆలయంలో వంటగదిని ప్రారంభించిన

-ఎమ్మెల్యే గూడెం..మహిపాల్ రెడ్డి



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): పఠాన్ చేరు నియోజకవర్గంలోని పఠాన్ చేరు డివిజన్ పరిధిలోని మహాదేవుని ఆలయంలో నూతనంగా నిర్మించిన వంటశాల గదిని ప్రారంభించిన పఠాన్ చేరు ఎమ్మెల్యే



గూడెం మహిపాల్ రెడ్డి. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హాజరైన మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, గూడెం మధుసూదన్ రెడ్డి, ప్రతాప్ గౌడ్, కంకర శ్రీను, వెంకటేష్, శంకర్, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ అడ్మిషన్ లో జీవో నెంబర్ 33 అమలు చేయాలి

9 నుండి ఇంటర్ సెకండ్ ఇయర్ పూర్తి చేసిన వారికి

స్థానికతను కల్పించి తెలంగాణ ఆత్మగౌరాణి కాపాడాలి



నాగర్ కర్నూల్ జిల్లా(**లోకల్ గైడ్**):మెడికల్ అడ్మిషన్ లో స్థానికత కోసం తీసుకువచ్చిన జీవో నెంబర్ 33ను కచ్చితంగా అమలు చేసి తెలంగాణ రాష్ట్ర విద్యార్థులకు న్యాయం చేయాలని అప్పుడే తెలంగాణ ఆత్మగౌరాణి కాపాడిన వాళ్ళం అవుతామని ఎంబిబిఎస్/బిడిఎస్ సీట్లు సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సుప్రీంకోర్టును కోరుతూ వివిధ జిల్లాల కలెక్టర్లకు విద్యార్థుల తల్లిదండ్రులు వినతి పత్రాన్ని సోమవారం అందజేశారు.తెలంగాణాలో మెడికల్ అడ్మిషన్లో గతంలో ఆరో తరగతి నుండి ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ వరకు ఉన్న 7 సం?లలో ఏవైనా నాలుగు సంవత్సరాలు తెలంగాణలో చదివిన వారిని లోకల్గా పరిగణించేవారు దీని వల్ల ఇతర రాష్ట్రాల విద్యార్థులు తెలంగాణాలో చదవకపోయిన 6,7,8,9 తరగతులు చదివినట్లు తప్పుడు స్టడీ సర్టిఫికెట్లు పెట్టి మన తెలంగాణలో మెడికల్ అడ్మిషన్స్ తీసుకున్నారు.ఈ విషయాన్ని ప్రభుత్వం గుర్తించింది.దీని వల్ల తెలంగాణ విద్యార్థులకు జరుగుతున్న అన్యాయాన్ని దృష్టిలో పెట్టుకుని,తెలంగాణ విద్యార్థులకు న్యాయం చేయాలని విశాల దృక్పతంతో జి ఓ.33 ని తీసుకురావడం జరిగింది.దీనిని గత సం.ఎల 2024-2025 అడ్మిషన్స్ సమయంలో కొంతమంది కోర్టుకు వెల్లడం హైకోర్టు,సుప్రీం కోర్టులలో జి ఓ.33 గురించి వాదనాలు జరిపించారు.చివరి దశలో అడ్మిషన్స్ ప్రక్రియ ఆలస్యం అవుతుందన్న కారణంతో కోర్టుకు వచ్చిన అందరిని నీట్,యు జి 2024 కౌన్సిలింగ్ కి అనుమతిస్తామని మిగిలిన వారికి జి ఓ.33 ని వర్తింప జేస్తాము అని చెప్పి అడ్మిషన్స్ ప్రక్రియను కొనసాగించారు.ఈ జీవో.33 ప్రకారం స్థానికేతరులుగ పరిగణించబడే 135 మంది కోర్టుకు పోవడం వల్ల తెలంగాణ ప్రక్రియలో పాల్గొన్నారు.ఈ అభ్యర్థులలో దాదాపు 86-మంది ఏ క్యాటగిరిలో ఎం బి బి ఎస్ సీట్లు పొందారు.కొంతమంది బి క్యాటగిరిలో కొంతమంది బి బి ఎస్ లలో జయిన్ అయినారు.అంటే దాదాపు 120 కి పై బడిన తెలంగాణా మెడికల్ సీట్లు తెలంగాణేతరులు పొందారు. పొందిన వారిలలో ఒక్క తరగతి కూడా తెలంగాణాలో చదువని వారు,ఇతర రాష్ట్రాలలో దేశాలలో చదివిన వారు కూడా ఉన్నారు.ఇది నిజంగా తెలంగాణా విద్యార్థులకు అన్యాయం.ఈ సం "2025-26 మెడికల్ అడ్మిషన్లలో జి ఓ.33 తప్పకుండ అమలు చేస్తారని తెలంగాణ నుండి నీట్ ఎగ్జామ్ రాసిన తల్లి తండ్రిలుగా మేమే భావించాము.కానీ ప్రస్తుతం ఈ అంశం మళ్లీ హైకోర్టు,సుప్రీం కోర్టులలో విచారణ జరుగుతుంది.దయచేసి ఏ ఉద్దేశంతో అయితే తెలంగాణ విధ్యార్థుల భవిష్యత్ కోసం జి ఓ.33 ని తీసుకువచ్చారో కే ఎన్ ఆర్ యు హెచ్ ఎస్ ప్రభుత్వం తెలంగాణ విద్యార్థుల ప్రయోజనాల కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కోర్టుల అనుమతితో తప్పకుండ జి ఓ.33 అమలు అయ్యేలా చూడాలని,తెలంగాణా విద్యార్థులకు న్యాయం చెయ్యాలని కోరుతున్నాము జీవో నెంబర్ 33 అమలుతోనే తెలంగాణ విద్యార్థులకు న్యాయం చేకూరుతున్నదని కచ్చితంగా రేపు నిర్వహించే నీట్ అడ్మిషన్లు జీవో నెంబర్ 33 అమలు చేసి తెలంగాణ ఆత్మ గౌరవాన్ని కాపాడాలని ని ఎం బి బి ఎస్,/బి డి ఎస్ సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సుప్రీంకోర్టును కోరుతూ ఆయా జిల్లా కలెక్టర్లకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వినతి పత్రాలను అందజేశారు.

## మొక్కలు నాటిన "హామ్" స్వచ్ఛంద సంస్థ సభ్యులు: ధనపురి సాగర్





లోకల్ గైడ్ కరీంనగర్ : లోకల్ గైడ్:హామ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్థానిక 30 వ డివిజన్ వరాహస్వామి గుడి పరిసర ప్రాంతంలో హరితహారం లో భాగంగా మొక్కలు నాటడం జరిగిందని సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్ తెలిపారు. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ ప్రతి వర్షకాలంలో మా సంస్థ తరపున మొక్కలు నాటడం జరుగుతుంది అందులో భాగంగా ఈరోజు గుడి పరిసర ప్రాంతాల లో నీడనిచ్చే మొక్కలను నాటడం జరిగిందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత, ప్రతి ఒక్కరూ తమ వంతుగా మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలి అని పేర్కొన్నారు. అలాగే ప్రజల్లో గ్రీన్ చైతన్యాన్ని పెంచేందుకు సంస్థ తరపున మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్, సంస్థ ట్రెజరీ తొడుపునూరి తిరుపతి సభ్యులు ఏ.అనిల్ కుమార్, ముని గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి(**లోకల్ గైడ్**):సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో రెవెన్యు అదనపు కలెక్టర్ కె. అనిల్ కుమార్ తో కలిసి గ్రీవెన్స్ లో ప్రజల నుండి వినతులు స్వీకరించారు.ఈ సందర్భంగా సీరోలు మండలం కాంపెల్లిగ్రామానికి చెందిన పుల్సాని రజిత, పుల్సాని శశిరేఖ తమ భూమి పి.ఓ.బి లో ఉందని అట్టి దాని నుండి తీసివేసి తమకు న్యాయం చేయాలని కోరారు.జిల్లా సీఐటీయూ ఉపాధ్యక్షులు బెస్ట్ అవేలబుల్ స్కీం ద్వారా ఎంపిక అయిన విద్యార్థులకు వెంటనే కార్పోరేట్ స్కూళ్ళలో అడ్మిషన్ ఇప్పించాలని, వారికి కావలసిన పుస్తకాలు, ఇతర వస్తువులు ఎలాంటి రుసుం లేకుండా ఇప్పించాలని కోరారు.గార్ల మండలం మర్రిగూడెం,లోక్యాతండ కు చెందిన భూక్య కిషన్ తనకు ఉన్న భూమిలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుటకు సర్వే డిపార్ట్మెంట్ వారు అనుకూలంగా రిపోర్ట్ ఇచ్చినప్పటికీ అట్టి భూమిలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవడానికి అడ్డు పడుతున్నారని, తన భూమిలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుటకు పర్మిషన్ ఇవ్వగలరని కోరారు.నేరెడ గ్రామానికి చెందిన రైతులు గతంలో (1970-72) లో జిల్లా కలెక్టర్ గారి ఆధ్వర్యంలో అప్పటి ప్రభుత్వం సర్వే నెం.545/1 లో గల 4 ఎకరాల 14 గుంటల భూమిని 47 మందికి సూమారు 14 గుంటల చొప్పున ఇచ్చారని, ఇప్పటివరకు పట్టాలు ఇవ్వలేదని, 2013-14 సం.లో మా పేర్లు రెవెన్యు రికార్డుల నుండి తొలగించారని అట్టి భూమి ప్రభుత్వ భూమి అని దుష్ప్రచారం చేస్తున్నారని తమరు మాకు న్యాయం చేయాలని కోరారు.బయ్యారం మండల బయ్యారం గ్రామ పంచాయతీకి చెందిన సిరిగద్దె మంజుల తన భర్త ఇర్సులాపురం గ్రామ పంచాయతీ లో పనిచేస్తున్న క్రమంలో 2003 సం.లో మరణించారని తనకు ఎలాంటి జీవనాధారం లేదని తనకు బయ్యారం గ్రామ పంచాయతీలో నైట్ వాచ్ మెన్ పోస్ట్ ఇప్పించాలని కోరారు. నిర్వహించిన గ్రీవెన్స్ లో వివిధ శాఖలకు సంబంధించి (169 ) వచ్చిన దరఖాస్తులను సంబందిత శాఖా అధికారులకు చర్యలకై ఆదేశించారు.ఈ ప్రజావాణిలో జెడ్.పి సీ ఈఓ పురుషోత్తం, డి.ఆర్.డి.ఓ మధుసూధనరాజు, డి.ఎం.ఇండస్ట్రీ శ్రీమన్నారాయణ, మైనారిటీ డెవలప్మెంట్ అధికారి, శ్రీనివాసరావు, శ్రీనివాస్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దేశీరాం, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ కృష్ణవేణి, ఇంచార్జ్ డి.డబ్ల్యూఓ శిరీష, డి.సి.ఓ వెంకటేశ్వర్లు, మత్స్య శాఖ అధికారి వీరన్న, ఎల్.డి.ఎం. యాదగిరి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ మదన్ మోహన్,, భూభారతి కోఆర్డినేటర్ సురేష్, మండలాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ప్రజల కోసం పనిచేసే కమ్యూనిస్టులను స్థానిక సంస్థల ఎన్నికలలో గెలిపించాలని




(లోకల్ గెడ్ )కురవి మండలలో మహబూబాబాద్ జిల్లాసిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి. నాగయ్య ప్రజలకు పిలుపునిచ్చారు కురవి మండల కేంద్రంలోని స్థానిక సిపిఎం కార్యాలయంలో పార్టీ విస్తృత సమావేశం నల్లపు సుధాకర్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి జి.నాగయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.పేదల కోసం నిరంతరం పోరాటాలు చేస్తున్న సిపిఎం పార్టీ కార్యకర్తలను నాయకులను జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో గెలిపించాలని అన్నారు. దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ఎన్నికలలో ప్రజలకు అనేకమైన హామీలు ఇచ్చి ఏ ఒక్క హామీ కూడా సక్రమంగా అమలు చేయలేదని వారు విమర్శించారు.హిందువుల మధ్య క్రిస్టియన్ల మధ్య ముస్లింల మధ్య మత విద్వేషాలను రెచ్చగొడుతూ. రాజ్యాంగ విలువలకు తిలోదకాలిస్తూ పాలన సాగిస్తుందని వారు విమర్శించారు.దేశ సంపదను బడా కార్పొరేట్ సంస్థలకు దోచి పెడుతూ పెట్టుబడుదారుల మెప్పుకోసం అడవిలో దొరికే కనిజ సంపదలను కొల్లగొట్టడానికి నివసిస్తున్న గిరిజనులపై దాడులు చేస్తూ గిరిజన తెగల మధ్య రెచ్చగొడు తూ దాడులకు పాల్పడుతుందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని ప్రజలకు ఎన్నికలలో హామీలు ఇచ్చి అరకురా అమలు చేయడం తప్ప పూర్తి స్థాయిలో అమలు చేయలేదని వారు విమర్శించారు.ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం మవుతున్నాయి కొంతమంది భూస్వాములు చేతిలో వేలాది ఎకరాలను అష్టగతం చేసుకొని సీలింగ్ యాక్ట్ కు భిన్నంగా అనుభవిస్తున్నారు.తక్షణమే ప్రభుత్వం స్పందించి భూస్వాముల దగ్గర ఉన్న భూములను గుంజి పేదలకు పంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పై సమస్యలు పరిష్కారం కాకపోతే ప్రజల్ని సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన పోరాట నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.ఈ సమావేశం లో సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్,కార్యవర్గ సభ్యులు అలవాల వీరయ్య, మండల కార్యదర్శి రాయల మనోహర్,మండల కమిటీ సభ్యులు కడియం సత్యం, జక్కుల మల్లయ్య,పిట్టల వెంకన్న,నాలం వెంకన్న, నల్లపు సుధాకర్,పోతుగంటి మల్లయ్య,గొల్లపల్లి కృష్ణ,కట్ల కృష్ణయ్య, తగరం తిరుపతి, సయ్యద్ ఖాజా,గంధసిరి శ్రీనివాస్ వివిధ గ్రామాల శాఖ కార్యదర్శులు పార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

## -పకృతి పరిరక్షణ దినోత్సవ అవగాహన సదస్సు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): కొండాపూర్ లో గల శారదా హైస్కూల్ లో పకృతి పరిరక్షణ దినోత్సవ సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయివ రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయు లు బందా నరేంద్రబాబు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆచార్య జి.కిషోర్ కుమార్, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ (సెంటర్ ఫర్ ఎర్త్, స్పేస్ సైన్స్ అండ్ ఓసియన్) విచ్చేసి మాట్లాడుతూ..సకల జీవరాసుల మనుగడకు మూలాధారం పంచ భూతాలైన భూమి, గాలి,



నీరు, నింగి, నిప్పులను పకృతే ఈ విశ్వానికి అందించింది. పంచ భూతాల నిష్పత్తిలో సమతుల్యత లోపించిన మానవ జీవనం అస్తవ్యస్తమవడంతో పాటు విపత్తులకు గురి అవుతుంది. ప్రకృతి, వాతావరణ, పర్యావరణ సమతుల్యత మానవ మనుగడకు అవసరం. ఆధునీకరణ, పారిశ్రామికీకరణ, పట్టణీకరణ, శీఘ్రముగా విస్తరిస్తున్న కార్పొరేటీకరణ శాస్త్ర, సాంకేతిక రంగాలలో సంభవిస్తున్న పరిణామాలు, మానవుని స్వార్థ పరత్వం పకృతి విధ్వంసం దిశగా కొనసాగడం శోచనీయం అని అన్నారు. మానవుడు తన భౌతిక అవసరాల కోసం తరతరాల ప్రకృతిని విధ్వంసం చేస్తున్నాడు. ఈ విధమైన తన స్వార్థ పూరిత చర్యలు భవిష్యత్తు తరాలకు శాపంగా పరిణమించే ప్రమాదాన్ని గుర్తించక పోవడం బాధాకరం. 19వ శతాబ్దం నుండి మానవ తప్పిదాల వలన ప్రకృతి విధ్వంసానికి గురి అవుతుంది. ప్రకృతిలో మానవుడు తప్ప మిగతా జీవరాసులు ప్రకృతి చెప్పినట్లు ప్రవర్తిస్తున్నాయి. ప్రకృతికి భిన్నంగా నడిచి మానవుడు చేసే ప్రతికూల చర్యల వలన ఏ పాపం యెరుగని మూగ జీవాలు మూల్యం చెల్లించవలసి వస్తుంది. మానవుడు శాస్త్ర సాంకేతిక, జీవావరణ రంగాలలో సాధించిన ప్రగతి వల్ల కలిగిన మార్పులు మాత్రము ప్రకృతి స్వచ్ఛతకు, ఉనికికి ముప్పుగా పరిణమించాయి, వ్యవసాయ రంగంలో విచ్చలవిడిగా వినియోగించిన రసాయనిక ఎరువులు, క్రిమిసంహారక మందుల ప్రజారోగ్యానికి ప్రమాదకరంగా పరిణమిస్తున్నాయి అని, ఓజోన్ పొరలో ఏర్పడిన రంధ్రాలు రానురాను విస్తరిస్తున్నాయి, వీటికి తోడు పట్టణీకరణ, పారిశ్రామిక విప్లవం, జనాభా పెరుగుదల, రియల్ ఎస్టేట్ వ్యాపారము, అడవుల నరికివేత, సహజ వనరుల విధ్వంసం, ఇసుక మాఫియా, మితిమీరిన ప్లాస్టిక్ వాడకం ప్రకృతిని నాశనం చేస్తున్నాయి. అభివృద్ధి పేరిట భారీ ప్రాజెక్టులను, కాలుష్య కారక పరిశ్రమలను స్థాపిస్తూ పర్యావరణ, జీవావరణ, ప్రకృతి విధ్వంసానికి పాల్పడటం వలన అధికసంఖ్యలో వృక్షజాతులు, జంతుజాతులు అంతరించి పోతున్నాయి. మానవుడు ఉన్నన్ని రోజులు ప్రకృతి వనరులను పరిమితంగా ఉపయోగించుకొని తరువాతి భవిష్యత్తు తరానికి అందించాలి. ఇది వారసత్వ సంపద, భావి తరాల వారికి ఆర్థిక, ఆరోగ్య సమస్యలను కానుకగా ఇస్తున్నాము. విచక్షణా రహితంగా అటవీ సంపదను ధ్వంసం చేయడం వలన 33 శాతం ఉండవలసిన అడవులు నేడు 21శాతం మించి లేవు. దీని వలన పకృతి విపత్తులు, అకాల వర్షాలు, వరదలు వచ్చి ఆస్తి, ప్రాణ నష్టాలు సంభవిస్తున్నాయి. మానవుని చర్యల వలన గాలి కాలుష్య మవుతుంది, తద్వారా యేటా 70 లక్షల మంది మృత్యువు వాత పడుతున్నారని డబ్ల్యూహెచ్ ఓ నివేదికలు తెలియజేస్తున్నాయి. కలుషితమైన నీరు త్రాగి యేటా 2 లక్షల మంది చనిపోతున్నారు. నీతి ఆయోగ్ గణాంకాలు తెలియజేస్తున్నాయి. వ్యవసాయ, పారిశ్రామిక రంగాల విస్తరణ వలన 85శాతం చిత్తడి నేలలను ప్రపంచం కోల్పోయింది. 75 శాతం భూ ఉపరితల మార్పునకు లోనైంది. 66 శాతం సముద్ర విస్తీర్ణం ప్రభావితమైందని అధ్యయనాలు తెలియజేస్తున్నాయి. పంటల దిగుబడిలో కీలకపాత్ర పోషించే తేనెటీగలు, ఊర పిచ్చుకలు అంతరించి పోతున్నాయి. ప్రకృతి విధ్వంసం యిలాగే కొనసాగితే ప్రపంచంలోని ప్రతి నాలుగు జీవ జాతులలో ఒకటి అంతరించిపోయే ప్రమాదం ఉందని నివేదికలు తెలియజేస్తున్నాయి. మానవుడు తన మేథస్సు ద్వారా అనేక పరిశోధనలు చేసి ఎంతో ప్రగతి, పురోగతి సాధించాడు. సాధించిన ప్రగతి ప్రకృతి, పర్యావరణ వినాశకరంగా పరిణమించింది. దీనివలన ప్రకృతి వైపరీత్యాలు సంభవించి ఋతువులు గతి మారుతున్నాయి. ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరుగుతున్నాయి. వరదలు, తుఫానులు, భూ కంపనాలు, అగ్ని పర్వతాలు, సునామీలు మానవజాతిని మిక్కిలి భయాందోళనలకు గురి చేస్తున్నాయి. కరోనా లాంటి ప్రాణాంతక వైరసులు సులువుగా విజృంభించి మానవజాతిని మృత్యు కుహరంలోకి నెట్టినప్పటికీ ప్రకృతి విధ్వంసాన్ని అదుపుచేయకపోవడం బాధాకరం. ఈ సృష్టిలోని సకల జీవరాసుల మనుగడ ప్రకృతిపై ఆధారపడి ఉంది కాబట్టి పరిరక్షణ అనేది మన అందరి సామాజిక బాధ్యత, పరిరక్షణ చర్యలలోని భాగంగా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, వాయు కాలుష్యాన్ని తగ్గించడం, రసాయనిక ఎరువుల వినియోగం తగ్గించి, సేంద్రియ ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సాహించాలి. పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా సౌరశక్తి, పవన శక్తి, జలవిద్యుత్తును అధికంగా అందుబాటులోనికి తేవాలి. ప్రకృతి పరిరక్షణకు ఆర్ఆర్ఆర్ ( రెడ్యూస్, రాయిస్, రీసైక్లింగ్) పద్ధతులు మన జీవితంలో భాగం కావాలి, ఇంకుడు గుంతలు, చెక్ డ్యాములు నిర్మించాలి. గోబర్ గ్యాస్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలి, విరివిగా మొక్కలు నాటి అటవీ విస్తీర్ణతను పెంచాలి, భూమి కోతకు గురికాకుండా చర్యలు చేపట్టాలి, భూ సారాన్ని రక్షించాలి, చిత్తడి నేలల రక్షణకై చర్యలు చేపట్టాలి. జల కాలుష్యాన్ని నివారించాలి, నీటిని పొదుపుగా వాడుకోవాలి, భూగర్భ జలాలను సంరక్షించుకోవడం వంటి చర్యలు చేపట్టి ప్రకృతిని సంరక్షించునే బాధ్యత పౌర సమాజంపై ఉంది"లి అని అన్నారు. ఈ సందర్భంగా ప్రకృతి పరిరక్షణకు కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, అధ్యాపకులు మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాలం శ్రీను, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## బీహార్ ప్రభుత్వం తరహాలో తెలంగాణ జర్నలిస్టులకు పెన్షన్ పథకం ప్రవేశపెట్టాలి..

### ఈ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు వల్లపురెడ్డి రవీందర్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి




లోకల్ గైడ్ : హైదరాబాద్..జులై28.. బీహార్ తమిళనాడు తదితర రాష్ట్రాల్లో అమలవుతున్న విధంగా తెలంగాణ జర్నలిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ పథకం అమలు చేయాలని ఈబీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు వల్లపు రెడ్డి రవీందర్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు... బీహార్ రాష్ట్రంలో నితీష్ కుమార్ ముఖ్యమంత్రి ప్రభుత్వం జర్నలిస్టులకు అమలు చేస్తున్న పెన్షన్ పథకాన్ని రూ.6000 నుండి రూ.15 వేలకు పెంచడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇదే తరహాలో తెలంగాణలో కూడా ఈ పథకాన్ని జర్నలిస్టుల సంక్షేమానికి ప్రవేశపెట్టాలని సూచించారు .. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో తెలంగాణ జర్నలిస్టులు గర్జించేసింహాల వలే ముందుండి రాష్ట్ర సాధన ఉద్యమం నిర్వహించారని, తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర పోరాటంలో ఒక చరిత్ర అని వారికి సముచిత గౌరవం రాష్ట్ర ప్రభుత్వం నుండి కల్పించాల్సిన అవసరం ఉందన్నారు... గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో జర్నలిస్టులకు ఇచ్చిన ఏ హామీ అమలు చేయలేదని తీవ్రంగా మోసం చేశారని సూచించారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో జర్నలిస్టులను మీడియాను వాడుకొని ఆనాటి టీఆర్ఎస్ పబ్బం గ దుపుకుందని అధికారంలోకి వచ్చిన తర్వాత జర్నలిస్టులను అంటరాని వాళ్ళుగా చూసిందని తెలిపారు.. తెలంగాణ సాధన ఉద్యమం తో పాటు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి.. అన్ని వర్గాల సంక్షేమానికి ప్రింట్ ఎలక్ట్రానిక్ సోషల్ మీడియా జర్నలిస్టులు కృషి చేస్తున్నారని తెలిపారు. జర్నలిస్టులో 90% నిరుపేద నిరుద్యోగ యువతీ యువకులు ఉన్నారని వారు ఆయా పత్రికలో మీడియా నుండి గౌరవ వేతనంతో పని చేస్తున్నారని తెలిపారు.. బీహార్ రాష్ట్రంలో నితీష్ కుమార్ ప్రభుత్వాన్ని స్ఫూర్తిగా తీసుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా తెలంగాణ జర్నలిస్టులకు 15వేల పెన్షన్ పథకం అమలు చేయాలని కోరారు.అలాగే జర్నలిస్టులకు ఎన్నికల ముందు ఇచ్చిన విధంగా ఇళ్ల స్థలాలు హెల్త్ కార్డులు పిల్లలకు కార్పొరేట్ విద్యా వైద్య పథకం అమలు చేయాలని సూచించారు టీఆర్ఎస్ ప్రభుత్వం జర్నలిస్టులకు ఎన్నో హామీలతో ఆశలు చూపి మోసం చేసిందనిఅందువల్ల గత ఎన్నికల్లో తెలంగాణలో మార్పు కోసం జర్నలిస్టు సమాజం ప్రత్యక్షంగా పరోక్షంగా ప్రజాస్వామ్య వ్యవస్థ పరిరక్షణకు నాలుగో స్తంభంగా కీలక పాత్ర పోషించడం జరిగిందని ఇది రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా గుర్తుచేసుకొని జర్నలిస్టుల సమస్యలను రాష్ట్రంలో పరిష్కరించేందుకు సత్వరం కృషి చేయాలని కోరారు

## అన్నా రండి...! హార్ట్లీ వెల్కమ్....!!

### - తన క్యాంపు కార్యాలయానికి తొలిసారి విచ్చేసిన వాకిటికి ఘనస్వాగతం పలికిన పొంగులేటి



లోకల్ గైడ్/ ఖమ్మం : అన్నా రండి...! హార్ట్లీ వెల్కమ్...!! అంటూ తొలిసారి ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయానికి విచ్చేసిన తెలంగాణ పశుసంవర్ధక శాఖ మంత్రి, ఉమ్మడి ఖమ్మంజిల్లా ఇన్ చార్జి మంత్రిగా ఉన్న వాకిటి శ్రీహరికి తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఘనస్వాగతం పలికారు. కొత్తగూడెం నియోజకవర్గ పర్యటనను ముగించుకుని తిరుగు ప్రయాణంలో హైదరాబాద్ వెళ్తున్న వాకిటి శ్రీహరిని తన క్యాంపు కార్యాలయానికి రావాలని మంత్రి పొంగులేటి ఆహ్వానించారు. తన ఆహ్వానం మేరకు విచ్చేసిన వాకిటికి శాలువా కప్పి మెమోంటోతో ఘనంగా పొంగులేటి సత్కరించారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మంజిల్లా విశేషాలు మంత్రి పొంగులేటి శ్రీహరికి వివరించారు. పొంగులేటి ఆతిథ్యాన్ని స్వీకరించిన శ్రీహరి శీనన్న ఆతిథ్యం బేష్ అని కితాబిచ్చారు.

## రాష్ట్ర ప్రభుత్వం దళితులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి.

### అంబేద్కర్ అభ్యాసం ద్వారా ఆరోలైన ప్రతి దళితుల కుటుంబానికి 12 లక్షల రూపాయలు ఇవ్వాలి.

### డప్పు చెప్పు నెలకు 4000 పెన్షన్ ఇవ్వాలి.

### ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సోమవారం రివర్స్ డే సందర్భంగా కలెక్టరేట్లో వినతి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ( లోకల్ గైడ్)రాష్ట్ర ప్రభుత్వం దళితులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు . సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రీవెన్స్ డే సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు.1, అంబేద్కర్ అభయహస్తం ద్వారా అర్హులైన ప్రతి దళితుల కుటుంబానికి రూ 12,00,000/- లక్షల రూపాయలు ఇవ్వాలి.2, గత ప్రభుత్వంలో కబరస్తాన్ వైకుంఠధామాల పేరుతో దళితుల వద్ద నుండి లాక్కున్న అసెంబ్లీ భూములకు హక్కులు కల్పించి పట్టాలి ఇవ్వాలి.3, డప్పు, చెప్పు నెలకు 4 వేల పెన్షన్ ఇవ్వాలి.4, గతంలో ఎస్సీ కార్పొరేషన్ ఇండస్ట్రియల్ లోన్స్ తీసుకున్న దళితులకు సబ్సిడీ వెంటనే విడుదల చేయాలి.5, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధిదారులైన ఎస్సీ, ఎస్టీ ఇంటి నిర్మాణానికి వారు నిర్ణయించినా 5 లక్షల కాకుండా 10 లక్షలు (అక్షరాల 10 లక్షలు) కేటాయించాలి.6, రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలలో చదివే విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలి.7, ఎస్సీ సబ్ ప్లాను నిధులను కేటాయించి దళితవాడను అభివృద్ధి చేయాలి.8 ఎస్సీ డెవలప్మెంట్ శాఖకు 10 వేల కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా దళితులకు సంక్షేమ పథకాలు అందించాలి.9, కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలలో చదివే ఎస్సీ ఎస్టీలకు 25% రిజర్వేషన్లు విద్యా హక్కు చట్టం ద్వారా అమలు చేయాలని కోరారు. వినతి పత్రం సమర్పించిన వారిలో ఎమ్మార్పీఎస్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు, కంపాలపల్లి వెంకటయ్య మాదిగ, జాతీయ ఉపాధ్యక్షులు కుడుతాల నాగయ్య మాదిగ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుల్లెంల యాదయ్య మాదిగ, రాష్ట్ర ఉపాధ్యక్షులు పుల్లెంల ఏడుకొండలు మాదిగ, నల్గొండ నియోజకవర్గ ఇన్చార్జ్, ఇంద్రపల్లి శీను, బరిగల యాదయ్య కొండపల్లి నరేష్ దాసరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## హాస్టళ్లకు నాణ్యమైన బియ్యాన్ని అందించాలి

### కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గుంపల్లి అశోక్



నాగర్ కర్నూల్ జిల్లా(**లోకల్ గైడ్**):సంక్షేమ హాస్టళ్లకు గురుకులాలకు కేజీబీవీ హాస్టళ్లకు పాఠశాలలకు నాణ్యమైన బియ్యాన్ని అందించాలని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గుంపల్లి అశోక్ డిమాండ్ చేశారు సోమవారం అడిషనల్ కలెక్టర్ దేవ సహాయం గారికి కెవిపిఎస్ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని సమర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యత లేనటువంటి బియ్యాన్ని హాస్టల్లకు పంపిణీ చేస్తున్నారని దీంతో అన్నం ఉడికి ఉడకకుండా ఉంటుందని నీరుతో ఉంటుందని దీన్ని తినడం వల్ల విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నారని అన్నారు రీసైక్లింగ్ చేసిన బియ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్నదని అన్నారు సివిల్ సప్లై అధికారులు కూడా నాణ్యత లేనటువంటి బియ్యాన్ని విద్యాసంస్థలకు పంపిణీ చేస్తున్నారని అన్నారు బియ్యం పాడైన నాణ్యత లేకపోయినా కొంతమంది ప్రిన్సిపాల్ లు పై అధికారులకు కూడా సమాచారం ఇవ్వడం లేదని అన్నారు అటువంటి వాళ్లపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు ఏ సత్యనారాయణ నాయకులు దేవరాజ్ రాము భూషణ తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర ప్రభుత్వం దళితులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి.

అంబేద్కర్ అభయ హస్తం ద్వారా అర్హులైన ప్రతి దళితుల కుటుంబానికి 12 లక్షల రూపాయలు ఇవ్వాలి.

డప్పు ,చెప్పు నెలకు 4000 పెన్షన్ ఇవ్వాలి.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా కలెక్టరేట్లో వినతి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ( లోకల్ గైడ్)రాష్ట్ర ప్రభుత్వం దళితులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు . సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రీవెన్స్ డే సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. 1, అంబేద్కర్ అభయహస్తం ద్వారా అర్హులైన ప్రతి దళితుల కుటుంబానికి రూ 12,00,000/- లక్షల రూపాయలు ఇవ్వాలి. 2, గత ప్రభుత్వంలో కబరస్తాన్ వైకుంఠధామాల పేరుతో దళితుల వద్ద నుండి లాక్కున్న అసెంబ్లీ భూములకు హక్కులు కల్పించి పట్టాలి ఇవ్వాలి. 3, డప్పు, చెప్పు నెలకు 4 వేల పెన్షన్ ఇవ్వాలి. 4, గతంలో ఎస్సీ కార్పొరేషన్ ఇండస్ట్రియల్ లోన్స్ తీసుకున్న దళితులకు సబ్సిడీ వెంటనే విడుదల చేయాలి. 5, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధిదారులైన ఎస్సీ, ఎస్టీ ఇంటి నిర్మాణానికి వారు నిర్ణయించినా 5 లక్షల కాకుండా 10 లక్షలు (అక్షరాల 10 లక్షలు) కేటాయించాలి. 6, రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలలో చదివే విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలి. 7, ఎస్సీ సబ్ ప్లాను నిధులను కేటాయించి దళితవాడను అభివృద్ధి చేయాలి. 8 ఎస్సీ డెవలప్మెంట్ శాఖకు 10 వేల కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా దళితులకు సంక్షేమ పథకాలు అందించాలి. 9, కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలలో చదివే ఎస్సీ ఎస్టీలకు 25% రిజర్వేషన్లు విద్యా హక్కు చట్టం ద్వారా అమలు చేయాలని కోరారు. వినతి పత్రం సమర్పించిన వారిలో ఎమ్మార్పీఎస్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు, కంపాలపల్లి వెంకటయ్య మాదిగ, జాతీయ ఉపాధ్యక్షులు కుడుతాల నాగయ్య మాదిగ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుల్లెంల యాదయ్య మాదిగ, రాష్ట్ర ఉపాధ్యక్షులు పుల్లెంల ఏడుకొండలు మాదిగ, నల్గొండ నియోజకవర్గ ఇన్చార్జ్, ఇంద్రపల్లి శీను, బరిగల యాదయ్య కొండపల్లి నరేష్ దాసరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి వరుస ఫుడ్ పాయిజన్ లకు నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలి - బిఎస్పీ



నాగర్ కర్నూల్ జిల్లా(**లోకల్ గైడ్**):ఈ రోజు బహుజన సమాజ్ పార్టీ(బిఎస్పీ) ఆధ్వర్యంలో ఉయ్యాలవాడలో గల మహాత్మా జ్యోతిభాపూలే బాలికల గురుకుల పాఠశాల సందర్శనకు వెళ్ళడం జరిగింది. ఐతే ప్రిన్సిపాల్ పాఠశాల సందర్శనకు అనుమతి లేదని గేట్ తాళం వేయించారు. ఇ కార్యక్రమంలో బిఎస్పీ రాష్ట్ర ఈసీ మెంబర్ పృధ్వీరాజ్, జిల్లా ఇంచార్జ్ బీసమోళ్ళ యోసేఫ్, జిల్లా అధ్యక్షులు బోనాసి రాంచందర్ అడ్వకేట్, నాగర్ కర్నూల్ అసెంబ్లీ ఇంచార్జ్ కొత్తపల్లి కుమార్ లు మాట్లాడుతూ రాష్ట్రములోనీ సంక్షేమ గురుకులాల్లో జరుగుతున్న వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలకు సీఎం రేవంత్ రెడ్డి నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలనీ డిమాండ్ చేశారు. విద్యాశాఖకు మంత్రి లేకుండా పాలన కొనసాగిస్తున్న రాష్ట్రం తెలంగాణనే అనీ ఎద్దేవా చేశారు. నాగర్ కర్నూల్ జిల్లాల్లో కొన్ని రోజుల వ్యవధిలోనే పెద్దకొత్తపల్లి సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో, నేడు మహాత్మా జ్యోతిభాపూలే పాఠశాలలో ఫుడ్ పాయిజన్ ఘటనలు జరగడాన్ని బిఎస్పీ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందనీ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ మరియు 4 నియోజకవర్గాల ఎమ్మెల్యేలు సంక్షేమ గురుకులాల జిల్లా అధికారులతో, ప్రిన్సిపాల్స్ తో మీటింగ్ చేసి ఫుడ్ పాయిజన్ లు జరగకుండా కఠినమైన ఆదేశాలు ఇవ్వాలని కోరారు. అట్లాగే ప్రభుత్వ వైఖరి కూడా బిఎస్పీ పార్టీ పట్ల సరిగ్గా లేదని విమర్శించారు. నిన్న అధికార కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష బీజేపీ, బిఆర్ఎస్ పార్టీ వాళ్ళు పాఠశాలను సందర్శిస్తే లేని రూల్స్ - బిఎస్పీ పార్టీకి ఎందుకూ అనీ ప్రశ్నించారు. బిఎస్పీ పార్టీ బహుజనుల సంక్షేమం కోసం, బహుజన విద్యార్థుల సంక్షేమం కోసం గల్లి నుండి ఢిల్లీ దాకా పోరాడుతుందని అన్నారు. అలాంటి బిఎస్పీ పార్టీకి గురుకుల పాఠశాల సందర్శన లేకపోవడం శోచనీయం అన్నారు. కాంగ్రెస్, బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలు ఆధిపత్య కులాల వారివనీ, వారి పిల్లలు యి పాఠశాలల్లో చదవడం లేదని ఆరోపించారు. బహుజనుల పిల్లలు ఉన్న పాఠశాలల్లోకి బహుజనుల పార్టీని అనుమతించక పోవడాన్ని తీవ్రంగా దుయ్యబట్టారు. బహుజన విద్యార్థులకు మెరుగైన విద్యా, వైద్యం అందే వరకూ బిఎస్పీ పార్టీ పోరాటాన్ని ఆపదని స్పష్టం చేశారు. అవసరం ఐతే 4 నియోజకవర్గాల ఎంఎల్ఏ క్యాంప్ ఆఫీస్ ల ముట్టడి కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఇ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ సి.కళ్యాణ్, జిల్లా కోశాధికారి దాస్, అచ్చంపేట అసెంబ్లీ ఇంచార్జ్ కృపానందం, అసెంబ్లీ కమిటీ ఉపాధ్యక్షులు పరుశరామ్, కోశాధికారి భాస్కర్, మండలాల అధ్యక్షులు బర్ల రాజు, రాంచందర్, నాయకులు శంకర్, శివకృష్ణ, శ్రీను, జిల్లా కన్వీనర్ వెంకటేష్, బీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, జిల్లా అధ్యక్షులు సాయిబాబు, డివిజన్ అధ్యక్షులు రాంచందర్ లు పాల్గొన్నారు.

## గడువు చెల్లిన ఎరువులు అమ్మితే కఠిన చర్యలు.

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ : లోకల్ గైడ్ : సారంగాపూర్ మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఎరువులు, విత్తనాల దుకాణాన్ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్లు, రసీదు పుస్తకాలు తదితరాలను పరిశీలించారు. వానాకాలం సాగు సమయంలో రైతులకు ఎరువులు, విత్తనాల అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రైతుల అవసరాల మేరకు సరిపడే నిల్వలు ఉండేలా పర్యవేక్షణ నిర్వహించాలని ఆదేశించారు. రైతులను మోసం చేసే చర్యలకు ఆస్కారం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గడువు ముగిసిన, నాణ్యతలేని ఎరువులు లేదా విత్తనాలు విక్రయిస్తే సంబంధిత విక్రేతలపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ తనిఖీలో జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, సంబంధిత అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## భూతులు మానుకొని అభివృద్ధిపై దృష్టి పెట్టండి.

**స్థానిక సంస్థల ఎన్నికల వెంటనే చేపట్టాలి.**

**సాగు నీటి విడుదల షెడ్యూల్ ప్రకటించాలి.**

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి డిమాండ్.**

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .( లోకల్ గైడ్). ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం మానుకొని రాష్ట్ర అభివృద్ధి సంక్షేమంపై దృష్టి పెట్టాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక దొడ్డి కొమరయ్య భవనంలో సిపిఎం జిల్లా కమిటీ సమావేశం డబ్బికార్ మలేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలో ఉన్న పార్టీలతో పాటు ప్రతిపక్ష పార్టీలు ఒకరిపై ఒకరు బూతు పురాణం సాగిస్తున్నారని విమర్శించారు. ప్రజా సమస్యలపై మాట్లాడకుండా గాలికి వదిలేసి వ్యక్తిగత దూషణలకు దిగడం సిగ్గుచేటు అన్నారు. అధికారంలో ఉన్న ప్రభుత్వాలు ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని ప్రధానంగా అభివృద్ధి, సంక్షేమం అమలు కోసం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. పాలకులు ప్రతిపక్షల పార్టీల నాయకుల తీరును చూస్తే ప్రజల అసహ్యించుకుంటున్నారని ధ్వజమెత్తారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు ప్రస్తుత పరిస్థితిలో అనేక ఇబ్బందులలో ప్రజలు ఉన్నారని వాటిని పరిష్కరించేందుకు ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రధానంగా నాగార్జునసాగర్ ఎడమ కాలువ ఆయకట్టుకు సాగు నుండి విడుదల చేసేందుకు షెడ్యూల్ ను ప్రకటించాలన్నారు. నిరంతరంగా నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. రైతులకు అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచాలని సూచించారు. రైతులకు బ్యాంకు రుణాలు, రుణమాఫీ వెంటనే చేపట్టాలని పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఆరులైన వారందరికీ కొత్తగా పెన్షన్లు మంజూరు చేయాలని ఎన్నికల ముందు ఇచ్చిన ప్రకారం పెన్షన్ పెంచి ఇవ్వాలని కోరారు. నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని పెండింగ్ ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయాలని కోరారు వ్యవసాయ ప్రణాళికను ప్రకటించాలన్నారు. జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు. కాలయాపన చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలను వెంటనే నిర్వహించాలని డిమాండ్ చేశారు. గ్రామస్థాయిలో పాలకులు లేకపోవడం వల్ల గ్రామాల అభివృద్ధి కొంటుపడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యుడు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి,నారి ఐలయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు నాగార్జున, బండ శ్రీశైలం, పాలడుగు ప్రభావతి, చినపాక లక్ష్మీనారాయణ, వీరేపల్లి వెంకటేశ్వర్లు, సయ్యద్ హాశం తదితరులు పాల్గొన్నారు.

## సిగాచి కంపెనీ బాధితులకు ఇచ్చిన మాట ప్రకారం కోటి పరిహారం ఇవ్వకుంటే టెంట్ వేసి కూర్చుంటాం

### మాజీ మంత్రి హరీష్ రావు



లోకల్ గైడ్: సంగారెడ్డి సంగారెడ్డి జిల్లా కేంద్రంలో సిగాచి కంపెనీ ప్రమాద బాధితుల పక్షాన సంగారెడ్డి అడిషన్ కలెక్టర్ ను కలిసి డెడ్ బాడీలు అప్పగించడంలో, పరిహారం అందించడంలో వైఫల్యంపై ప్రభుత్వాన్ని నిలదీసిన మాజీ మంత్రి హరీశ్ రావు అంత కుముందు బాధిత కుటుంబ సభ్యులతో కలిసి కలెక్టరేట్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించడం తోపాటు ఈ సందర్భంగా మీడియాతో మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ సిగాచి ఘటన జరిగి నెల రోజులు కావొస్తున్నది.బాధిత కుటుంబాలు కన్నీళ్ల మధ్య నెల మాసికం చేసు కుంటున్నారు.సీఎం వచ్చి కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా ప్రక టించారు.నెల రోజులు అయ్యింది. ఒక్కరికి అందలేదు అంతిమ కార్య క్రమాలు జరిపేందుకు శవాలు కూడా ఇవ్వని దుస్థితి. బూడిదను తీసుకువెళ్లి గోదావరి లో కలుపు కున్నమని కన్నీరు పెట్టు కుంటున్నారు.ఉమ్మడి ఏపీలో, మన రాష్ట్రంలో ఇంత దారుణమైన ప్రమాద ఘటన జరగలేదు. 54 మంది చనిపోతే ప్రభుత్వ స్పందన అత్యంత దయనీయం. బాధ్యతారాహిత్యం.ఎక్స్ గ్రేషియా, డెత్ సర్టిఫికేట్ ఎప్పుడు ఇస్తారు అని బాధితులు అడిగితే, ఎస్ ఎల్ బీ సీ ఘటనలో శవాలు కూడా రాలేదు, మీకు బూడిదైనా దొరికింది అని అత్యంత అమానవీయంగా మాట్లాడుతున్నారని చెబుతున్నారు. ఏపీ, బిహార్, జార?ండ్, యూపీ నుంచి రావాలంటే, ఉండాలంటే 20, 30 వేలు ఖర్చు అవుతుందని కుటుంబ సభ్యులు బాధపడుతున్నారు.సీఎం కోటి ఇస్తామన్నరు, ఎప్పుడు ఇస్తారు, ఎవరు ఇస్తారు అని అడిగితే ఎవరూ చెప్పడం లేదని అంటున్నారు.చాలా మంది ఆసుపత్రుల్లో వైద్యం పొందుతున్నారు. తీవ్రంగా గాయపడ్డవారికి సీఎం పది లక్షలు ఇస్తామని చెబితే, 50వేలు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. తీవ్రంగా గాయపడిన వారికి 50లక్షలు ఇచ్చి, నెల నెలా వేతనం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాం చివరకుహైకోర్టులో సైంటిస్ట్ ఫర్ పీపుల్ స్వచ్ఛంద సంస్థ బాధితులకు పరిహారం ఇవ్వాలని రిట్ పిటిషన్ వేసింది. నెల గడిచినా ఎంత మంది చనిపోయారు, ఎంత మంది క్షతగాత్రులు అధికారికంగా వెల్లడించలేదు. చనిపోయినవారి పేర్లు, ఎవరెవరికి ఎంత ఇచ్చారు, క్షతగాత్రులకు ఎంత ఇచ్చారు అనేది ఈ ప్రభుత్వం ఎందుకు దాచి పెడుతున్నది. ఇప్పటి వరకు నష్టపరిహారం వివరాలు వెల్లడించకుండా ఎందుకు గోప్యంగా ఉంచారు సమాధానం చెప్పాలి.చనిపోయిన జగన్మోహన్ కొడుకు యశ్వంత్ ఇచ్చిన ఫిర్యాదులో సిగాచి కంపెనీలో పాత మిషన్ వల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉందని అనేక సార్లు కార్మికులు చెప్పినా, కంపెనీ పట్టించుకోలేదని పేర్కొన్నారు.అంటే యాజమాన్యం పూర్తి నిర్లక్ష్యం ఉంది. ఎందుకు యాజమా న్యం మీద కేసు పెట్టలే దు ఫిర్యాదులో స్పష్టంగా ఉంది, ఎఫ్ ఐ ఆర్ కూడా అయ్యింది. ఎందుకు యాజమాన్యం కాపాడు తున్నవు రేవంత్ రెడ్డి ఎందుకు యాజమాన్యంతో కుమ్మక్కు అయ్యావు, కంపెనీతో ఉన్న లాలూచి ఏమిటి బయటపెట్టాలని డిమాండ్ చేస్తున్నాం.శవాలు ఇవ్వకుండా 8 మంది మిస్సింగ్ అంటూ ఎందుకు వేధిస్తు న్నారు.వెంటనే డెత్ సర్టిఫికేట్ ఇచ్చి, ఆ కుటుంబాలకు పరిహారం ఇచ్చి ఆదుకోవాలి.మేం అందరం డిమాండ్ చేస్తే తెల్లారి మెల్లగ సీఎం వచ్చి, మీడియా ముందు ఫోజులు కొట్టిండు కంపెనీని తట్టినట్లు బిల్డప్ ఇచ్చి పోయిండు.కోటి ఎవరు ఇస్తారు, ప్రభుత్వమా, కంపెనీనా అని మీడియా వారు అడిగితే ఎవరు ఇస్తే ఏందని ఆరోజు సీఎం దబాయించిండు. కంపెనీ కూడా 15 రోజుల్లో పరి హారం ఇస్తామని పత్రికా ప్రకటన ఇచ్చింది. ఇప్పటికీ దిక్కులేదుఏపీలో 2024, ఆగస్టు 20 నాడు అనకాపల్లిలో ఓ కంపెనీ ప్రమాదం జరిగి 17 మంది మరణిస్తే, కొందరికి గాయాలు అయితే మూడు రోజుల్లో కోటి రూపాయలు, తీవ్రంగా గాయపడితే 50లక్షలు, తక్కువగా గాయ పడితే 25లక్షలు ఇచ్చారు.అక్కడ మూడు రోజుల్లో ఇస్తే, ఇక్కడ నెల రోజులు గడిచింది. ఎందుకు ఇవ్వడం లేదుచెప్పినట్లుగా కోటి రూపాయలు, తీవ్రంగా గాయ పడితే 50, తక్కు వగా గాయపడితే 25లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాంఅసలు ఎవరు ఇస్తరు, ఎక్కడ ఇస్తరు, నువ్వు పట్టించుకోవు, కంపెనీ పట్టించుకోదు.కరోనా సమయంలో వలస కార్మికులను పట్టించుకున్నడు కేసీఆర్ సీఎస్ కు బాధ్యతలు అప్పగించి జార?ండ్, యూపీ, బిహార్ వంటి సొంత రాష్ట్రాలకు రైళ్లలో పంపించాడు వలస కార్మికులు తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములు అని వారికి ఎంతో గౌరవం ఇచ్చాడు కానీ రేవంత్ రెడ్డి మాత్రం మృతదేహాలను నూనె డబ్బాల్లో ప్యాక్ చేసి ఇచ్చిండు ఇది రేవంత్ రెడ్డి, ఈ కాంగ్రెస్ దుర్మార్గ, అమానవీయ చరిత్ర వలస కార్మికుల డెడ్ బాడీలను అగౌరవపరిచావు. ఇంత దారుణం ఎందుకు రేవంత్ రెడ్డి అసలు ఎందుకు ఈ ప్రమాదం జరిగిందో ఎందుకు బయట పెట్టడం లేదు.నువ్వు వేసిన కమీటి రిపోర్టు యాడ పోయింది రేవంత్ రెడ్డి నెల రోజులు గడస్తున్నా, 54 మంది ప్రాణాలు కోల్పోతే ఎందుకు కంపెనిపై చర్యలు తీసుకోవడం లేదుతెలంగాణ 2, ఏపీ 9, మరో 43 మంది యూపీ, బిహార్, జార్కండ్ తదితర రాష్ట్రాల వారు ఉన్నారు.ఎవరిదైనా ప్రాణమే.. ఎందుకు ఇంత నిర్లక్ష్యం చనిపోయిన వారికి కోటి రూపాయలు, తీవ్రంగా గాయపడ్డ వారికి 50లక్షలు, తక్కువగా గాయపడితే 25లక్షలు వెంటనే అందించాలి.అందరికి డెత్ సర్టిఫికెట్, పంచనామా కాపీ, ఎఫ్ ఐ ఆర్ కాపీలు ఒక పోల్డర్ లో పెట్టి కుటుంబ సభ్యులకు అందించాలి.గతంలో ఇలాంటి ప్రమాదమే సంగారెడ్డిలో జరిగితే వారం రోజుల్లో 5లక్షల ఎక్స్ గ్రేషియా, సర్టిఫికెట్లు ఇంటికి వెళ్లి ఇచ్చినం.నెల గడుస్తున్నది తప్ప ఎప్పుడైనా ఈ ఘటన మీద సమీక్ష చేసావా ఢిల్లీ వెళ్లడం రావడం తప్ప ఏనాడైనా బాధతో ఒక రివ్యూ అయిన చేసావాఎస్ ఎల్ బీ సీ ఘటన జరిగి 150 రోజులు అయినా శవాలు బయటికి రావడం లేదుచనిపోయారో, బతికి ఉన్నారో తెలియదు.సిగాచిలో జరిగితే 8 మంది శవాలు ఇవ్వలేదు, బొక్కలు ఇవ్వలేదు, బూడిద ఇవ్వలేదు ప్రమాదాలు జరగ కుండా చర్యలు తీసుకోవడంలో రేవంత్ ప్రభుత్వం వైఫల్యంప్రమాదలు జరిగినప్పుడు సకాలంలో స్పందించడంలో రేవంత్ ప్రభుత్వం వైఫల్యంమృత దేహాలు అప్పగించడంలో రేవంత్ ప్రభుత్వం వైఫల్యంపరిహారం చెల్లించడంలో రేవంత్ ప్రభుత్వం ఘోర వైఫల్యంసకాలంలో మంచి ఆసుపత్రులకు చేర్చి ఉంటే ఆరు ప్రాణాలు పోయేవి కాదు. ఆసుపత్రిలో చేరాక సరైన వైద్యం అందక ఆరుగురు చనిపోయారుఇప్పటికీ 14 మంది ఆసుపత్రిలో ఉంటే, అందులో 5గురు పరిస్థితి విషమంగా ఉంది చావు బతుకు ల్లో కొట్టు మిట్లాడుతున్నరు. వారికైనా మంచి వైద్యం అందించనీ కుటుంబ సభ్యులు ఆసుపత్రి లో ఉంటే ఇట్లనే చూస్తవా. కాపాడు కోవా ఆ కుటుంబాలకు కూడా 50లక్షలసాయం చేయండి.ఎస్ ఎల్ బీ సీ ఘటన జరిగితే హెలికాప్టర్లు వేసుకొని వెళ్లారు తప్ప డెడ్ బాడీలు తేలేదుచేపలు మంచిగుంటయ్యని ఓ మంత్రి చేపల పులుసు తిన్నడుపెట్టిన డేట్లు మారాయి తప్ప, డెడ్ బాడీలను బయటికి తేలేదుఎస్ ఎల్ బీ సీ, సిగాచి ఘనటలో ప్రభుత్వ బాధ్యతారాహిత్యం స్పష్టంగా కనిపిస్తున్నదిమాట్లాడితే, సోషల్ మీడియాలో పోస్టులు పెడితే జైళ్లలో పెడతావు, కేసులు పెడతావు 54 మంది ప్రాణాలు బలితీసుకున్న కంపెనీపై కేసు మాత్రం పెట్టవు ఎస్ ఎల్ బీసీ ఘటన జరిగితే సమన్వయం చేయలేదు, సొరంగం భవిష్యత్తు ప్రశ్నార్థకం అయ్యింది ఎస్ ఎల్ బీ సీలో ఆరు శవాలు, సిగాచిలో 8 మంది శవాలు మొత్తం 14 శవాలు ఏమయ్యాయి.మిస్సింగ్ అని ఎలా తప్పించుకుంటారు. బాధితుల గోస వినపడటం లేదా రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే బిఆర్ఎస్ తరుపున పోరాటం తీవ్రతరం చేస్తాం సీఎం ఇలాంటి విషయంలోబాధ్యతా రాహిత్యం గా ఉండటం సరికాదు.ఇప్పటికైనా కళ్ళు తెరువు ఈ కార్యక్రమంలో సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్, జహీరాబాద్ శాసనసభలు మాణిక్ రావు, నర్సాపూర్ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి మరియు సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముంచుకొస్తున్న సీజనల్ వ్యాధుల ముప్పు



నాగర్ కర్నూల్ జిల్లా(**లోకల్ గైడ్**):వానాకాలంలో ప్రజలు అంటువ్యాధుల బారిన పడకుండా పరిసరాల మరియు వ్యక్తిగత పరిశుభ్రత తప్పనిసరి అంటున్న వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందిపక్కా లిప్రణాళికలతో సీజనల్ వ్యాధులు దూరంవానలు పడే వేళ జాగ్రత్తలు మరవద్దుత్రాగు నీటితో జాగ్రత్తఎండ ముప్పు నుండి కోలుకున్న ప్రజలకు వానాకాలం సీజన్లో అంటువ్యాధులు మరియు కాలానుగుణంగా వ్యాధులు (సీజనల్) వచ్చే అవకాశం అధికంగా ఉందిరాష్ట్ర వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉంటూ అంటురోగాల మరియు కాలానుగుణ వ్యాధుల నుండి జాగ్రత్తగా ఉండాలని వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సూచిస్తున్నారుసీజనల్ వ్యాధులు అంటే ఒక నిర్దిష్ట సమయంలో వ్యాధులు వస్తుంటాయి సాధారణంగా వర్షకాలం ప్రారంభంలో అనగా వర్షాలు వచ్చే సమయంలో ఈ వ్యాధులు వస్తుంటాయిసర్ది దగ్గు టైఫాయిడ్ మలేరియా చికెన్ గున్యా పసిరికలు డయేరియా (నీళ్ల విరోచనాలు) మొదలగు వ్యాధు లతోపాటు మరియు గజ్జి ఫంగల్ ఇన్ఫెక్షన్ చర్మ సంబంధ వ్యాధులు వర్షాకాలంలో అధికంగా వచ్చే అవకాశం ఉందిప్రధానంగా గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణ పరిసరాల అపరిశుభ్రత తో పాటు కలుషిత నీటితో వర్షాకాలంలో ఎక్కువ రోగాలు వస్తుంటాయి వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రతపై అంతంత మాత్రమే అవగాహన గల గ్రామీణ ప్రాంతాల్లో సీజన్ వ్యాధుల ముప్పు అధికంగా పొంచి ఉంది ప్రతి సంవత్సరము జూన్ నుండి సెప్టెంబర్ వరకు ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన ఎక్కువగా పడుతుంటారు అప్పటికప్పుడు ఉష్ణోగ్రతలు పెరగడం వెంటనే భారీ వర్షం కురవడం లాంటివి వాతావరణంలో మార్పులు చేర్పులు చోటు చేసుకోవడంతో ప్రజలు వ్యాధి బారిన పడుతుంటారువానాకాలంలో కూరగాయలు ఆకుకూరలు పండ్లపై తేమ ఉంటాయి దీంతో బ్యాక్టీరియా అభివృద్ధి చెందుతుంది అందుకే కూరగాయలు పండ్లు ఉప్పు లేదా వెనిగర్ వేసిన నీళ్లలో కాసేపు ఉంచిన తర్వాత శుభ్రంగా కడగాలి ఏ రోజు వండిన ఆహార పదార్థాలు ఆ రోజే భుజించాలి (తినాలి) ఆహార పదార్థాలపై ఈగల వంటివి వాలకుండా ఎప్పుడు మూతలు పెట్టి ఉంచాలి ప్రతి ఒక్కరు బాధ్యతగా ఆహారం భుజించే ముందు బహిర్భూమికి వెళ్లిన తర్వాత (మలమూత్ర విసర్జన) తర్వాత సబ్బుతో శుభ్రంగా చేతులు కడుక్కోవాలిముఖ్యంగా వర్షాకాలంలో మిగిలిపోయిన ఆహార పదార్థాలను ఫ్రిజ్లలో పెట్టుకొని తినే అలవాటు ఉంటే ఈ సీజన్ వరకు వెంటనే మానేయాలి ముఖ్యంగా ఈ సీజన్లో మిగిలిపోయిన ఆహారము జోలికి వెళ్లవద్దు దీనిని వేడి చేసుకుని తినడం వల్ల ఆరోగ్యానికి అంత మంచిది కాదుబయటి ఫుడ్ అసలు5 తినవద్దు(స్ట్రీట్)నూనెలలో వేయించిన మసాలాలు అంటే ఫుడ్ ఐటమ్స్ తినకపోవడమే మంచిది. అవి తినడం వల్ల జీర్ణ సమస్యలు/ఎసిడిటీ(అజీర్తి) వస్తుంది కాబట్టి ఈ సీజన్ లో నూనెలో వేసిన వంటలకు ఎంత దూరంగా ఉంటే అంత బెటర్ అంతే కాకుండా శుభ్రంగా లేని స్ట్రీట్ ఫుడ్ ఈ సీజన్లో అసలు తినవద్దువర్షాకాలంలో వంటగది శుభ్రంగా ఉంచుకోవాలి వన్డే ఆహార పదార్థాలే కాకుండా వంట పాత్రలు శుభ్రంగా ఉంచుకోవాలి పాత్రలపై బ్యాక్టీరియా ఫంగల్ వైరస్ పరిచేరకుండా జాగ్రత్తలు తీసుకోవాలి వంటకు ఉపయోగించే ప్రతి వస్తువును వేడి నీరు లేదా లిక్విడ్ సబ్బు తో ఎప్పటికప్పుడు శుభ్రంగా కడిగి తడి లేకుండా ఆరబెట్టాలిత్రాగు నీటితో జాగ్రత్తవర్షాకాలంలో కాశీ చల్లార్చిన నీరు త్రాగడం ఉత్తమం అందుబాటులో ఉన్నవారు(ఫిల్టర్) వాటర్ అయిన తాగవచ్చు ఈ చిత్తడికి నీరు కలుషితం అయ్యే అవకాశం ఎక్కువగా ఉంటాయి కాబట్టి సురక్షితమైన నీరు మాత్రమే త్రాగాలి బయటికి వెళ్లేటప్పుడు ఎక్కడపడితే అక్కడ మీకు త్రాగవద్దు స్ట్రీట్ ఫుడ్ తినవద్దుప్రస్తుతము గ్రామాల్లో ప్రజాప్రతినిధులు లేకపోవడం వల్ల అన్ని బాధ్యతలు పంచాయతీ కార్యదర్శులు చూస్తున్నారు పరిశుద్ధ నిర్వహణ చాలా గ్రామాల్లో మురుగు నీరు రోడ్లపై ప్రవహిస్తూ వ్యాధుల వ్యాప్తికి కారణాలు అవుతున్నాయి ఈ వర్షాకాలం సీజన్లో దోమలు వృద్ధి చెంది మలేరియా డెంగ్యూ లాంటి వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉందిసీజనల్ వ్యాధులు ప్రబలడానికి ఎక్కువగా అపరిశుభ్రత వాతావరణం కారణం వీటిని అరికట్టడానికి పరిశు భ్రమైన వాతావరణం నెలకొల్పడం తో పాటు దోమల వ్యాప్తి నివారణకు క్లోరినేషన్ పాగింగు డ్రై డే వంటి కార్యక్రమాలు తరచూ నిర్వహిస్తూ ఉండాలిసీజనల్ వ్యాధుల వ్యాప్తిని అరికట్టేందుకు వైద్య ఆరోగ్యశాఖ అన్ని రకాల మందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు ఆశాలు ఏఎన్ఎంలు హెల్త్ అసిస్టెంట్లు (మగ) ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే (పొడి దినం) క్రమం తప్పకుండా నిర్వహించడం జరుగుతుంది సీజనల్ వ్యాధుల యొక్క ఉనికిని ప్రజలకు తెలియజేయడం జరుగుతుంది ఈ సంవత్సరము జ్వరం వల్ల జిల్లాలో ఏ ఒక్కరు కూడా మరణించవద్దని లక్ష్యంతో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అంకితభావంతో ప్రజలు మరియు ఉన్నతాధికారుల ప్రజాప్రతినిధుల సహకారంతో కృషి చేయడం జరుగుతుందిప్రజలు డెంగీ /మలేరియా బారిన పడకుండా ఇండ్లలో తప్పనిసరిగా దోమతెరల మరియు తలుపులకు కిటికీలకు మెషులు అమర్చుకోవాలి ఇంటిలో మస్కిటో కాయిల్స్ అనగా ఆల్ అవుట్ గుడ్ నైట్ తప్పనిసరిగా ఈ సీజన్లో వాడాలిమలేరియా జ్వరము వచ్చినప్పుడు కనిపించే లక్షణాలు తీవ్రమైన చలి జ్వరం తో మొదలవుతుంది దీనితో పాటు తలనొప్పి ఒళ్ళు నొప్పులు ఉంటాయి. చలి జ్వరం రోజు విడిచి రోజు వస్తుంది తలనొప్పి వంటినొప్పి వణుకుతో కూడిన చలి రావటం చెమటలు వాంతులు కూడా జరుగుతుందిమలేరియా రోగ కారకాలుప్లాస్మోడియం వైవాక్స్ప్లాస్మోడియం పాలసీ ఫిరంప్లాస్మోడియం ఓవెల్ప్లాస్మోడియం మలేరియాలిఈ సీజన్లో మలేరియాతో పాటు ప్రజలను భయపెడుతున్న వ్యాధి డెంగ్యూ ఈ వ్యాధికారక క్రిమి ఆర్బోవైరస్ జాతికి చెందినది ఈ వైరస్ అతి సూక్ష్మమైనది ఈ వైరస్ కంటికి కనిపించదు. ఈ వైరస్ ఏ డిస్ ఈజిప్ట్ జాతి దోమ ద్వారా రోగగ్రస్తుల నుండి ఆరోగ్యవంతులకు సంక్రమిస్తుంది ఈ దోమను టైగర్ దోమ అని కూడా అంటారు ఈ దోమలు సాధారణంగా పగటిపూటనే కుడుతాయి ఈ దోమలు కుట్టిన తర్వాత ఐదు నుండి 8 రోజులలో వ్యాధి లక్షణాలు కనిపిస్తాయిడెంగీ వ్యాధి లక్షణాలుఉన్నట్టుండి జ్వరం ఉధృతంగా వస్తుంది తలనొప్పి అధికంగా ఉంటుంది ఎక్కువగా నొసటిపై తలనొప్పి ఉంటుంది కంటి లోపల నొప్పి వచ్చి కంటి కదలికలను తగ్గిస్తుంది మరియు కండరాలు కీళ్లనొప్పి కలుగుతుంది వాంతి అయినట్లు భ్రాంతి కలుగుతుంది నోరు ఎండిపోతుంది దాహం ఎక్కువగా ఉంటుంది కళ్ళు తిరగడం శరీరం మీద ఎర్రని మచ్చలు కనిపిస్తాయి చాలా అరుదుగా ముక్కు చిగుళ్ల నుండి రక్తస్రావమయ్యే అవకాశం ఉంటుంది కడుపులో నొప్పి ఉంటుంది పై లక్షణాలు ఉన్నచో వెంటనే సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి వ్యాధి నిర్ధారణ కొరకు టెస్టులు చేయించుకుని చికిత్స తీసుకోవాలిఈ వ్యాధికి ప్రత్యేకమైన చికిత్స అంటూ ఏమి లేదు కావున ప్రజలు వెంటనే స్పందించి జర తీవ్రతను గుర్తించి పై తెలిపిన లక్షణాల కొరకు వెంటనే చికిత్స పొందగలరు ఈ వ్యాధి ఒకరి నుండి ఒకరికి ఏడి స్ ఈజిప్ట్ అనే దోమ కాటు వలన వ్యాప్తి చెందుతుంది ఈ రకమైన దోమలు మన ఇంటి పరిసరాలలో నీరు నిలుచుటకు అవకాశం ఉండి కనీసం ఆ నీరు వారం రోజులు నిల్వ ఉన్నచో ఈ దోమలు వృద్ధి చెందుతాయి లేడీస్ దోమ పగలే కొడుతుంది మంచినీటిలోనే పెరుగుతుంది ఈ దోమలు గుడ్లు పెట్టి పెరుగుటకు క్రింది వస్తువులు అనుకూలమైనది ఎయిర్ కూలర్స్ రిఫ్రిజిరేటర్స్ పూల కుండీలు పాత టైర్ లు రోలు పగిలిపోయిన కుండలు నీటిని నిలువ చేసే తొట్టిలు పూలకుండేలు కాలి డ్రమ్ములు బిల్డింగ్ పై నిలిచిన ర్షపు నీరు మరియు ఇతర పనికిరాని పగిలిపోయిన ప్లాస్టిక్ వస్తువు లలో గుడ్లు పెట్టి దోమలుగా తయారవుతాయిసంతోషంగా ఆరోగ్యంగాసీజన్ ను బట్టి అలవాట్లు మార్చుకోవాలి లేదంటే అనారోగ్యానికి ఆహ్వానం పలికినట్లే అంటున్నారు డాక్టర్లు వర్షాకాలంలో తినే తిండి త్రాగే నీరు కలుషితవ్వడం సర్వసాధారణం (కామన్) కానీ కలుషితం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకొని ఈ చిత్తడికి ఏం తినాలి అన్న తాగాలన్న కాస్త ఆలోచించాల్సిందే ఎందుకంటే వర్షాల కారణంగా ఆహారం నీరు కలుషితమయ్యే ప్రమాదం పొంచి ఉంది కాబట్టి ఏది తిన్న తాగిన ఒకటికి రెండుసార్లు చెక్ చేసుకోవడం మంచిదని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు



## వీరుల్లారా వందనం పాట రచయితకు గద్దర్ అవార్డు.

### - ఘనంగా సన్మానించి జిల్లా కళాకారుల ఐక్యవేదిక.



లోకల్ గైడ్/తాండూర్: ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో పాటలు పాడినప్పటికీ,అందులో ప్రత్యేకమైన పాట వీరుల్లారా వందనం అందరిని ఆకట్టుకుంది.ఈ పాట రచయిత దరువు అంజన్నను రాష్ట్ర ప్రభుత్వం,గద్దర్ అవార్డుకు ఎంపిక చేసింది. నేపథ్యంలో,ఆదివారం రవీంద్రభారతిలో ఎమ్మెల్సీ అద్దంకి




దయాకర్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు.ఈ క్రమంలో వికారాబాద్ జిల్లా కళాకారుల ఐక్యవేదిక అధ్యక్షులు కొత్తూరు బాలు, ప్రధాన కార్యదర్శి జి. కేశవులు, కమిటీ సభ్యులు... కమలాపూర్ మల్లేశం తదితరులు దరువు అంజన్నను శాలువా, పూలదండలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక శాఖ ప్రభుత్వ సలహాదారుడు,రాష్ట్ర కళాకారుల సంఘం అధ్యక్షులు డాక్టర్ దరువు అంజన్న మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం అందించిన ప్రజా యుద్ధ నౌక గద్దర్ అన్న అవార్డును, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం అసువులు బాసిన అమరవీరులకు అంకితం చేస్తున్నానని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా, తెలంగాణ కోసం అహర్నిశలు కష్టపడి, క్రియాశీలక పాత్ర పోషించిన సాంస్కృతిక కళాకారులకు అన్ని రకాలుగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించాలి.

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం నిద్రాహారాలు మాని ఎన్నో ఆట,పాటలతో ఆంధ్ర పాలకుల గుండెల్లో గుబులు పుట్టించిన ఉద్యమకారులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి...ఉద్యోగాలు కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారుడు వికారాబాద్ జిల్లా కళాకారుల ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి జి కేశవులు పేర్కొన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమకారులను పూర్తిగా విస్మరించిందని,ఉద్యమకారుల జీవితాలను చీకట్లో నెట్టేసిందని ఆరోపించారు.ఇకనైనా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి, సాంస్కృతిక శాఖలో ఉద్యోగాలు కల్పించి ఉద్యమ కారులందరినీ ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కళాకారుల ఐక్యవేదిక అధ్యక్షుడు బాలు, ప్రధాన కార్యదర్శి కేశవులు, సభ్యులు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్డులు పేదలకు వరం.

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



నిర్మల్ :లోకల్ గైడ్ :అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డులను అందిస్తామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. సోమవారం సారంగాపూర్ మండలంలోని కౌట్ల గ్రామ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డితో కలసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం మంజూరు చేసిన నూతన రేషన్ కార్డులు పేదలకు వరంగా మారాయన్నారు. సారంగాపూర్ మండలంలో 1425 కార్డులు జారీ చేయడం జరిగిందన్నారు. నిర్మల్ నియోజకవర్గంలో మొత్తం 10,325 కార్డులు మంజూరుతో పాటు 2000 పైగా రేషన్ కార్డులలో కుటుంబ సభ్యుల పేర్లను చేర్చడం జరిగిందని తెలిపారు. ఇంకా అర్హులైన వారు మిగిలి ఉంటే మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డులు అందించాలన్న రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం అభినందనీయం అన్నారు. రేషన్ కార్డులు లేక ఇప్పటివరకు ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు రానివారికి వెంటనే మంజూరు చేయాలన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ ఆది, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీవో రత్న కళ్యాణి, తహసీల్దార్ శ్రీదేవి, ఎంపీడీవో లక్ష్మీకాంత్, ఇతర అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో 50 దరఖాస్తులను స్వీకరించిన

## నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ దేవ సహాయం,



నాగర్ కర్నూల్ జిల్లా **(లోకల్ గైడ్):** ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని నాగర్ కర్నూల్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దేవ సహాయం అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ దేవ సహాయం ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలు తెలుపుతూ ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలన్నారు. నేటి ప్రజావాణికి 50 దరఖాస్తులు వచ్చాయని, వచ్చిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులకు పరిష్కారానికి పంపనున్నట్లు ఆయన తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, కలెక్టరేట్ విభాగాల సూపరిండెంట్లు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకు అతీతంగా అర్హులైన

# ప్రతి ఒక్కరికి దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తాం...

### పేదవాడి సొంతింటి కలను సాకారం చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే నాగరాజు.

### 64వ డివిజన్ టేకులగూడెం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాగరాజు, ఛైర్మన్ జంగా....



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):టేకులగూడెం గ్రామం లోని పలు సమస్యలను దశల వారీగా అభివృద్ధి పనులు చేపిస్తా అని పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అన్నారు.పార్టీలకు అతీతంగా పథకాలు అందిస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం..గత పాలకుల నిర్లక్షంతో 64వ డివిజన్ పరిధిలోని టేకులగూడెం అభివృద్ధి కుంటు పడింది అని ఎమ్మెల్యే నాగరాజు అన్నారు. సోమవారం రోజున టేకులగూడెం గ్రామంలో సుమారు 30 లక్షల రూపాయల జి డబ్ల్యు ఎం సి సాధారణ నిధులతో అంతర్గత రోడ్లు డ్రైనేజీల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు , తెలంగాణ రాష్ట్ర ఆయిల్ సీడ్ కార్పొరేషన్ ఛైర్మన్ జంగా రాఘవరెడ్డి...అనంతరం అదే గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు మాచర్ల అరుణ-కుమారస్వామి, ఆరుముళ్ల భారతమ్మ ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు పోసి ఆడబిడ్డ కట్నం అందజేసి నిర్ణీత కాల వ్యవధిలో ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు తెలియజేస్తూ వారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే నాగరాజు , ఛైర్మన్ జంగా రాఘవరెడ్డి ...

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ:-....**



గత ప్రభుత్వ హయాంలో టేకులగూడెం గ్రామానికి తీరని అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మేము నేడు అధికారంలో వచ్చిన క్రమంలో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు.చారిత్రాత్మక వరంగల్ నగరాన్ని తెలంగాణ రెండవ రాజధానిగా చేయాలన్నదే ప్రభుత్వ సంకల్పంతో గౌరవ సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ నగర అభివృద్ధి, వరంగల్ విమానాశ్రయం, మెగా టెక్స్‌టైల్ పార్క్, భద్రకాళి దేవస్థానం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఔటర్ రింగ్ రోడ్డు, రైల్వే అభివృద్ధికి కృషి చేస్తున్నారు. ఈ డివిజన్ కి మామునూర్ ఎయిర్పోర్ట్ తో అభివృద్ధిలో చాలా ముందుకు వెళ్తామన్నారు. ప్రతిపక్షాలు చెప్పే అసత్యాలను, అబద్ధాలను నమ్మి మోసపోవద్దు మొన్న జరిగిన జి డబ్ల్యు ఎం సి లో జరిగిన సమీక్ష సమావేశంలో దాదాపు 15 లక్షల రూపాయలు నిధులు ప్రతిపాదన పంపించామన్నారు.. అభివృద్ధికి అధికారులకు అందరు సహకరించాలి...ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గౌరవం లేకుండా కేటీఆర్, కౌశిక్ రెడ్డి పిచ్చి కుక్క కరిసినోడు లాగా ఏది పడితే అది మాట్లాడుతున్నారు ప్రజలు బుద్ధి చెప్పినా కూడా ఇంకా సిగ్గు శరం రావడం లేకుండా ఊర్ల మీద పడి తిరుగుతున్నారు, కవిత జాగృతి పేరుతో ప్రజలను మభ్యపెడుతూ రాజకీయ పబ్బం గడుపుతున్నారు, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మళ్ళీ మీకు కర్రు కాల్చి వాత పెట్టడం తధ్యం. టిఆర్ఎస్, బిజెపి పార్టీలు ఒకటే అని ప్రజలందరికీ తెలుసున్నారు... అలాగే టేకులగూడెం గ్రామంలో ఉన్న పలు సమస్యలను దశల వారీగా పూర్తిచేస్తానని హామీ ఇచ్చారు..ఈ కార్యక్రమంలో ఆవాల రాధికా రెడ్డి 64 వ డివిజన్ కార్పొరేటర్, తౌటి రెడ్డి జగదీష్ రెడ్డి, బండి శివరాజ్, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిష్టాత్మక పథకాల అమలులో వేగం పెంచాలి.

### క్షేత్రస్థాయిలో చురుకుగా పని చేయాలి:

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

### ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ తో కలిసి ప్రజల వినతులను స్వీకరణ.



నిర్మల్ : లోకల్ గైడ్ :ప్రతిష్టాత్మక ప్రభుత్వ పథకాల అమలు పక్కాగా జరిగేలా అధికారులు క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్‌తో కలిసి ఆమె ప్రజల వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, సమస్యలు పరిష్కరించాలని అన్నారు. అనంతరం కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, సంబంధిత శాఖల అధికారులు నిరంతరంప్రభుత్వ వసతిగృహాలు, పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఎరువులు-విత్తనాల దుకాణాలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు, రేషన్ కార్డుల జారీ, వనమహోత్సవం, ఫీవర్ సర్వేలు, వెటర్నరీ క్యాంపులు, పీఎం ఆవాస్ యోజన వంటి కార్యక్రమాలను అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని ఆదేశించారు. వర్షాకాలం నేపథ్యంలో మండలాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షాల ప్రభావిత ప్రాంతాల్లో తహసీల్దార్లు, ఎంపీడీఓలు, పోలీస్ అధికారులు పర్యటించి పరిస్థితిని సమీక్షించాలని పేర్కొన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధుల నివారణకు వైద్య, పంచాయతీ, మున్సిపల్ శాఖల మధ్య సమన్వయం అవసరమని చెప్పారు. బాధితులకు వెంటనే వైద్యం అందించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులదేనని స్పష్టం చేశారు. ప్రతి ఓపి రోగికి జ్వరాల పరీక్షలు చేయాలని, ముందస్తు వైద్యం అందించాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి శుక్రవారం స్కూల్ డే నిర్వహించాలని, వంటకాలు మెనూ ప్రకారం తయారవుతున్నాయా, కూరగాయల నాణ్యత, వంట సరుకుల పరిశుభ్రత వంటి అంశాలను ప్రత్యేక అధికారులు పరిశీలించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగంగా కొనసాగుతున్నదని, గ్రౌండింగ్ ప్రక్రియను మరింత ముమ్మరంగా చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో వివిధ జిల్లా శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి పెట్టిన ప్రభుత్వం..

## వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి.



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గం అభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరు,హనుమకొండ జిల్లాలో 467 కోట్లతో రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు..అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన అభివృద్ధి వరంగల్ నగరంలో జరగబోతుంది%గతంలో అభివృద్ధి పలుకులు పలికిన నేతలు నేడు కనుమరుగయ్యారు..ఏక కాలంలో 205 కోట్ల నిధులను విడుదల చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వంది.కార్టూన్ గాళ్లకు ఎలాంటి పనిలేక మాట్లాడుతున్నారుపేపర్ మానేజ్మెంట్ కోసం రోజు తహతహ పడుతున్నారు%కలేశ్వరం కట్టింది మీరే మళ్లీ నిర్మాణం చేపట్టాలని చెప్పేది మీరే..బిజెపి లో విలీనం చేస్తాం అని చెప్పిన మాటపై ఎందుకు స్పందించడం లేదు..సిఎం రమేష్ ని కలిసి సమావేశంలో ఆంతర్యం ఏంటబాలికల హాస్టల్ లలో అన్యాయంగా వెళ్ళాలని చూస్తే బాగోదుగతంలో మీ అయ్యా మాట్లాడిన భాషలపై పునర్ పరిశీలన చేసుకోఆంధ్ర పాలకుల కంటే ఎక్కువ తెలంగాణ ప్రజానీకాన్ని దోచుకున్నది మీరేనిష్పక్షపాత పాలన అందిస్తున్నది మా ప్రభుత్వం..మీ హయాంలో అర్ధరాత్రులు జిఓ తీస్తూ ప్రజలను దోచుకున్నారుహరీష్ రావు నువ్వు మళ్లీ ఏ ఉద్యమం పేరుతో వస్తావ్..మీ గత ఆస్తులు ప్రస్తుత ఆస్తుల విలువ ఎంతపద్ధతి మార్చుకోండి లేదంటే మా కార్యకర్తల సహనాన్ని పరీక్షించకండి..అన్న వెంట ఒక్కరు,చెల్లి వెంట ఒకరు భలే తిరుగుతున్నారు..మీ అసమర్థ పాలన పట్ల100,ఆధారాలను ముందుకు తీసుకు వస్తే ఇంతవరకు సమాధానం లేదుమీ అనాలోచిత నిర్ణయం వలన నా నియోజవర్గంలో ఉన్న 29,11 వ డివిజన్ లు వరంగల్ జిల్లాలో ఉన్నాయి..ఏ మొహం పెట్టుకుని వరంగల్,భూపాలపల్లి లో తిరుగుతున్నాం%నీ పోరాటం ప్రజల కోసం అయితే ప్రజలే నీకు పట్టం కడతారుతెలంగాణకు బి ఆర్ ఎస్ ప్రథమ శత్రువుమైనారిటీ సోదరులారా బిజెపి పార్టీలో విలీనం కాబోతున్న బి ఆర్ ఎస్ పార్టీని నమ్మకండిమీ పాలన అభివృద్ధి,మా పాలన అభివృద్ధి కి నేను ఒక్కడిని చర్చకు సిద్ధం..నిజం నిరూపిస్తే నేను ముక్కు నెలకు రాస్తా..నీకు దమ్ము ధైర్యం ఉంటే చర్చకు రామద్దతుల పేరుతో పదేళ్లు పరిపాలన చేసిన దద్దమ్మలు మీరు..గతంలో 54 ఎకరాలు,20 కోట్ల నిధులను తెచ్చిన ఘనత మాది..చరిత్రలో ఈ అభివృద్ధి ఉండాలని పింక్ బుక్కులో పొందుపరిచిన చరిత్ర మాది.. ప్రజలు ఎన్నికలు వచ్చాయని నేతలు వస్తున్నారు జాగ్రత్త..మీరిచ్చిన ప్రజా ప్రభుత్వం మీకోసం పనిచేస్తుంటే మోకాళ్లలో కట్టే పెట్టే ప్రయత్నం చేస్తున్నది..పనిచేసే వారెవరో పనికిమాలిన వారెవరో గమనించండి..ఇందిరమ్మ ఇళ్ళలో,డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ లో దళారులకు అవకాశం లేకుండా చేస్తున్నాం..పదేళ్లలో అంబేద్కర్ నగర్,జితేందర్ నగర్ వాళ్ళను మోసం చేసిన గత నేతలు..గడిచిన 18 నెలలుగా నిజమైన అర్హులకు న్యాయం చేయాలని ప్రయత్నాలు చేస్తున్నాందొంగలను అడ్డు పెట్టుకుని ప్రజా కార్యక్రమాన్ని తప్పుదోవ పట్టించే యత్నం చేస్తున్నారు.అభివృద్ధి పనులలో ఇళ్లను కోల్పోతున్న వారికి,వరదలలో నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి కూడా డబల్ బెడ్ రూమ్ ఇళ్లు మంజూరు చేస్తున్నాం అన్నారు.. ఈ కార్యక్రమంలో వివిధ డివిజన్ల కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### మహిళలకు స్వయం ఉపాధి కల్పన,

## ఆర్థిక స్వాలంబనే ప్రభుత్వ ధ్యేయం

-మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు

-క్రిస్టియన్ మహిళలకు ఉచితంగా 9 మంది లబ్దిదారులకు

కుట్టు మిషన్ లను పంపిణీ-పీఏసి ఛైర్మన్..ఆరెకపూడి గాంధీ




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): ఇందిరమ్మ మైనారిటీస్ మహిళా శక్తి పథకం, రేవంతన్న భరోసా కార్యక్రమంలో భాగంగా మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ సంస్థ ద్వారా ఉచితంగా 9 మంది క్రిస్టియన్ మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్ లను కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి లతో కలిసి 9 మంది లబ్దిదారులకు అందచేసిన పీఏసి ఛైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఏసి ఛైర్మన్ గాంధీ మాట్లాడుతూ.. ఇందిరమ్మ మైనారిటీస్ మహిళా శక్తి పథకం, రేవంతన్న భరోసా పథకం కింద క్రిస్టియన్ మైనార్టీ మహిళలకు ఉచితంగా 9 మందికి కుట్టు మిషన్లు అందచేయడం చాలా సంతోషకరమైన విషయమని, పేద మహిళల జీవితాలలో వెలుగులు నింపిన రోజు అని, మహిళలు ఆర్థికంగా ఎదగడానికి గొప్ప అవకాశంను ప్రభుత్వం కలిపించింది అని, మహిళలు తమ స్వంత కాళ్ళపై నిలబడి కుటుంబ పోషణకు చేదోడు వాదోడుగా ఉండేందుకు ఎంతగానో ఉపయోగ పడతాయి అని, ఆర్థికంగా ఎదగాలని మనసారా కోరుకుటుంన్నాను అని తెలియచేసారు. సిఎం రేవంత్ రెడ్డి మహిళల పక్షపాతి అని, గొప్ప మనసున్న నేత అని, మహిళల సంక్షేమం కొరకు అనేక పథకాలు ప్రవేశపెట్టింది ఒక తెలంగాణ ప్రభుత్వమే అని, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలతో ప్రతి ఇంట్లో ఆడబిడ్డ పెండ్లికి భరోసా కల్పిస్తున్నారు.మహిళలను అన్ని రంగాల్లో ముందు నిలిచేలా చేయడమే ఈ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో నజియా బేగం, నాయకులు సందీప్ రెడ్డి, నరేందర్ బల్లా, శివ ముదిరాజు, నరేష్, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## అతి తక్కువ సమయంలో యువకుడి హత్య కేసును

## చేదించిన పోలీసులు... సాంకేతిక పరిజ్ఞానంతో

## నిందితులను అదుపులోకి తీసుకొని రిమాండ్ కు

## తరలింపు...విచిత్రమైన హత్య కేసుగా భావించేది.....




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: (లోకల్ గైడ్) అతి తక్కువ సమయంలో యువకుడి హత్య కేసును పోలీసులు ఛేదించారు... సాంకేతిక పరిజ్ఞానంతో పోలీస్ బృందం నిందితులను అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించారు..కానీ విచిత్ర మైన హత్య కేసుగా భావించవచ్చు...పూర్తి సంఘటన వివరాలు ఈ విధంగా ఉన్నాయి... నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం మైలారం గ్రామ శివారులోని అయిలకుంట వద్ద ఈ నెల 25 వ తేదీన గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం గుర్తించిన అతి తక్కువ సమయంలో కేసును ఛేదించారు సిరికొండ పోలీసులు..అదే రోజు సిరికొండ పోలీస్ స్టేషన్ లో అనుమానాస్పదంగా ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై గుర్తు తెలియని ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు ఓ వ్యక్తిని తీసుకు వెళ్తున్నట్టు సీసీ కెమెరాల్లో నమోదైన దృశ్యాలను ఆధారంగా చేసుకోని దర్యాప్తు చేపట్టగా అటవీ ప్రాంతంలో పారేసినట్టు ప్రాథమిక ధ్రువీకరణకు వచ్చి కేసు మిస్టరీని ఛేదించేందుకు పోలీసులు శత విధాలుగా ప్రయత్నాలు చేసారు.. అది అనుమానాస్పద మృతదేహం కాదని పక్కా పథకంతో వైద్యం అందకుండా చేసి చనిపోయిన వ్యక్తిని గుట్టు చప్పుడు కాకుండా అటవీ ప్రాంతంలో పారేసారని ధర్పల్లి సిఐ బిక్షపతి తెలిపారు. ధర్పల్లి సర్కిల్ సిఐ కథనం ప్రకారం కరీంనగర్ జిల్లా మంకమ్మతోటకు చెందిన ఖాజా మోయినుద్దిన్ ఆర్మూర్ లో ఉంటూ సెంట్రింగ్ పనులు చేస్తు కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. ఖాజా మోయినుద్దిన్ తన బావమరిది అయిన లాయిక్ అలియాస్ బబ్లూ వద్ద పనిచేస్తున్నాడు. తరుచు అక్కతో గొడవ పడుతు ఉండటంతో ఖాజా మోయినుద్దిన్ కు అతని బావమరిది బబ్లూ మధ్య గొడవలు జరుగుతున్నాయి. జూలై 23న రామన్నపేట గ్రామంలో సెంట్రింగ్ పనులు చేస్తుండగా ఖాజా మోయినుద్దిన్ పురుగుల మందు తాగాడు. అతనిని ఆసుపత్రికి తీసుకువెళ్తే బతుకుతాడు అతడు చనిపోతే తన అక్క ప్రశాంతంగా ఉంటుందని అతడికి వైద్యం అందకుండా చేసి తన వద్ద పనిచేసే మరో లేబర్ జబ్బార్ తో కలిసి కుట్రకు తెరలేపారు. ఖాజా మోయినుద్దిన్ ను ఆసుపత్రికి తీసుకువెళ్తూన్నట్టుగా బైక్ పై కుర్చుండా బెట్టుకుని మైలారం అటవీ ప్రాంతంలోని అయిల కుంట వద్ద పారేసి వచ్చారు. అక్కడ ఉన్న చెట్ల ఆకులతో కప్పి ఉంచితే ఎవ్వరికి విషయం తెలియకుండా జాగ్రత్త పడ్డారు. కానీ ఈ నెల 24న గ్రామస్థులు గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం గురించి పోలీసులకు సమాచారం అందించారు. అయితే కొందరు ఇద్దరు వ్యక్తులు వ్యక్తిని బైక్ మధ్యలో తీసుకు వెలుతు కనపించారని విచారణలో తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి మైలారం ప్రాంతంలో సిసి కెమెరాలను పరిశీలించి ఇద్దరు వ్యక్తులు బైక్ పపై తీసుకువచ్చిన డెడ్ బాడీని గుర్తించి విచారణ ముమ్మరం చేసినట్టు తెలిపారు. భీంగల్ మండలం ముచ్కూర్ గ్రామంలో బబ్లూతో పాటు జబ్బార్ లను అదుపులోకి తీసుకొని విచారించగా మృతుడికి సకాలంలో వైద్యం అందకుండా, ఆచూకీ కప్పి ఉంచాలన్న ఉద్దేశంతో చేసిన ఈ దారుణానికి బబ్లూ, అబ్దుల్ జబ్బర్ బాధ్యులని తెలియడంతో ఇద్దరినీ అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్టు సిఐ తెలిపారు. హత్య కేసు త్వరిత గతిన చేదించడంలో కృషి చేసిన సిరికొండ ఎస్.ఐ.రామకృష్ణ మరియు సిబ్బందిని అభినంధించారు.

## ఏళ్ళ తరబడి ఉన్న సమస్యకు పరిస్కారం చూపిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### కేశంపేట మండల కేంద్రం లో రూ.25లక్షల వ్యయంతో విద్యుత్ మరమ్మతులు ప్రారంభం

### ప్రారంభోత్సవం లో పాల్గొన్న మాజీ జడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి



కేశంపేట గ్రామంలో(**లోకల్ గైడ్**):గత 50 సంవత్సరాల క్రితం వేసిన విద్యుత్ లైన్లతో తరచూ అంతరాయం ఏర్పడుతోందని కేశంపేట మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి గ్రామస్తులతో కలిసి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దృష్టికి తీసుకెళ్లడంతో, వారు వెంటనే స్పందించి గ్రామంలో శిథిలావస్థకు చేరిన విద్యుత్ స్తంభాలను తొలగించి, నూతన స్తంభాలను ఏర్పాటు చేయడంతో పాటు పాడుబడిన విద్యుత్ వైర్లను మార్చేందుకు, అదేవిధంగా గ్రామం విస్తరించడంతో అక్కడి వరకు విద్యుత్ లైన్లు ఏర్పాటు చేసేందుకు అవసరమైన నిధులను మంజూరు చేయించారు. ఎన్నో ఏళ్ల సమస్యను తీర్చినందుకు గ్రామస్తులు ఎమ్మెల్యే శంకర్ కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.విద్యుత్ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కేశంపేట మాజీ జెడ్పిటిసి శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు గూడ వీరేశం, కేశంపేట్ మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, స్థానిక ఎమ్మార్వో, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు, విద్యుత్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలి. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్). ప్రజావాణి ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమ్మిళిత సమావేశంలో ఆయన మాట్లాడుతూ విపత్తు నిర్వహణకు సంబంధించి ఆయా శాఖలు వారి కార్యాచరణ ప్రణాళికను వారం రోజుల్లోగా సమర్పించాలని ఆదేశించారు. ప్రజావాణి ద్వారా స్వీకరించిన ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలని, ఒకవేళ సమస్య పరిష్కారం కానట్లయితే సంబంధిత ఫిర్యాదు దారుకి తెలియజేయాలని, డివిజన్ ,మండల గ్రామస్థాయిలో సైతం ఇదేవిధంగా సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు.కాగా ఈ సోమవారం 130 ఫిర్యాదులు రాగా, జిల్లా అధికారులకు 61, రెవెన్యూ శాఖకు 69 ఫిర్యాదులు వచ్చాయి. స్పెషల్ కలెక్టర్ సీతారామారావు, జిల్లా పరిశ్రమల మేనేజర్ కోటేశ్వరరావు, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

## చిన్నమాడురు గ్రామంలో ఎంపీటీసీ క్లస్టర్ సమావేశంలో పాల్గొన్న ఝాన్సి రాజేందర్ రెడ్డి.




దేవరుప్పుల (లోకల్ గైడ్)దేవరుప్పుల మండలంలోని చిన్నమాడురు గ్రామంలో నిర్వహించిన ఎంపీటీసీ క్లస్టర్ సమావేశంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ మరియు పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ స్థాయి ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. గ్రామస్థాయి సమస్యలపై చర్చించడంతో పాటు, రాబోయే ఎన్నికల వ్యూహంపై ఈ సమావేశంలో దృష్టి పెట్టారు.ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామస్తులు గతంలో ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ పార్టీ పట్ల విశ్వాసంతో ఉన్నారు. చిన్నమాడూరు, రంభోజిగూడెం గ్రామాల ప్రజలు కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలుస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో ఈ రెండు గ్రామాలలో కాంగ్రెస్ జెండా ఎగరాలే. గతంలో మోసపోయిన ప్రజలు ఈసారి తెలివిగా నిర్ణయం తీసుకోవాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిస్తేనే పేదల భద్రత, రైతులకు న్యాయం, యువతకు ఉపాధి వంటి అంశాలు సాధ్యమవుతాయి. స్థానిక సమస్యలు, సంక్షేమ పథకాలు, యువత భాగస్వామ్యం, మహిళల అభివృద్ధిపై పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలను ఉద్దేశించి పిలుపునిచ్చారు. గ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సమష్టిగా పనిచేయాలన్నారు.సమావేశం ముగింపులో స్థానిక నాయకులు, మహిళా శక్తి, యువజన విభాగాలు ఝాన్సీ రాజేందర్ రెడ్డి కి తమ మద్దతు ప్రకటించారు.

## ప్రజావాణిలో వచ్చిన సమస్యలను -జోనల్ కమిషనర్ హేమంత్ బోర?డే తో చర్చించిన

### -కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి..జగదీశ్వర్ గౌడ్






శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్దే లక్ష్యంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, స్టాండింగ్ కమిటీ సభ్యులు వి జగదీశ్వర్ గౌడ్. శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక నియోజకవర్గ ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను జోనల్ కమిషనర్ హేమంత్ భోర?డేతో కలిసి చర్చించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా డీసీసీ ప్రధాన కార్యదర్శి అభిషేక్ గౌడ్, కిరణ్, ఆర్ సంగమేష్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

## సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాగరాజు ..

### అభివృద్ధి పనుల విషయంలో ఎలాంటి రాజీ పడేది లేదు

### దశల వారీగా కాలనీ, బస్తీ లలో అభివృద్ధి పనులను పూర్తి చేపిస్తా....

### ప్రజలందరూ అభివృద్ధికి, సహకరించాలనీ కోరిన ఎమ్మెల్యే .



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):వర్ధన్నపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లే లక్ష్యంలో భాగంగా నేడు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 56వ డివిజన్ పరిధిలోని పరిమళకాలనీ, సురేంద్రపూరి ప్రాంతాల్లో రూ.1 కోటి 10లక్షలతో సీసీ రోడ్డు, డ్రెయిన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు . ప్రజలకు నాణ్యమైన రహదారి, సౌకర్యాలు కల్పించబోతున్నట్టు తెలిపారు...ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ:ప్రజల నిత్య జీవితానికి అవసరమైన మౌలిక వసతుల కల్పనే మా ప్రధాన ధ్యేయం. ఎం ఇబ్బందులు పడుతున్న ప్రజల కోసం పక్కా సీసీ రోడ్లు, డ్రైన్ నిర్మిస్తున్నాం. అభివృద్ధి పనుల విషయంలో ఎలాంటి రాజీ లేదు. ఇది మా



ప్రామాణికతకు నిదర్శనం అని వివరించారు.ప్రతి డివిజన్‌లో ప్రజలకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపడతాం. ప్రజలతో నేరుగా మాట్లాడి సమస్యలు తెలుసుకుని పరిష్కార మార్గం చూపుతున్నామని అన్నారు...చారిత్రాత్మక వరంగల్ నగరాన్ని తెలంగాణ రెండవ రాజధానిగా చేయాలన్నదే ప్రభుత్వ సంకల్పంతో గౌరవ సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ నగర అభివృద్ధి, వరంగల్ విమానాశ్రయం, మెగా టెక్స్‌టైల్ పార్క్, భద్రకాళి దేవస్థానం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఔటర్ రింగ్ రోడ్డు, రైల్వే అభివృద్ధికి కృషి చేస్తున్నారు. ఈ డివిజన్ కి మామునూర్ ఎయిర్పోర్ట్ తో చాలామందికి అభివృద్ధి జరుగుతుందన్నారు. నేను పుట్టి పెరిగిన ఈ గడ్డకు అభివృద్ధి చేస్తాను అన్నారు. మీకు ఏ సమస్యలు ఉన్నాయని నా వద్దకు వచ్చి పరిష్కరించుకోవాలన్నారు. ప్రతిపక్షాలు చెప్పే అసత్యాలను, అబద్దాలను నమ్మి మోసపోవద్దు కేవలం ఈ 56వ డివిజన్ కు ఇప్పటికే దాదాపు 1 కోటి 60 లక్షల రూపాయలు నిధులు కేటాయించాం అభివృద్ధికి అధికారులకు ప్రజలు అందరు సహకరించాలని కోరారు..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి గౌరవం లేకుండా కేటీఆర్, కౌశిక్ రెడ్డి పిచ్చి కుక్క కరిసినోడు లాగా ఏది పడితే అది మాట్లాడుతున్నారు ప్రజలు బుద్ధి చెప్పినా కూడా ఇంకా సిగ్గు శరం రావడం లేకుండా ఊర్ల మీద పడి తిరుగుతున్నారని అన్నారు. కవిత జాగృతి పేరుతో ప్రజలను మభ్యపెడుతూ రాజకీయ పబ్బం గడుపుతున్నారని అన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మళ్ళీ మీకు కర్రు కాల్చి వాత పెట్టడం తధ్యం అన్నారు. టిఆర్ఎస్, బిజెపి పార్టీలు ఒకటే అని ప్రజలందరికీ తెలుసున్నారు..ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ సిరంగీ సునిల్, డివిజన్ అధ్యక్షుడు కొంక హరిబాబు, మహిళ అధ్యక్షురాలు శ్రీమతి శనిగరపు అనిత, తో పాటు డివిజన్ నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు..

## విద్యార్థుల చావులన్ని ప్రభుత్వ హత్యలే ఎస్ఎఫ్ఐ షాద్ నగర్ డివిజన్ కార్యదర్శి వడ్ల శ్రీకాంత్

### విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎస్ఎఫ్ఐ నాయకులు



( లోకల్ గైడ్ షాద్ నగర్ )ఎస్ఎఫ్ఐ షాద్ నగర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక కుంటబడి స్కూల్ ని సందర్శించారు. అక్కడ విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎస్ఎఫ్ఐ నాయకులు. ఈ మధ్యకాలంలో వరుస ఫుడ్



పాయిజన్లు జరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు అన్నారు. అలాగే ఫుడ్ పాయిజన్ ద్వారా చనిపోతున్న విద్యార్థులందరికీ ప్రభుత్వం న్యాయం చేయాలని వారు కోరారు. తెలంగాణలో ఇటీవలి ఫుడ్ పాయిజనింగ్ ఘటనలు ప్రజలలో ఆందోళన కలిగించాయి. ప్రభుత్వం యొక్క నిర్లక్ష్యం మరియు ఆహార భద్రతా ప్రమాణాలను సరిగా అమలు చేయకపోవడం ఈ సమస్యకు ప్రధాన కారణాలు ఫుడ్ పాయిజనింగ్ సమస్యలపై ప్రభుత్వ వైఫల్యాలను విశ్లేషిస్తూ, వాటిని నివారించడానికి అవసరమైన చర్యలను తీసుకోవాలి. తెలంగాణలో, గురుకుల పాఠశాలల్లో ఫుడ్ పాయిజనింగ్ ఘటనలు తరచూ నమోదవుతున్నాయి. నిర్మల్ జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో 10 మంది విద్యార్థినులు కలుషిత ఆహారం కారణంగా అస్వస్థతకు గురయ్యారు. అసమర్థంగా వండిన ఆహారం, సరైన అవగాహన లేని సిబ్బంది ఈ ఘటనలకు కారణమని తెలుస్తోంది. అదేవిధంగా, నాగర్‌కర్నూల్‌లో జరిగిన ఒక ఘటనలో 150 మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థతతో ఆసుపత్రిలో చేరారు, కానీ ప్రభుత్వం నుండి ఎటువంటి స్పందన లేకపోవడం సిగ్గుచేటు.. విద్యార్థులు వరుస పాయిజన్లతో చనిపోతా ఉంటే ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదో వివరణ ఇవ్వాలి అలాగే విద్యాశాఖకు ఒక మంత్రిని కేటాయించి గురుకులాలలో పర్యటించి విద్యార్థుల సమస్యలు తెలుసుకోవాలి అక్కడున్నటువంటి సిబ్బందిపై తగిన చర్యలు తీసుకోవాలి అని ఎస్ఎఫ్ఐ గా డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ షాద్ నగర్ టౌన్ ఉపాధ్యక్షులు ఆదిల్ మరియు ఎస్ఎఫ్ఐ నాయకులు ఖయ్యూం, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు..

## విజయవంతంగా విశ్వబ్రాహ్మణ చైతన్య యాత్ర -అభినందనలు తెలియజేసిన..కంజర్ల కృష్ణమూర్తి చారి




పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో విశ్వ బ్రాహ్మణ చైతన్య యాత్ర పేరుతో హైదరాబాద్ ట్యాంక్ బండ్ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహం దగ్గర నుండి శ్రీ మద్విరాట్ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం, కందిమల్లాయ పల్లె, ఆంధ్ర ప్రదేశ్ వరకు 450 కిలోమీటర్లు పాదయాత్ర విజయవంతంగా జరిగింది. ఈ పాదయాత్ర ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జగన్మాత శ్రీ ఈశ్వరీ దేవి మఠాధిపతులు శ్రీశ్రీశ్రీ వీర శివకుమార స్వాముల వారు, తెలంగాణ రాష్ట్ర మాజీ స్పీకర్ మధుసూదనా చారి, హైదరాబాద్ ఏసిపి కె కిరణ్ కుమార్, బాపట్ల జిల్లా బిజెపి అధ్యక్షులు కొండముది బంగారు బాబు, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం పఠాన్ చేరు నియోజకవర్గ అధ్యక్షులు కంజర్ల కృష్ణమూర్తి చారి, అఖిలభారత విశ్వకర్మ మహాసభ అధ్యక్షులు కౌలె జగన్నాథం, మధుచారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి చారి మాట్లాడుతూ..విశ్వకర్మలు అందరం ఐకమత్యంగా ఉండాలని, మన ఐక్యతే మనకు బలమని, విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ అధ్యక్షుడు పుష్పగిరిని, పాదయాత్ర చేసిన వారినీ ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని కోరారు. బృందానికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ ను గ్రీన్ సిటీగా తీర్చిదిద్దుదాం.. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ...



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: (లోకల్ గైడ్ నిజామాబాద్ ను గ్రీన్ సిటీగా తీర్చిదిద్దుదామని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ పిలుపునిచ్చారు. వన మహోత్సవంలో భాగంగా సోమవారం నగరంలోని మారుతీనగర్ లో ఆయన స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ పచ్చదనాన్ని పెంపొందిస్తూ పర్యావరణాన్ని పరిరక్షించేందుకు వీలుగా ప్రభుత్వం వన మహోత్సవం ద్వారా పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహిస్తోందని అన్నారు. కుల, మతాలకు అతీతంగా అన్ని వర్గాల వారు ఈ బృహత్తర కార్యంలో భాగస్వాములై వన మహోత్సవంను విజయవంతం చేయాలని సూచించారు. మొక్కలు నాటడం వల్ల ప్రాణికోటికి స్వచ్ఛమైన గాలి లభించడంతో పాటు భవిష్యత్ తరాలు ఆరోగ్యకరమైన జీవనాలు వెళ్ళదీసేందుకు మొక్కలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. నిజామాబాద్ జిల్లాలో ఈ ఏడాది 51లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నందున, పూర్తి స్థాయి లక్ష్య సాధనకు సమిష్టిగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఇళ్ల వద్ద మొక్కలు నాటే వారికి కూడా ప్రభుత్వం తరపున ఉచితంగా మొక్కలు అందించడం జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర సహకార సంఘాల యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, నుడా ఛైర్మన్ కేశ వేణు, ఇంచార్జి డీఎఫ్ఓ నిఖిత, అదనపు కలెక్టర్ అంకిత్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, నిజామాబాద్ డివిజనల్ ఫారెస్ట్ అధికారి సుధాకర్, వివిధ శాఖల అధికారులు, ఆయా పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు.

## ముగ్గురు నకిలీ వైద్యులపై ఎన్.ఎం.సి, టి.ఎస్.ఎం.పి.ఆర్ చట్ట ప్రకారం కేసులు నమోదు.



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):హనుమకొండ జిల్లాభీమారం ప్రాంతం ఇందిరా గాంధీ విగ్రహం దగ్గర సిరి ఫస్ట్ ఎయిడ్ క్లినిక్ నిర్వాహకుడు బి.కృష్ణ ప్రసాద్ (ల్యాబ్ టెక్నీషియన్ ), భీమారంలో శ్రీ బాలాజీ క్లినిక్ నిర్వాహకుడు ఆర్. శ్రీకాంత్ (ల్యాబ్ టెక్నీషియన్ ), జవహర్ నగర్ ప్రాంతంలో మై హెల్త్ హాస్పిటల్ నిర్వాహకుడు కె. శరత్ కుమార్ (బి ఫార్మసీ, గవర్నమెంట్ ఉద్యోగి )లపై తెలంగాణ మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రార్ డాక్టర్ డి. లాలయ్య కుమార్,చైర్మన్ డాక్టర్ కె.మహేష్ కుమార్ ల ఫిర్యాదు మేరకు ఎన్ ఎం సి చట్టం 34,54, టి ఎస్ ఎం పి ఆర్ చట్టం 22, బి ఎన్ ఎస్ 318,319 ప్రకారం కేయూ పోలీసు స్టేషన్లో కేసు ఎఫ్.ఐ.ఆర్ (420/2025,421/2025 422/2025) నమోదు చేశారు.తెలంగాణ మెడికల్ కౌన్సిల్లో రిజిస్ట్రేషన్ లేని వ్యక్తులు ఎవరు కూడా అల్లోపతి,మోడర్న్ మెడిసిన్ వైద్య సేవలు అంధించరాదని ప్రథమ చికిత్స కేంద్రం ముసుగులో అశాస్త్రియ పద్ధతులలో ఇష్టంవచ్చిన ఆంటీబయోటిక్, స్టెరాయిడ్,నొప్పి ఇంజెక్షన్స్ వేయడం,ల్యాబ్ టెస్ట్ లు నిర్వహించడం,సెలైన్లు పెట్టడం,హాస్పిటల్ వలె బెడ్స్ ఏర్పాటు చేసి ప్రజలను మోసం చేసి,ప్రజారోగ్యం దెబ్బతీసే వారిపై చట్ట పరమైన చర్యలు తీస్కుంటామని వీరికి ఒక సంవత్సరం జైలు శిక్ష, 5 లక్షల వరకు జరిమానా విధిస్తారని,రెండవ సారి కేసు నమోదు అయితే 3 సంవత్సరాలు జైలు శిక్ష వేస్తారని టీజీఎంసీ పబ్లిక్ రిలేషన్ కమిటీ చైర్మన్ డాక్టర్ వి.నరేష్ కుమార్ తెలియ జేశారు.సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని,నకిలీ వైద్యుల వద్దకు వెళ్లి ఆరోగ్యం పాడు చేసుకోవద్దని,నకిలీ వైద్యుల పైన సమాచారం 91543 82727 నెంబర్ కి వాట్సాప్ ద్వారా ఇవ్వాలని తెలియ జేశారు.

## ప్రజావాణిలో 50 దరఖాస్తులను స్వీకరించిన నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ దేవ సహాయం,



నాగర్ కర్నూల్ జిల్లా **(లోకల్ గైడ్):**ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని నాగర్ కర్నూల్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దేవ సహాయం అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ దేవ సహాయం ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలు తెలుపుతూ ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలన్నారు. నేటి ప్రజావాణికి 50 దరఖాస్తులు వచ్చాయని, వచ్చిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులకు పరిష్కారానికి పంపనున్నట్లు ఆయన తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, కలెక్టరేట్ విభాగాల సూపరిండెంట్లు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

## అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లు భవిష్యత్‌కు మార్గదర్శకం - జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ.



గద్వాల, లోకల్ గైడ్ :ఐటీఐలను టెక్నాలజీ హబ్లుగా మార్చి, యువతకు నైపుణ్య శిక్షణను అందిస్తున్న అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లు భవిష్యత్‌కు మార్గదర్శకంగా నిలుస్తున్నాయని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ తెలిపారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని తమ ఛాంబర్ నందు అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఐటీఐలు ఆధునిక టెక్నాలజీ కేంద్రాలుగా మారుస్తోందని తెలిపారు. టాటా టెక్నాలజీస్ సహకారం మరియు ప్రముఖ ఇండస్ట్రీల భాగస్వామ్యంతో ఏర్పాటు చేసిన అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లు యువతకు నైపుణ్యాన్ని నాణ్యతతో కలిపి అందిస్తున్నాయని తెలిపారు. సాధారణ ఐటీఐలతో పోలిస్తే, ఇవి పూర్తిగా ఆధునిక మౌలిక వసతులతో, ప్రపంచ స్థాయి ల్యాబ్‌లు మరియు ఇండస్ట్రీ 4.0 మెషినరీతో రూపొందించ బడ్డాయని తెలిపారు. అత్యాధునిక యంత్రాలపై రియల్ టైం ప్రాక్టికల్ ట్రైనింగ్ లభిస్తోందని తెలిపారు. నిపుణులైన ట్రైనర్ల పర్యవేక్షణలో శిక్షణ జరుగుతుందని అన్నారు. విద్యార్థులు విద్యను పూర్తిచేసిన వెంటనే టాప్ కంపెనీల్లో ప్లేస్‌మెంట్ సపోర్ట్ లభిస్తోందని, ఉద్యోగ అవకాశాలు మాత్రమే కాకుండా,సొంతంగా వ్యాపారాన్ని ప్రారంభించగలగే విధంగా కోర్సులు రూపొందించబడ్డాయని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 65 ఏటీసీ కేంద్రాలు పనిచేస్తున్నాయని, వీటిలో మొత్తం 11,132 సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.వచ్చే విద్యా సంవత్సరానికి మరో 46 కేంద్రాలు ప్రారంభించ బోతున్నారాని తెలిపారు. మొత్తం 111 యాక్ట్ ఏర్పాటుకు ప్రభుత్వం రూ.5వేల కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు. అయితే సీట్లు పరిమితంగా ఉన్నందున, ఎంపికలు స్టేజ్ వారీగా జరుగుతున్నాయి. సీట్లు పరిమితంగా ఉండటంతో అడ్మిషన్లు వేగంగా జరుగుతున్నాయి, కాబట్టి ఆసక్తి గలవారు వెబ్సైట్ కు దరఖాస్తు చేసుకోవాలని, మరిన్ని వివరాలు కోసం 080 6943 4343 సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ లేబర్ కమిషనర్ మహేష్ కుమార్, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి ప్రియాంక, ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపల్ కలీం తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ధైర్యమే కాపడుతుంది
## మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి
## జీ తెలుగు న్యూస్ జర్నలిస్టు ఖాజా పాషా (లడ్డు)ను పరామర్శ



( లోకల్ గైడ్ షాద్ నగర్ ) మనిషి మానసికంగా ధైర్యంతో ఉండాలి కొన్ని సందర్భలలో ధైర్యమే మనల్ని కాపడుతుందని అని మహబూబ్నగర్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు.ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన షాద్ నగర్ జీ తెలుగు న్యూస్ రిపోర్టర్ ఖాజా పాషా (లడ్డు)ను పరామర్శించారు. సోమవారం శ్రీనగర్ కాలనీలోని



జర్నలిస్ట్ స్వగృహానికి వెళ్లి పరామర్శించి ప్రమాదం సంఘటనపై వివరాలు అడిగి తెలుసుకుని కుటుంబ సభ్యులతో మాట్లాడారు.వాహనాలు నడిపే సమయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని,రోడ్డు సేఫ్టీ నిబంధనలు పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ యుగంధర్,మాదేవ్ పూర్ రవీందర్ రెడ్డి మీడియా మిత్రులు సాక్షి టీవీ జాకీర్ హుస్సేన్, వి6 రాజేష్, ప్రైమ్ 9 ఆంజనేయులు గౌడ్, నరసింహారెడ్డి, దిశ రమేష్.బీఆర్ఎస్ యువ నాయకులు దినేష్ సాగర్,శివ చారి, కాట సుధీర్, గుట్ట రాజు,బాదేపల్లి గోపాల్ గౌడ్, రవీందర్ రెడ్డి,అన్వారీ రాజు,తుప్పర రవీందర్,లింగారెడ్డిగూడ వీరేష్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## మాజీ కేంద్రం మంత్రి సూదిని జైపాల్ రెడ్డికి
## ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



లోకల్ గైడ్ న్యూస్ జులై 29 (కల్వకుర్తి) వెల్దండ మండలం హైదరాబాదు శ్రీశైలం నేషనల్ హైవే కొట్ర జంక్షన్ దగ్గరలో ఏర్పాటు చేసిన శ్రీ కీర్తి శేషులు సూదిని జైపాల్ రెడ్డి కాంస్య విగ్రహానికి కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూరాజకీయాల్లో విలువలకు నిలువెత్తు శిఖరం,ఉత్తమ పార్లమెంటేరియన్, తెలంగాణ రాజనీతిజ్ఞుడు స్వర్గీయ సూదిని జైపాల్ రెడ్డి గారి 6వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘనంగా నివాళులర్పించారు. కల్వకుర్తి నియోజకవర్గం ముద్దు బిడ్డ స్వర్గీయ శ్రీ సూదిని జైపాల్ రెడ్డి గారు.కల్వకుర్తి శాసనసభ నియోజకవర్గం నుండి 1969, 1984 మధ్య నాలుగు సార్లు ఆంధ్ర ప్రదేశ్ శాసన సభకు ఎన్నికయ్యాడు. ముందుగా కాంగ్రెసు పార్టీ సభ్యునిగా ఉన్నా, అత్యవసర పరిస్థితిని వ్యతిరేకిస్తూ 1977లో జనతా పార్టీలో చేరాడు, ఆ పార్టీలో 1985 నుండి 1988 వరకు జనరల్ సెక్రటరీగా వ్యవహరించాడు. ఆయన భారత పార్లమెంటుకు మొదటిసారిగా 1984లో మహబూబ్‌నగర్ లోకసభ నియోజకవర్గం నుండి ఎన్నికయ్యాడు. తరువాత భారత పార్లమెంటుకు మిర్యాలగూడ లోకసభ నియోజకవర్గం నుండి భారత జాతీయ కాంగ్రెసు అభ్యర్థిగా 1999, 2004లలో రెండు సార్లు ఎన్నికయ్యాడు. రాజ్యసభ సభ్యునిగా 1990, 1996 లలో రెండు సార్లు ఎన్నుకోబడ్డాడు. రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడిగా 1991, 1992 లో ఉన్నాడు. రెండు సార్లు సమాచార, ప్రసార శాఖా మంత్రిగా పనిచేశాడు. జైపాల్ రెడ్డి చట్ట సభలలో చేసిన డిబేట్లు అత్యంత కీలకమైనవిగా ఉంటాయి. ఇతను అత్యుత్తమ పార్లమెంటేరియన్ గా 1998లో ఎన్నుకోబడ్డాడు. స్వర్గీయ శ్రీ సూదిని జైపాల్ రెడ్డి గారి 6వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు.

# ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నాం

### రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది
### ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ వెల్లడి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: (లోకల్ గైడ్) ప్రజలకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం తూ.చ తప్పకుండా అమలు చేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ అన్నారు. నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం పరిధిలోని లబ్ధిదారులకు మంజూరైన కొత్త రేషన్ కార్డులను సోమవారం జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ




ఆడిటోరియంలో పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, అదనపు కలెక్టర్ అంకిత్ లబ్దిదారులకు కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ, గడిచిన 13 సంవత్సరాల తరువాత ప్రజల కొత్త రేషన్ కార్డుల కలను రాష్ట్ర ప్రభుత్వం సాకారం చేసిందని అన్నారు. గత ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా అందించలేదని ఆక్షేపించారు. ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ, తమ ప్రభుత్వం పెద్ద ఎత్తున కార్డులు అందిస్తోందని గుర్తు చేశారు. ఇది నిరంతర ప్రక్రియ అని స్పష్టం చేశారు. ఇంకనూ అర్హులైన వారు మిగిలి ఉంటే, దరఖాస్తులు చేసుకోవాలని, కార్డులు రాని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచించారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు మంజూరు చేస్తామని భరోసా కల్పించారు. ఒక్క నిజామాబాద్ జిల్లాలోనే 11,852 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశామని, మరో 84,232 మంది సభ్యుల పేర్లను కొత్తగా రేషన్ కార్డుల జాబితాలో చేర్చడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలోని నార్త్, సౌత్ మండలాల పరిధిలోని 3174 కుటుంబాలకు కొత్త కార్డులు, 16,687 మంది సభ్యుల పేర్లను కొత్తగా నమోదు చేయడం జరిగిందని వివరించారు. గత ప్రభుత్వ అసంబద్ధ పాలనా విధానాల వల్ల రూ.7.80 లక్షల కోట్ల అప్పుల భారం ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రాధాన్యతాక్రమంలో అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్న బియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు, రైతులకు 22వేల కోట్ల రూపాయల రుణ మాఫీ, 9వేల కోట్ల రైతుబంధు నిధులు ఖాతాలలో జమ, రూ. 500 లకే వంట గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాల అమలు తమ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం అని స్పష్టం చేశారు. సన్న బియ్యం పంపిణీ బీజేపీ పాలిత రాష్ట్రాలు సహా దేశంలోనే మరెక్కడా లేదని, కేవలం తెలంగాణలో అమలవుతోందని అన్నారు. పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రతి నియోజకవర్గంలో 3500 ఇళ్లు మంజూరు చేశామని, ఒక్కో లబ్ధిదారుకు రూ. 5 లక్షలు అందిస్తున్నామని తెలిపారు. ఈ నిధులను తిరిగి చెల్లించాల్సిన అవసరం లేదని, ఇందిరమ్మ ఇళ్ల మంజూరీ కోసం ఎవరికీ ఒక్క రూపాయి కూడా ఇవ్వవద్దని సూచించారు. ఎవరైనా లబ్ధిదారుల నుండి డబ్బులు డిమాండ్ చేస్తే నేరుగా తనకు ఫిర్యాదు చేయాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని షబ్బీర్ అలీ హెచ్చరించారు. అదనపు కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, పూర్తి పారదర్శకంగా రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. అర్హులైన వారికి మాత్రమే కార్డులు మంజూరు అయ్యేలా పకడ్బందీ పరిశీలన జరుపుతున్నామని అన్నారు. ఇంకనూ దరఖాస్తుల వెరిఫికేషన్



జరుగుతోందని, అర్హత కలిగిన కుటుంబాలకు కార్డులు మంజూరు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర సహకార సంఘాల యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, నుడా చైర్మన్ కేశ వేణు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, డీఎస్ఓ అరవింద్ రెడ్డి, సౌత్, నార్త్ తహసీల్దార్లు బాలరాజు, విజయ్ కాంత్, వివిధ శాఖల అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పెగడపల్లి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నాగరాజు



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):పట్టణ,గ్రామీణ ప్రజలకు ప్రాథమిక చికిత్స అందుబాటులో ఉండాలనే ఉద్దేశ్యంతో నేడు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 1వ డివిజన్ పరిధిలోని పెగడపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాన్ని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూప్రాథమిక ఆరోగ్య కేంద్రం అనేది భారతదేశంలో ప్రభుత్వ రంగంలో ఉన్న గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లోని వైద్య సేవలను ప్రజలకు అందిస్తుందన్నారు.ప్రైమరీ హెల్త్ సెంటర్లు ప్రజారోగ్య సంరక్షణను అందించడం, వ్యాధులను నివారించడం చికిత్స చేయడం,ఆరోగ్య విద్య సేవలు అందించడం. సాధారణ వైద్య



పరీక్షలు, వ్యాధి నిర్ధారణ,ప్రాథమిక చికిత్స,వ్యాక్సిన్లు,గర్భిణీ స్త్రీలకు సంరక్షణ,పిల్లల సంరక్షణ,ఇతర ఆరోగ్య సంబంధిత సేవలను అందిస్తాయి.పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలో ముఖ్యమైన భాగం,ఇవి ప్రజలకు దగ్గరగా వైద్య సేవలను అందిస్తాయన్నారు. ఇది ప్రజలకు సాధారణ ఆరోగ్య సంరక్షణను అందించే వైద్య సేవల సమితి.ఇందులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,క్లినిక్‌లు ఇతర ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలు ఉంటాయి.ఇది ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ప్రజలకు అవసరమైన అన్ని సేవలను అందించే ఒక సమగ్ర విధానం.ఇందులో ఆరోగ్య ప్రమోషన్,వ్యాధి నివారణ,చికిత్స, పునరావాసం,ఉపశమన సంరక్షణ ఉంటాయి.ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ,ప్రాథమిక సంరక్షణ సేవలను కలిగి ఉంటుంది. ప్రైమరీ హెల్త్ సెంటర్లు ప్రాథమిక సంరక్షణ సేవలను అందించడం ద్వారా ప్రాథమిక ఆరోగ్య సంరక్షణను అమలు చేస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా డీ.ఎం.హెచ్.ఓ.అప్పయ్య,1 వ డివిజన్ కార్పొరేటర్ వరుణగంటి అరుణకుమారి, పెగడపల్లి పాక్స్ చైర్మన్ చల్లా గోపాల్ రెడ్డి,డివిజన్ కాంగ్రెస్ నాయకులు రైతు రాజు, దేవరకొండ అనిల్ కుమార్, న్యాదరబోయిన రవి యాదవ్,డివిజన్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్గత మురుగు నీటి పైప్ లైన్ల పనులకు శంకుస్థాపన
## పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్



కొత్తూరు.**(లోకల్ గైడ్):**కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు బ్యాగరి యాదయ్య ఇంటి నుండి పెంజర్ల రోడ్డు వరకు రెండు అంతర్గత మురుగు నీటి పైప్ లైన్ల పనులను కొత్తూరు మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ సోమవారం నాడు శంకుస్థాపన చేశారు.ఇట్టి పైపు లైన్లకు సుమారు 12లక్షల రూపాయలు మునిసిపల్ సాధారణ నిధుల నుండి ఖర్చు చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ ఎన్ బాలాజీ,మునిసిపల్ వైస్ చైర్మన్ డోలి రవీందర్,కౌన్సిలర్లు పి సోమ్లా నాయక్,పీర్లగూడెం మాధవి గోపాల్ గౌడ్,మాదారం నర్సింహా గౌడ్,జె అనిత శ్రీనివాస్ గౌడ్,కె జయమ్మ జనార్దన్,బ్యాగరి ప్రసన్నలత యాదయ్య,కోస్గి శ్రీనివాస్,సి చంద్రకళ రాజేందర్ గౌడ్, నాయకులు కడెంపల్లి శ్రీనివాస్,మాదారం కృష్ణ, జంగగళ్ల కృష్ణయ్య,కర్రోళ్ల లక్ష్మయ్య,రాఘవేందర్,జె యాదయ్య,మునిసిపల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## పత్తి విత్తన రైతులకు బకాయిలు వెంటనే చెల్లించాలి
## - సీడ్ కంపనీల ప్రతినిధులకు మంత్రి తుమ్మల ఆదేశం.

- రైతుల సమస్యను తుమ్మల దృష్టికి తీసుకెళ్లిన మంత్రి జూపల్లి, గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి.



గద్వాల, లోకల్ గైడ్:జిల్లా సీడ్ పత్తి సాగు చేసిన రైతులకు పెండింగ్ బిల్లులను నెలలోగా చెల్లించాలని సీడ్ కంపెనీలను రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. గద్వాల జిల్లా రైతులు సుమారు 50 వేల ఎకరాల్లో పత్తి విత్తనాలను సాగు చేశారని, నెలల గడిచినా ఇప్పటి వరకు వారికి సంబంధిత కంపెనీలు డబ్బు చెల్లింపులు చేయలేదని మంత్రి జూపల్లి కృష్ణారావు, స్థానిక ఎంఎల్ఏ కృష్ణామోహన్‌రెడ్డితో కలిసి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లారు. ఇదే అంశంపై మంత్రి జూపల్లి కృష్ణారావు, గద్వాల ఎంఎల్ఏ కృష్ణామోహన్‌రెడ్డి, రాష్ట్ర విత్తన అభివృద్ధి స్థంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ సంచాలకులు డాక్టర్ గోపి, సీడ్ కంపనీల ప్రతినిధులతో సచివాలయంలో మంత్రి తుమ్మల డా.బీ.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ, గద్వాల జిల్లా రైతాంగం పత్తి విత్తనాల ఉత్పత్తిలో దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందని, దేశానికి తలమానికమని అన్నారు. విత్తన ఉత్పత్తి చేసి కంపెనీలకు అందిస్తే ఆయా కంపెనీలు రైతులకు ఇప్పటి వరకు డబ్బులు చెల్లించకపోవడం విచారకరమని అన్నారు. ఇప్పటికైనా ఆయా కంపెనీలు తక్షణమే స్పందించి నెల రోజుల్లోగా బకాయిలను రైతులకు వెంటనే చెల్లించాలని సీడ్ కంపెనీల ప్రతినిధులను ఆదేశించారు. అన్ని కంపెనీలు కలిపి సుమారు రూ.700 కోట్లు రైతులకు బకాయిలు ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు.రైతులు, వారిపై ఆధారపడిన రైతుకూలీలు ఆర్థిక సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని, వారికి చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుభరోసా లాంటి కార్యక్రమాలతో రాష్ట్ర రైతాంగానికి వెన్నుదన్నుగా నిలిచిందన్నారు. వేల కోట్ల రూపాయలు రైతులకు ఇచ్చి ఆర్థికంగా ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. రైతుల లాభం, సౌకర్యం, వారి సంక్షేమమే మా ప్రాధాన్యమని మంత్రి అన్నారు.

## పాత ప్రభుత్వ హాస్పిటల్ ను ఆకస్మికంగా తనిఖీ
## వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ జిల్లా, లోకల్ గైడ్: ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మరమ్మతుపనులను త్వరితగతిన పూర్తి చేయాలనిజిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వైద్య అధికారులకు సూచించారు. సోమవారం సాయంత్రం పట్టణ కేంద్రంలోని పాత ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి లో ఉన్న వార్డ్స్ ను , వాష్ రూమ్ లు అన్నింటిని పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆసుపత్రి అవసరమైన విభాగాలను అన్నింటిని ఏర్పాటు చేసుకొని ప్రజలకు వైద్య సేవలను అందించే విధంగా ఆసుపత్రిని తీర్చిదిద్దుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారుల కు సూచించారు. ఆసుపత్రి బిల్డింగ్ కు వేస్తున్న పెయింటింగ్ ను పూర్తి చేసి ఆసుపత్రిలో మైనర్ మరమ్మత్తు పనులు పూర్తి చేసి అందుబాటులో కి తీసుకు రావాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఇఇ ఉమేష్, ఆసుపత్రి సూపరింటెండెంట్ రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# డి-37 కాల్వకు నీటి విడుదల.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్).రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి



వంగూరి లక్ష్మయ్య అన్నారు.సోమవారం నల్లగొండ మండలం గుండ్లపల్లి గ్రామంలో ఎస్ ఎల్ బి సి కాలువ నుంచి డి-37 కాల్వకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఇప్పటికే నాట్లు వేశారని వారి అవసరాలను దృష్టిలో ఉంచుకొని డి.37 కాలువకు నీటిని విడుదల చేయడం జరిగిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని పేర్కొన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహకారంతో నల్గొండ నియోజకవర్గం అభివృద్ధిలో అన్ని రంగాలలో ముందుకు పోతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ అధికారులు, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ జూలకంటి వెంక రెడ్డి, గుండ్లపల్లి మాజీ సర్పంచ్ పనస శంకర్, వజ్జ సత్యనారాయణ సత్యనారాయణ ,వడ్డాల జానయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# చిన్ని నాటిక గొప్ప సందేశం

ఆద్యంతం ప్రేక్షకులను

అలరించినలిమాకూ స్వాతంత్ర్యం కావాలి నాటిక ప్రదర్శన



( లోకల్ గైడ్ షాద్ నగర్ )ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం కర్నూలులోని టీ.జీ.వీ.కళాక్షేత్రం లో లలిత కళా సమితి ఆధ్వర్యంలో జరిగిన నాటకోత్సవాలలో భాగంగా టీ.వీ.రంగయ్య రచన ,దర్శకత్వం లో సంస్కార భారతి షాద్ నగర్ చిన్నారులు ప్రదర్శించిన . మాకు స్వాతంత్ర్యం కావాలిలిలి అనే సాంఘిక నాటిక ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నది. అత్త ఒకింటి కోడలే అని మరచి కట్న కానుకలు కొరకు కోడళ్లను వేధించే అత్తకు



ఏ విధంగా కనువిప్పు కలుగుతుందో తెలియజేసే చిన్ని నాటికను చిన్నారులు ఎంతో చక్కగా ప్రదర్శించారు.తమ అభినయంతో అందరిని మంత్రముగ్ధుల్ని చేశారు.చిన్నారుల అభినయానికి ప్రేక్షకులు ప్రశంసలు జల్లు కురిపించారు.నిర్వాహకులు,టీ.జీ.వీ కళాక్షేత్రం సంస్థ అధ్యక్షులు కళారత్న ,కళాశ్రీ పత్తి ఓబులయ్య మాట్లాడుతూ చిన్నారులకు చదువు తోపాటు మన కళలు, సంస్కృతిని ,నైతిక విలువలను పరిచయం చేయడానికి టీ.వీ.రంగయ్య గత కొన్ని సంవత్సరాలుగా కృషి చేస్తున్నారని వారిని, చిన్నారులను ప్రోత్సహించడానికి కర్నూలు టౌన్ లో వారి నాటిక ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగింది.అని తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు చిన్నారులకు అభిరుచి ఉన్న కళలలో పాల్గొనేలా చేయాలని అప్పుడే వారు ఉత్తమ పౌరులుగా రూపొందుతారని కోరారు. ఈ సందర్భంగా టీ.వీ.రంగయ్య దంపతులకు ఆత్మీయ సత్కారాన్ని అందించి చిన్నారులకు ఆశీస్సులు అందించారు. కార్యక్రమంలో టీ.జీ.వీ.కళా క్షేత్రం అధ్యక్షులు కళారత్న శ్రీ పత్తి ఓబులయ్యతో పాటు ప్రముఖ కళాకారులు శ్రీనివాస రెడ్డి రాజారత్నం మహమ్మదు శ్రీబాబుమియా వీ. రాము బాషా పలువురు పుర ప్రముఖులు పాల్గొన్నారు.నాటికలో చిరంజీవి పద్మారం వైష్ణవి అత్తగా అద్భుతంగా నటించగా చిరంజీవులు సి.యశ్విత,సి. యోషిత. సి.వైష్ణవి కే .వేదశ్రీ, ఆర్ .సింధుప్రియ, పి.స్రవంతి , ఎన్.బిందు లు తమ పాత్రల్ని చక్కగా పోషించగా సంస్కార భారతి ప్రధాన కార్యదర్శి శివ మాస్టర్ సభ్యులు విజయలక్ష్మి ల సహకారాన్ని అందించారు.నాటిక బృందానికి సంస్కార భారతి షాద్ నగర్ గౌరవాధ్యక్షులు డా. కే.రంగనాథం అధ్యక్షులు సింగారం శ్రీనివాస్ ఉపాధ్యక్షులు వడ్ల రమేష్ బెజుగం రమేష్ మళ్ళీ కారుజన గౌడ స్వాతి రెడ్డి అభినందనలు తెలియజేశారు.

## పేదింటి ఇల్లు కల నెరవేర్చిన ప్రభుత్వం

## మొదటి విడత లక్ష రూపాయలు విడుదల

## ఆనందం వ్యక్తం చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారు లు..





లోకల్ గైడ్ న్యూస్ కొత్తూరు:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం గూడురుగ్రామానికి చెందిన చాకలి రామచందర్. బంటారం సముద్ర, పెండ్లిమడుగు మమత, లబ్ధిదారులకు మొదటి విడత లక్ష రూపాయలను నేరుగా లబ్ధిదారుల బ్యాంకు అకౌంట్ లోకి విడుదల చేసిన ప్రజా ప్రభుత్వం. లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ప్రజా నాయకుడు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపిన ఇందిరా మహిళ లబ్ధిదారులు

# బీఆర్ఎస్ కార్యకర్తకి అంజన్న పరామర్శ



( లోకల్ గైడ్ షాద్ నగర్ )ఇటీవల అనారోగ్యం చెందిన ఫరూఖ్ నగర్ మండలం కందివనం గ్రామ బీఆర్ఎస్ కార్యకర్త పి. మల్లేష్ ని వారి స్వగృహానికి మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ గారు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానసికంగా ధైర్యంగా ఉండాలని, పౌష్టికాహారం తీసుకుంటూ వ్యాయామం చేయాలని సూచించారు. ఇలాంటి ఇబ్బంది ఉన్న తన సహకారం ఉంటుందని తెలియజేశారు.

# పూర్తిస్థాయిలో కానరాని అధికారులు.

## - కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్.




లోకల్ గైడ్/తాండూర్: పెద్దెముల్ మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి మండల అధికారులు పూర్తిస్థాయిలో హాజరు కాకపోవడంతో,మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతివారం పూర్తిస్థాయిలో అధికారులు అందుబాటులో లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు మండల ప్రజలు వాపోతున్నారు. ఈ సంధర్భంగా పలువురు మాట్లాడుతూ....ప్రతీ వారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించి, ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టరు ఆదేశాలను బేఖాతర్ చేస్తున్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు. రెవెన్యూ, విద్యుత్, వ్యవసాయ, వైద్య, నీటి పారుదల, తదితర సంబంధిత అధికారులు లేక తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలని అధికారులను ప్రశ్నిస్తున్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



రాజేంద్ర నగర్, (లోకల్ గైడ్ (: రాజేంద్రనగర్ సర్కిల్ పరిధి శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2006-2007 సంవత్సరం 10వ తరగతి చదువుకున్న విద్యార్థుల సమ్మేళనం ఏంతో ఘనంగా జరిగింది. 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం పూర్వ విద్యార్థులు అంతా పాఠశాల ప్రాంగణంలో ఒకే చోట కలిసి గతం నాటి స్మృతులను నెమరు వేసుకొని ఒకరికొకరు ఆత్మీయంగా పలకరించుకొన్నారు. విద్యార్థులంతా ఒకే చోట కలవడంతో పాఠశాల ప్రాంగణం పండగ వాతావరణంలా కనిపించింది. అనంతరం విద్యాబుద్ధులు నేర్పించిన గురువులను శాలువాలు, మెమొంటోలతో ఘనంగా సత్కరించి గురుభక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ గురువులు నిరంజన్, కృష్ణమూర్తి, ప్రసన్న లక్ష్మి, ఇస్మాయిల్, శైలజ, జంగా చారి, కిషన్, లవలక్ష్మి, జయశ్రీ, గణేష్, చారి, విజయలక్ష్మి, యాదయ్య, ఆయమ్మలు, తదితరులు పాల్గొన్నారు

# కొత్తగూడెం 1వ టౌన్ పరిధిలో తనిఖీలు నిర్వహించిన సీఐ కరుణాకర్



భద్రాద్రి కొత్తగూడెం(లోకల్ గైడ్ జిల్లా ప్రతినిధి):మావోయిస్టు వారోత్సవల్లో భాగంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు డిఎస్పీ అబ్దుల్ రెహమాన్ సూచన మేరకు కొత్తగూడెం 1వ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ ఆధ్వర్యంలో కొత్తగూడెం బస్టాండ్ ,లాడ్జిలలో, మరియు ప్రధాన రహదారిపై వాహనాలను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి ఎటువంటి అవంచానియా సంఘటనలు జరుగకుండా




ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎవరి మీద అనుమానాలు వున్నా, గుంపులు గుంపులుగా జనాలు వున్నా వెంటనే 100 కి ఫోన్ చేయగలరు, అదే విధంగా ఫిర్యాదు చేసిన వారి సమాచారం గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## ప్రజావాణిలో వచ్చిన సమస్యలన్నీ

## వెంటనే పరిష్కరించాలి - అదన కలెక్టర్ ప్రతిమ సింగ్



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ( లోకల్ గైడ్): ప్రజావాణిలో ప్రజలు సమర్పించిన ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమవేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా తమ సమస్యలు తెలపడానికి వచ్చిన ప్రజల నుంచి ఫిర్యాదులను జిల్లా జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, డీఆర్ఓ సంగీతతో కలిసి స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత జిల్లా అధికారులు సత్వర పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం (76) ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.రెవెన్యూ శాఖ% 32, ఇతర శాఖలకు %-% 44, మొత్తం 76 దరఖస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అంతాక్రియలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్







వికారాబాద్ జిల్లా, లోకల్ గైడ్: వికారాబాద్ మండల పరిధిలోని పులుమద్ది గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు భాస్కర్ మాతృమూర్తి మరణ వార్త తెలుసుకొని భాస్కర్ కుటుంబానికి పరామర్శించారు వారు మాట్లాడుతూ మానసికంగా ధైర్యంగా ఉండాలని ఇలాంటి ఇబ్బందులు ఉన్న తన సహకారం ఎల్లవేళ ఉంటుందని ధైర్యం చెప్పారు బి ఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అంతక్రియలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో రైతు బంధు జిల్లా మాజీ అధ్యక్షులు రామిరెడ్డి సర్పంచుల సంఘం మాజీ మండల అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, వికారాబాద్ మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్, గ్రామస్తులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదాల

## బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించాలి

భద్రాచలం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ను

సందర్శించిన ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్



భద్రాద్రి కొత్తగూడెం(లోకల్ గైడ్ జిల్లా ప్రతినిధి):భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ భద్రాచలం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ను సోమవారం సందర్శించారు.ముందుగా పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే సిబ్బంది నుండి ఏఎస్పీ గౌరవ వందనాన్ని స్వీకరించారు.పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే సిబ్బంది యొక్క ప్రభుత్వ కిట్ ఆర్టికల్స్ ను ఏఎస్పీ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు.అనంతరం పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించారు.పోలీస్ స్టేషన్లో వర్టికల్స్ వారీగా విధులు నిర్వర్తించే సిబ్బందిని ఒక్కొక్కరిగా వారి పనితీరు గురించి పరిశీలించారు.మద్యం సేవించి వాహనాలను నడుపుతూ పట్టుబడిన వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ట్రాఫిక్ విధులే కాకుండా సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని తెలిపారు.రోడ్లపై సంచరిస్తూ నిత్యం



ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు,సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఏఎస్పీతో పాటు అధికారులు మరియు సిబ్బంది మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం ట్రాఫిక్ ఎస్సై తిరుపతితో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం పేదల పక్షపాతి...

అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు...

బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)బెల్లంపల్లి నియోజకవర్గంలోని నెన్నెల మండల కేంద్రానికి చెందిన సుమారు 621మంది లబ్ధిదారులకు బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ప్రభుత్వం మంజూరు చేసిన నూతన రేషన్ కార్డులు అందజేశారు.నెన్నెల మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్ డి ఓ,తాహసిల్దార్ స్థానిక నాయకులతో కలిసి ఆయన రేషన్ కార్డులు పంపిణీ చేశారు.మొదటి విడత లక్ష రూపాయలు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ప్రభుత్వం ప్రవేశపెట్టే ఎలాంటి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందాలన్నా




రేషన్ కార్డు ప్రామాణికం అని, అలాంటి రేషన్ కార్డులు గత10ఏళ్లలో నూతన రేషన్ కార్డులు మంజూరు చేయకుండా గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను ఇబ్బందులు పెట్టిందని ఆయన అన్నారు.కానీ ప్రజాపాలన ప్రభుత్వంలో ఇచ్చిన మాట ప్రకారం రేషన్ కార్డు ఇవ్వడమే కాకుండా రేషన్ ద్వారా సన్న బియ్యం ఇస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం గృహ హక్కును సాధించేందుకు కట్టుబడి పని చేస్తోందని,నిరుపేదల కలలు అన్నిటిని సాకారం చేయడమే ఇందిరమ్మ ఇండ్ల యోజన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.అర్హులందరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని ఆయన అన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తు ప్రజా సంక్షేమం దిశగా పాలన సాగిస్తున్నామని అన్నారు.అర్హులైన నిరుపేదలకు,ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు,మహిళలకి ఉచిత బస్ ప్రయాణం,200 యూనిట్లు ఉచిత విద్యుత్,ప్రజల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం మరిన్ని పథకాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టి ప్రజలకి ఎల్లవేళల అందుబాటులో ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి బొమ్మన హరీష్ గౌడ్,లబ్ధిదారులు స్థానిక నాయకులు,అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



వికారాబాద్ జిల్లా, లోకల్ గైడ్: ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 119 ఫిర్యాదులు వచ్చాయని ఆయన తెలిపారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ భూ సమస్య లు, భూ సర్వే , పెన్షన్ లకు సంబందించి ఫిర్యాదు లు సమర్పించారు. ప్రజా ఫిర్యాదులను సంబంధిత అధికారులు పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఫిర్యాదు దారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో ఆర్ డి ఓ వాసు చంద్ర,డి ఆర్ డి ఓ శ్రీనివాస్,వివిధ శాఖల జిల్లా అధికారులు, సెక్షన్ సూపరింటెండెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## నల్గొండ జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్‌కు ఇన్సులిన్ రెసిస్టెన్స్‌పై పరిశోధనకు ఉస్మానియా యూనివర్సిటీ నుండి పీహెచ్‌డీ పురస్కారం



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . (లోకల్ గైడ్) .నల్గొండ జిల్లా గుడిపల్లి గ్రామానికి చెందిన నిమ్మల భాస్కర్ రెడ్డి, వజ్రమ్మ దంపతుల కుమారుడు శివ శంకర్ రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీ నుండి పీహెచ్‌డీ పట్టా పొందారు.తన ప్రాథమిక విద్యను అమ్మమ్మ గ్రామమైన అన్నారెడ్డిగూడెంలో ప్రారంభించిన ఆయన, తరువాత జాతీయ స్థాయి పోటీ పరీక్షలో ఉత్తమ ర్యాంకు సాధించి హర్యానా రాష్ట్రం (కర్నాల్)లోని జాతీయ స్థాయి ప్రఖ్యాత సంస్థ నేషనల్ డైరీ రిసెర్చ్ ఇనిస్టిట్యూట్ లో జెఆర్ఎఫ్ తో పీజీ పూర్తి చేశారు. అనంతరం ఏపీ టీస్ సెట్ మరియు యూజీసీ - సిఎస్ఐఆర్ నెట్ ఉత్తీర్ణత సాధించారు.ఉస్మానియా విశ్వవిద్యాలయ బయోకెమిస్ట్రీ విభాగంలో డా. రాజు పాడియా పర్యవేక్షణలో,"స్ట్రెప్టోజోటోసిన్ ప్రేరిత మధుమేహ ఎలుక మోడల్స్‌ను ఉపయోగించి ఇన్-విట్రో మరియు ఇన్-వైవో అధ్యయనాల్లో ఇన్సులిన్ నిరోధాన్ని తగ్గించేందుకు ఔషధ లక్ష్యాలుగా పనికివచ్చే వృక్ష ఆధారిత సమ్మేళనాల స్క్రీనింగ్, గుర్తింపు మరియు లక్షణ నిర్ధారణ" అనే శీర్షికతో పరిశోధన జరిపారు.ఈ అధ్యయనంలో ఏ ఎం పి కె, ఏ కే టిమరియు జి ఎల్ యు టి4 సిగ్నలింగ్ మార్గాలపై పరిశోధనలు చేయడం ద్వారా, డయాబెటిస్ నియంత్రణలో సహాయపడే వృక్ష సమ్మేళనాలను గుర్తించారు. పలు అంతర్జాతీయ జర్నల్స్‌లో తమ పరిశోధనలను ప్రచురించడంతో పాటు, వివిధ జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో ప్రెజెంటేషన్లు ఇచ్చారు.ఈ పరిశోధనల ఫలితంగా ఉస్మానియా యూనివర్సిటీ వారు పీహెచ్‌డీ పట్టా అందజేశారు.ప్రస్తుతం శివ శంకర్ రెడ్డి నల్గొండ జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్గా పనిచేస్తున్నారు. 2016లో తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన తొలి సామాజిక-ఆర్థిక మరియు భౌగోళిక అట్లాస్‌ను రూపొందించిన ఘనత కూడా ఆయనకు ఉంది. అదేవిధంగా, ఎం సి ఆర్ హెచ్ ఆర్ డి ఐప్రచురించిన తెలంగాణ చరిత్ర పుస్తకాలకు కార్టోగ్రఫిక్ సహకారం అందించారు.పీహెచ్‌డీ పొందినందుకు అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి. జ్యోతిర్మయి శాస్త్రవిజ్ఞానంతో పాటు విధుల్లో సమతౌల్యం పాటిస్తూ పరిశోధన కొనసాగించినందుకు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా, శివ శంకర్ రెడ్డి తన కుటుంబ సభ్యులు, స్నేహితులు మరియు యాదాద్రి జోన్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే అసత్య ఆరోపణలు సరికాదు. అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఆసందర్భ ప్రేలాపనలు.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు ఆసత్య ఆరోపణలు చేస్తు పత్రికల్లో మీడియాలో ప్రతిరోజు కనపడాలనే ఆత్రుతతో అబద్దాలను వల్ల వేసి ప్రజల మీద రుద్దే ప్రయత్నం చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని టిపిసిసి ఉపాధ్యక్షులు సత్యనారాయణ,మంచిర్యాల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తూముల నరేష్,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూదరి తిరుపతి లు అన్నారు.సోమవారం మంచిర్యాల లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు.మంచిర్యాల ప్రజలు గత 30ఏళ్లుగా చూడలేని అభివృద్ధిని మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేం సాగర్ రావు సంవత్సరంన్నర లోపలే చేసి చూపెట్టారు.ఆయన చేపడుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేని దివాకర్ రావు అసత్య ఆరోపణలు చేస్తు పబ్బం గడుపుకుంటున్నారని,20సంవత్సరాల దివాకర్ రావు పాలనలో మంచిర్యాల 50సంవత్సరాలు వెనక్కి పోవడాన్ని ప్రజలందరు గమనిస్తున్నారని అన్నారు.మంచిర్యాల అభివృద్ధి ఓర్వలేని ఆయన ఇప్పుడు ఒక కొత్త నాటకానికి తెర లేపి అధికారుల మీద నిందలు వేస్తు వారికి ఫోన్లు చేస్తు భయభ్రాంతులకు గురిచేస్తు అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తున్నాడని ఆరోపించారు.అధికారులకు అండగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే పిఎస్ఆర్ ఉంటారని తాటాకు చప్పులకు భయపడే అధికారులు ఎవరూ లేరన్నారు.పని చేసే అధికారులను నువ్వు తాకలేవన్నారు.మీ గత పాలనలో అధికారులు మంచిర్యాలకు రావాలంటే ముడుపులు చెల్లించనదే పోస్టింగులు వచ్చేవి కావు,అందుకే అధికారులు ఇక్కడికి వచ్చిన కూడా కనీసం నీ ఫోనుకు కూడా విలువిచ్చి పనిచేసేవారు కాదు. పైగా ఇక్కడ పనిచేసిన మహిళ కమిషనర్ ఒకరు నువ్వు చేసే అవినీతి భరించలేక కన్నీళ్లు పెట్టుకుంటు వెళ్లిన సందర్భం ఇక్కడి ప్రజలందరికీ తెలుసు అన్నారు.ఇప్పుడు వచ్చే అధికారులు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తమ ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధిలో పాలుపంచుకుంటు మంచిర్యాల దినదినాభివృద్ధి చెందడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు.అటువంటి అధికారులను బెదిరించి,భయపట్టించి అభివృద్ధిని పక్కదోవ పట్టించాలనే దుర్బుద్ధితో ఇలాంటి అసత్య ఆరోపణ చేస్తున్నాడని,అలాంటి చేష్టలు మానుకోవాలని హితవు పలికారు.తమ ఎమ్మెల్యే దూర దృష్టితో మంచిర్యాల నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందుతుందని అన్నారు.అందులో భాగంగా మంచిర్యాలలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్,ఇండస్ట్రియల్ పార్క్,రాళ్ల వాగు కరకట్ట,మార్కెట్ రోడ్ సుందరీకరణ,మహా ప్రస్థానం పేరిట స్మశాన వాటిక,మహిళా శక్తి భవన్,ఐటిఐ స్కిల్ కళాశాల,నర్సింగ్ కళాశాల,రోడ్ల వెడల్పు కార్యక్రమం దండేపల్లిలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్,లక్షెట్టిపేట పేటలో ప్రభుత్వ పాఠశాల,కళాశాల ప్రారంభం,ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి నీ కళ్ళకు కనపడట్లేదా అని ప్రశ్నించారు.నువ్వు నీ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తే వస్తుందని పగటి కలలు కంటు ఉండడమే తప్ప చేసేది ఏమి ఉండదని ఎద్దేవా చేశారు.ప్రజా ప్రభుత్వాన్ని ఇంకా పది సంవత్సరాల వరకు ఈ ప్రజలే కాపాడుకుంటారన్నారు.ఇదేవిధంగా పసలేని ఆరోపణలు చేస్తు పబ్బం గడుపుకోవాలని చూస్తే ప్రజలు సహించరని అన్నారు.మంచిర్యాలలో మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు మీద తిరుగుబాటు మొదలై హైదరాబాద్ వరకు తరిమికొడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ సల్ల మహేష్,మాజీ చైర్పర్సన్ వసుంధర,కౌన్సిలర్లు ప్రభాకర్ మజీద్,సదానందం,నగేష్,సత్తమ్మ,పెంట రజిత,గజ్జల హేమలత,ఆర్కల హేమలత తదితరులు పాల్గొన్నారు.

## అర్జీలను తక్షణమే పరిష్కరించాలి





కామారెడ్డి, లోకల్ గైడ్ :ప్రజావాణి ద్వారా వచ్చిన అర్జీలను తక్షణమే పరిశీలించి, శనివారంలోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు.సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో, ఐడిఓసి సమావేశ మందిరంలో కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ , అదనపు కలెక్టర్లు విక్టర్, చందర్ నాయక్ లతో కలిసి ప్రజల నుండి వివిధ సమస్యలపై వచ్చిన 124 అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమం ప్రజల సమస్యల పరిష్కారానికి ముఖ్యమైన వేదికగా నిలుస్తోందని పేర్కొన్నారు. వచ్చిన ప్రతి అర్జీని సమగ్రంగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు న్యాయం కలిగించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవోతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక కోర్సులలో నైపుణ్య శిక్షణ



కామారెడ్డి,లోకల్ గైడ్ : తెలంగాణ ప్రభుత్వంఉపాధి మరియు శిక్షణ శాఖ ఆదేశాల మేరకు ఐ.టి.ఐ. / ఏ.టి.సీ. ప్రవేశాలు తుది దశకు చేరిన నిర్మాణాలు, ఆధునిక కోర్సులలో నైపుణ్య శిక్షణకు సిద్ధం చేశారు .జిల్లాలోని బిచ్కుంద, తాడువాయి, ఎల్లారెడ్డి ప్రాంతాల్లో ఉన్న ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్స్ (ఐ.టి.ఐ.) / అడ్వాన్స్డ్ ట్రైనింగ్ సెంటర్స్ (ఏ.టి.సీలు) లో 2025-26 విద్యా సంవత్సరానికి ప్రవేశాల రెండవ దశ కొనసాగుతోంది. ఆసక్తి ఉన్న విద్యార్థులు జూలై 31, 2025 నాటికి ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఆయా కేంద్రాల్లో అందుబాటులో ఉన్న ముఖ్య నైపుణ్య కోర్సులు ఈ విధంగా ఉన్నాయి .మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్, ఆర్టిసన్ యూజింగ్ అడ్వాన్స్డ్ టూల్స్, బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైయర్ (మెకానికల్),అడ్వాన్స్డ్ సి.ఎన్.సి. మిషనింగ్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ ,అలాగే ఎలక్ట్రీషియన్, కోపా వంటి సాధారణ కోర్సులు కూడా అందుబాటులో ఉన్నాయని సంబంధిత శాఖ అధికారి తెలిపారు ప్రస్తుతం ఏ.టి.సీ.ల భవన నిర్మాణ పనులు తుది దశలో ఉన్నాయని తెలిపారు . పరికరాలు, యంత్రాల అమరిక కూడా చివరి దశకు చేరుకుందని అన్నారు . ఈ కేంద్రాలు టీ-గెట్ పథకం క్రింద ఆధునిక శిక్షణ మౌలిక సదుపాయాలతో విద్యార్థులకు శిక్షణ అందించేందుకు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు . ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ప్రవేశాల ప్రోత్సాహార్థం ప్రభుత్వం రూపొందించిన పోస్టర్లు, పాంప్లెట్లు ఆవిష్కరించారు.అలాగే ఈ సమావేశంలో టీ-గెట్ కమిటీ కామారెడ్డి జిల్లా కన్వీనర్/ప్రిన్సిపాల్ జి. ప్రమోద్ కుమార్, వైస్ చైర్మన్ మరియు అసిస్టెంట్ లేబర్ కమిషనర్ ఎం. కోటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ "ఈ ఆధునిక కోర్సులు విద్యార్థులకు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా శిక్షణను అందించి, మెరుగైన ఉపాధి అవకాశాలను కల్పిస్తాయి" అని పేర్కొన్నారు.

## ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలి



కామారెడ్డి ,లోకల్ గైడ్ : జిల్లాలో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ పాల్వంచ మండల కేంద్రంలో పర్యటించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బేస్మెంట్ వరకు నిర్మాణం పూర్తయిన ఇందిరమ్మ లబ్ధిదారు పొన్నాల రాజేశ్వరి ఇంటిని పరిశీలించి ఇంటి నిర్మాణానికి ఇసుక, మొరం మరియు పేమెంట్ కు ఎలాంటి ఇబ్బంది కాకుండా అధికారులు చూసుకుంటారని ఇంటి నిర్మాణం వేగంగా పూర్తి చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా పాల్వంచ మండల కేంద్రంలో 34 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా 23 ఇండ్లు నిర్మాణం ప్రారంభమైనయని వాటి నిర్మాణంలో వేగం పెంచడంతోపాటు మిగతా ఇండ్ల నిర్మాణం త్వరగా ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో శ్రీనివాస్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీపతి, తాసిల్దార్ హిమబిందు తదితరులు పాల్గొన్నారు.



## బీసీసేనతో బీసీల హక్కులను సాధిద్దాం.

జిల్లేడు చౌదరిగూడ మండల బీసీ సేన మండల అధ్యక్షుడు

బోయ చెన్నయ్య. ముష్టిపల్లి గ్రామంలో బీసీ సేన కమిటీల ఎన్నిక.

తెలంగాణ,(లోకల్ గైడ్) చౌదరి గూడ.ఏళ్ళతరబడి పరిష్కారానికి నోచుకోని బీసీల హక్కులను బీసీ సేనతో కలిసి సాధించుకునేందుకు బీసీలందరు ఏకతాటి పైకి రావాలని జిల్లేడు చౌదరి గూడెం మండల బీసీసెన అధ్యక్షుడు బోయ చెన్నయ్య ముష్టి పల్లి గ్రామ బీసీలకు పిలుపు నిచ్చారు. సోమవారం బోయ చెన్నయ్య అధ్వర్యంలో గ్రామ బీసీ కమిటీనీ ఎన్నుకున్నారు. కమిటి అధ్యక్షులుగా మద్ది సత్తయ్య,ఉపాధ్యక్షులుగా కన్న శ్రీను, ప్రధాన కార్యదర్శిగా గోర్ల చెన్నయ్య, కార్యదర్శిగా చాకలి బాలయ్య, కోశాధికారి సురేష్ పాటు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బోయ చెన్నయ్య మాట్లాడుతూ గత 75 సంవత్సరాల నుండి బీసీలు అంతా ముందుకు రాలేకపోతున్నారన్నారు .అందుకు మనమందరం ఆర్ కృష్ణయ్య జాతీయ అధ్యక్షులు మరియు బర్క కృష్ణ జాతీయ అధ్యక్షులు బీసీల గురించి చేస్తున్న కృషి 40 సంవత్సరాల నుండి ప్రతినిత్యం బీసీ వాదన ప్రజల ముందుకు తీసుకెళుతున్నందుకు మనం కూడా మన వంతు కృషి చేస్తూ సర్పంచులుగా,ఎంపిటిసిలు జెడ్పిటిసిలుగాను , కౌన్సిలర్లుగా బీసీలంతా ఉన్నత పదవులు పొందాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల బీసీ సేన అధ్యక్షుడు బోయ చెన్నయ్య,అంజయ్య,మల్లేష్, సుంకరి రాములు ,మహేందర్ ,నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టు వారోత్సవాలు టూ టౌన్ పోలీస్ విస్తృత తనిఖీలు

### ఎస్పీ ఆదేశాల మేరకు టూ టౌన్ సిఐ ప్రతాప్ సిబ్బంది తనిఖీలు

ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా పరిశీలిస్తూ తనిఖీలు



భద్రాద్రి కొత్తగూడెం(లోకల్ గైడ్ జిల్లా ప్రతినిధి): చుంచుపల్లి మండలంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ ఆదేశాల మేరకు డీఎస్పీ రెహమాన్ సూచనలతో 2 టౌన్ సిఐ ప్రతాప్ ఆధ్వర్యంలో టూ టౌన్ పోలీసులు నేషనల్ హైవే రుద్రంపూర్ పార్క్ వద్ద విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరిగింది. మావోయిస్టు వారోత్సవాలు జూలై 28 సోమవారం నుండి ఆగస్టు 3 వరకు పిలుపునిచ్చిన నేపథ్యంలో ముందస్తు చర్యల్లో భాగంగా టూ టౌన్ పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించరు. ఆర్టీసీ బస్సులు తనిఖీలు చేస్తూ బస్సులోని ప్రయాణికులను ఆధార్ కార్డులు



చూస్తూ వారు ఎక్కడ నుండి ఎక్కడికి ప్రయాణం చేస్తున్నారు, ఎందుకు ప్రయాణం చేస్తున్నారో విచారిస్తూ అనుమానం ఉన్న వ్యక్తులను పూర్తిగా వారి సమాచారాన్ని సేకరించి పంపించడం జరుగుతుంది. టూ టౌన్ సిఐ ప్రతాప్ ప్రతి బస్సును కారు ఆటో లారీలను స్వయంగా దగ్గరుండి తనిఖీలు నిర్వహిస్తూ వారి సమాచారాన్ని సేకరించి సరన పత్రాలు చూపించిన వారిని పంపిస్తూ పలువురికి తగిన సూచనలు టూ టౌన్ సీఐ ప్రతాప్ చేశారు. ఈ తనిఖీలలో టూ టౌన్ ఎస్ఐలు కిశోర్ కుమార్, ఎం .మనీషా ఏఎస్ఐలు జాన్సీ హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, బుచ్చి రాములు,వీరస్వామి,గఫూర్ ,వజ్జా వెంకటేశ్వర్లు,ఓఎస్డి స్పెషల్ పార్టీ టూ టౌన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జ్యోతిబాపూలే బీసీ బాలుర గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్



నిజామాబాద్ ,లోకల్ గైడ్ : జిల్లాలోని డిచ్పల్లి మండలం ధర్మారం(బీ) గ్రామంలోని మహాత్మా జ్యోతిబాపూలే బీసీ బాలుర గురుకుల పాఠశాలను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టోర్ రూమ్, కిచెన్, డైనింగ్ హాల్, డార్మెటరీ తదితర వాటిని పరిశీలించారు. స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్నబియ్యం, నిత్యావసర సరుకుల నాణ్యతను పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. మెనూ బోర్డును పరిశీలించి, మెనూకు అనుగుణంగా భోజనం అందిస్తున్నారా లేదా అన్నది గమనించారు. ఆహార పదార్థాలను భద్రపరిచే విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, పరిశుభ్రమైన వాతావరణంలో భోజనం తయారు చేయాలని నిర్వాహకులకు సూచించారు. ఆహార పదార్థాలు కలుషితం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని, ఆయా సబ్జెక్టులలో వెనుకబడి ఉన్న విద్యార్థులను గుర్తించి ప్రత్యేక బోధన అందిస్తూ, మరింత



మెరుగైన ఫలితాలు వచ్చేలా కృషి చేయాలన్నారు. అధ్యాపకులు, వ్యాయామ ఉపాధ్యాయులు, సిబ్బంది అందరూ సమయ పాలన పాటిస్తూ, అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. పర్యవేక్షణ అధికారి ఎల్లవేళలా అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. టాయిలెట్ లను పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు జరిపించాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని అన్నారు.కాగా, గురుకులంలో ఇంకనూ ఏమైనా సదుపాయాలు అవసరం ఉన్నాయా అని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.

## పట్టాలు తప్పిన రైలు.. ముగ్గురు మృతి, 34 మందికి గాయాలు జర్మనీలో



ఘోర రైలు ప్రమాదం జరిగింది. 100 మందితో వెళ్తున్న రైలు పట్టాలు తప్పడంతోముగ్గురు మృతిచెందగా, 34 మంది గాయపడ్డారు.ఘోర రైలు ప్రమాదం జరిగింది. 100 మందితో వెళ్తున్న రైలు పట్టాలు తప్పడంతో ముగ్గురు మృతిచెందగా, 34 మంది గాయపడ్డారు. జర్మనీలోని సిగ్మరింగెన్ పట్టణం నుంచి ఉల్మ్ నగరానికి వెళ్తున్న ప్యాసింజర్ రైలు ఆదివారం సాయంత్రం 6.10 గంటలకు (అక్కడి కాలమానం ప్రకారం) బాడెన్-వుర్టెంబర్గ్ పరిధిలోని రీడ్లింగెన్ పట్టణానికి సమీపంలో ఉన్న అటవీ ప్రాంతంలో పట్టాలు తప్పింది. ఈ ఘటనలో ముగ్గురు ప్రయాణికులు మృతిచెందారని పోలీసులు తెలిపారు. అయితే తొలుత నలుగురు మరణించారని అధికారులు ప్రకటించారు. అనంతరం ముగ్గురు మాత్రమే చనిపోయారని, మరొకరి పరిస్థితి విషమంగా ఉందని చెప్పారు. రెండు రైలు బోగీలు పట్టాలు తప్పాయని, దానికిగల కారణం తెలియరాలేదని వెల్లడించారు. ప్రమాదం నేపథ్యంలో ఆ మార్గంలో 40 కిలోమీటర్ల మేర రైళ్ల రాకపోకలను నిలిపివేశారు.జర్మన్ చాన్సలర్ ఫ్రెడరిక్ మెర్జ్ మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. రవాణా మంత్రులతో మాట్లాడుతున్నానని, అత్యవసర సేవలను అందించాలని కోరానన్నారు. 2022 జూన్‌లో దక్షిణ జర్మనీలోని బవేరియన్ ఆల్పైన్ రిసార్ట్ సమీపంలో ఓ రైలు పట్టాలు తపడ్డంతో నలుగురు మృతిచెందారు. 1998లో లోయర్ సాక్సోనీలోని ఎస్చెడ్‌లో హై-స్పీడ్ రైలు పట్టాలు తప్పగా, 101 మంది మృతిచెందారు.

## పది వేలు అప్పుగా ఇవ్వనందుకు.. వ్యక్తిని హత్య చేసిన సహోద్యోగి




పది వేలు అప్పుగా ఇవ్వనందుకు ఒక వ్యక్తిని సహోద్యోగి హత్య చేశాడు. ఫామ్‌హౌస్‌లోని ట్యాంకులో మృతదేహాన్ని పడేశాడు. ఆ వ్యక్తి మిస్సింగ్‌పై ఫిర్యాదు అందుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. చివరకు నిందితుడైన సహోద్యోగిని అరెస్ట్ చేశారు.న్యూఢిల్లీ: పది వేలు అప్పుగా ఇవ్వనందుకు ఒక వ్యక్తిని సహోద్యోగి హత్య చేశాడు. ఫామ్‌హౌస్‌లోని ట్యాంకులో మృతదేహాన్ని పడేశాడు. ఆ వ్యక్తి మిస్సింగ్‌పై ఫిర్యాదు అందుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. చివరకు నిందితుడైన సహోద్యోగిని అరెస్ట్ చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో ఈ సంఘటన జరిగింది. ఉత్తరప్రదేశ్‌కు చెందిన 42 ఏళ్ల సీతా రామ్ గత పదేళ్లుగా ఢిల్లీలోని ఛత్తర్‌పూర్‌లో ఉన్న ప్రైవేట్ ఫామ్‌హౌస్‌లో పని చేస్తున్నాడు. అతడు ఒంటరిగా అక్కడ నివసిస్తున్నాడు.కాగా, 47 ఏళ్ల చంద్ర ప్రకాష్ అదే ఫామ్‌హౌస్‌లో డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. సీతా రామ్‌ను అతడు పది వేలు అప్పు అడిగాడు. ఇవ్వకపోవడంతో వారిద్దరి మధ్య ఘర్షణ జరిగింది. ఈ నేపథ్యంలో చంద్ర ప్రకాష్ ఆగ్రహించాడు. బండరాయితో మోది సీతా రామ్‌ను హత్య చేశాడు. ఆ ఫామ్‌హౌస్‌లోని ట్యాంకులో మృతదేహన్ని పడేశాడు. ఆ తర్వాత అక్కడి నుంచి పారిపోయాడు.మరోవైపు జూలై 26న ఫామ్‌హౌస్ మెయిన్ గేట్ తెరిచి ఉండటాన్ని మిగతా పనివాళ్లు గమనించారు. సీతా రామ్ కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ఫామ్‌హౌస్‌లోని ట్యాంకులో అతడి మృతదేహాన్ని గుర్తించారు. మృతుడి మొబైల్ ఫోన్ డాటా, సీసీటీవీ ఫుటేజ్‌ను పోలీసులు పరిశీలించారు.అయితే, చంద్ర ప్రకాష్ కూడా కనిపించకపోవడంతో అతడిపై పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. పాలం ప్రాంతంలో ఉన్నట్లు గుర్తించి అరెస్ట్ చేశారు. అతడ్ని ప్రశ్నించగా పది వేలు అప్పు ఇవ్వనందుకు జరిగిన ఘర్షణలో సీతా రామ్‌ను హత్య చేసినట్లు ఒప్పుకున్నాడని పోలీస్ అధికారి తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## శ్రీశైలం జలాశయానికి పెరుగుతున్న వరద



శ్రీశైలం జలాశయానికి వరద పోటెత్తుతున్నది. దీంతో అధికారులు 3 గేట్లను 10 అడుగుల ఎత్తులో తెరిచి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు.శ్రీశైలం : శ్రీశైలం జలాశయానికి వరద పోటెత్తుతున్నది. దీంతో అధికారులు 3 గేట్లను 10 అడుగుల ఎత్తులో తెరిచి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్ట్‌లోకి ఇన్ ఫ్లో 1,69,044 క్యూసెక్కులు, ఔట్ ఫ్లో 1,47,195 క్యూసెక్కులుగా ఉంది. ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులకు గాను ప్రస్తుతం 882.50 అడుగులు గా ఉంది. పూర్తి స్థాయి నీటి నిల్వ 215.7080 టీఎంసీలకు గాను ప్రస్తుతం 202.0439 టీఎంసీలుగా ఉంది. కుడి, ఎడమ జలవిద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతున్నది.మరోవైపు ఎగువ నుంచి భారీగా వరద వస్తుండటంతో నాగార్జున సాగర్ జలాశయం నిండుకుండాలా మారింది. శ్రీశైల ప్రాజెక్టు నుంచి 93,127 క్యూసెక్కుల వరద సాగర్‌కు వచ్చి చేరుతుతున్నది. ఇప్పటికే పూర్తి స్థాయి నీటిమట్టానికి చేరుకోవడంతోపాటు ఎగువ నుంచి పెద్ద ఎత్తున వరద వస్తుండటంతో క్రస్టు గేట్లను ఎత్తేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. మంగళవారం ప్రాజెక్టు రెండు గేట్లను ఎత్తే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది.కాగా, సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా, ప్రస్తుత నీటిమట్టం 583.8 అడుగులుగా ఉంది. ప్రాజెక్టులో గరిష్ఠంగా 312.05 టీఎంసీల నీటిని నిల్వ చేయవచ్చు. ఇప్పుడు 293.97 టీఎంసీల నీరు ఉన్నది. మరో 18 టీఎంసీల నీరు వస్తే నాగార్జున సాగర్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యానికి చేరుతుంది

## హెడ్‌కోచ్‌గా శ్రీలంక మాజీ ఓపెనర్.. హాంకాంగ్ అదరగొట్టేనా..?




: ఈ ఏడాది ఆసియా కప్ టోర్నీకి తొలిసారి అర్హత సాధించిన హాంకాంగ్ కీలక నిర్ణయం తీసుకుంది. మెగా టోర్నీలో పెద్ద జట్లకు షాకివ్వాలనుకున్న ఆ జట్టు ఉపఖండానికి చెందిన మాజీ క్రికెటర్‌ను హెడ్‌కోచ్‌ను నియమించుకుంది. ఈ ఏడాది ఆసియా కప్ టోర్నీకి తొలిసారి అర్హత సాధించిన హాంకాంగ్ కీలక నిర్ణయం తీసుకుంది. మెగా టోర్నీలో పెద్ద జట్లకు షాకివ్వాలనుకున్న ఆ జట్టు ఉపఖండానికి చెందిన మాజీ క్రికెటర్‌ను హెడ్‌కోచ్‌ను నియమించుకుంది. శ్రీలంక మాజీ ఓపెనర్ కౌశల్ సిల్వా (ను ప్రధాన కోచ్‌గా ఆ దేశ బోర్డు ఎంపిక చేసింది. పెద్ద ఈవెంట్‌తోనే సిల్వా కోచింగ్ జర్నీ మొదలుకానుంది.భవిష్యత్తులో హాంకాంగ్ క్రికెట్ పురోగతికి అంకింతభావం, ప్రతిభావంతులను రాటుదేల్చే నైపుణ్యం కలిగిన సిల్వా ఎంతో ఉపయోగపడతాడు. అతడి మార్గనిర్దేశనంలో మా జట్టు గొప్పగా ఆడుతుందనే నమ్మకం మాకుంది. అంతేకాదు మా దేశంలో క్రికెట్ వ్యాప్తి కూడా జరుగుతుందని అనుకుంటున్నాం' అని సోమవారం హాకాంగ్ క్రికెట్ చైర్‌పర్సన్ బుర్జి ష్రాఫ్ ఒక ప్రకటనలో తెలిపాడు. కోచింగ్ బాధ్యతలపై సిల్వా స్పందిస్తూ.. క్రమశిక్షణతో పాటు గెలవాలనే కసిని హాంకాంగ్ క్రికెటర్లకు అలవర్చడమే తన లక్ష్యమని చెప్పాడు. సెప్టెంబర్ 9 నుంచి ఆసియా కప్ ఆరంభం కానుండగా.. అదే రోజు అఫ్గనిస్తాన్‌తో హాంకాంగ్ తలపడనుంది.టెస్టు ఓపెనర్‌గా శ్రీలంకకు శుభారంభాలు ఇచ్చిన కౌశల్ సిల్వా కుడి చేతివాటం బ్యాటర్. వికెట్ కీపర్ కూడా అయిన అతడు 2011 నుంచి 2018 మధ్య లంకకు ప్రాతినిధ్యం వహించాడు. తన కెరీర్లో కేవలం 39 టెస్టులు ఆడాడంతే. అనంతరం కోచ్‌గా అవతారమెత్తిన సిల్వా.. లకంతో పాటు ఇంగ్లండ్, ఆస్ట్రేలియా జట్లకు మెలకువలు నేర్పించాడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో ఘనమైన రికార్డు కలిగిన సిల్వా.. 41 శతకాలతో 13,932 రన్స్ సాధించాడు.

## వానాకాలంలో వచ్చే ఈ వ్యాధుల విషయంలో బీ కేర్‌ఫుల్



వర్షాకాలంలో అనేక వ్యాధులు ప్రబలుతుంటాయి. గాలిలో తేమ, చుట్టూ ఉన్న ధూళి లేదా నిలిచిపోయిన నీరు దోమలకు, బ్యాక్టీరియాకు అనువైన వాతావరణాన్ని సృష్టిస్తాయి. ఫలితంగా వైరల్ జ్వరం, జలుబు-దగ్గు, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ లాంటి వ్యాధుల బారినపడే ప్రమాదం ఉంది. వర్షాకాలంలో అనేక వ్యాధులు ప్రబలుతుంటాయి. గాలిలో తేమ, చుట్టూ ఉన్న ధూళి లేదా నిలిచిపోయిన నీరు దోమలకు, బ్యాక్టీరియాకు అనువైన వాతావరణాన్ని సృష్టిస్తాయి. ఫలితంగా వైరల్ జ్వరం, జలుబు-దగ్గు, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ లాంటి వ్యాధుల బారినపడే ప్రమాదం ఉంది. ఈ సీజన్‌లో వైరల్ జ్వరం అత్యంత సాధారణమైనది. అలసట, జ్వరం, ఒంటి నొప్పులు, గొంతు నొప్పి, దగ్గు లాంటివి వైరల్ ఫీవర్‌కు ప్రారంభ లక్షణాలు. మలేరియా, డెంగ్యూలో కూడా ఇలాంటి లక్షణాలు కనిపిస్తాయి. కాబట్టి వాటిని కూడా వైరల్ జ్వరాలుగా భావించి నిర్లక్ష్యం చేస్తే చాలా ప్రమాదమని నిపుణులు చెబుతున్నారు.డెంగ్యూ, మలేరియా వర్షాకాలంలో వచ్చే అత్యంత తీవ్రమైన జ్వరాలు. డెంగ్యూ దోమలు పగటిపూట కుడుతాయి. మలేరియా వ్యాప్తిచేసే దోమలు రాత్రిపూట కుడతాయి. రెండు సందర్భాల్లోనూ జ్వరం, తలనొప్పి, చలి, ప్లేట్‌లెట్ కౌంట్ పడిపోవడం, శరీరంపై ఎర్రటి దద్దుర్లు కనిపిస్తాయి. కాబట్టి వర్షాకాలంలో పరిశుభ్రత చాలా ముఖ్యం. ఈ సీజన్‌లో టైఫాయిడ్, నీటి ద్వారా వచ్చే ఇన్ఫెక్షన్లు కూడా వేగంగా వ్యాపిస్తాయి. మురికి నీరు తాగడం లేదా బయట ఉండే ఆహారం తినడంవల్ల కడుపు నొప్పి, విరేచనాలు, వాంతులు, బలహీనత, హై ఫీవర్ వచ్చే అవకాశం ఉంది.అందువల్ల వానాకాలంలో బయటి ఆహారం తినపోవడం మంచిది. కట్ చేసి ఉంచిన పండ్లు లేదా రోడ్డు పక్కన లభించే చాట్ వంటి ఆహార పదార్థాలు ఇన్ఫెక్షన్‌కు ప్రధాన కారణం కావచ్చు. కాబట్టి బయట ఫుడ్ తినకుండా ఇంటి భోజనం తీసుకుంటూ గోరువెచ్చని నీళ్లు తాగండి. వర్షాకాలంలో ఫంగల్ ఇన్ఫెక్షన్లు కూడా సర్వసాధారణం. అధిక చెమట, తడిగా ఉన్న బట్టలు ఫంగల్ పెరుగుదలకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టిస్తాయి. ముఖ్యంగా మెడ, చంకలు లేదా కాలి వేళ్ల మధ్య చర్మం ఒకదానికొకటి తాకే ప్రదేశాలలో ఇన్ఫెక్షన్ త్వరగా సంభవిస్తుంది. కాబట్టి తేలికపాటి దురదను కూడా విస్మరించకుండా వైద్యులను సంప్రదించడం మంచిది.

### జాగ్రత్తలు

వర్షాకాలంలో వ్యాధుల బారినపడకుండా ఉండటానికి కొన్ని జాగ్రత్తలు పాటించడం అవసరం. తరచూ సబ్బుతో చేతులు కడుక్కోవాలి. పరిశుభ్రమైన నీరు తాగాలి. తినడానికి ముందు చేతులు కడుక్కోవాలి. ఇంట్లో దోమలు వృద్ధి చెందకుండా చూసుకోవాలి. పిల్లలకు పరిశుభ్రత పాటించడం నేర్పాలి. జ్వరం మూడు రోజులైనా తగ్గకుంటే వైద్యుడిని సంప్రదించాలి. ఇలా పరిశుభ్రత పాటిస్తే మిమ్మల్ని, మీ కుటుంబాన్ని వర్షాకాలం వ్యాధుల నుంచి రక్షించుకోవచ్చు.

## ఎ టెకీల గుండెల్లో ఏఐ గుబులు.. పెద్ద సంఖ్యలో లేఆఫ్స్ ప్రకటించిన టీసీఎస్, మైక్రోసాఫ్ట్, ఇంటెల్ సహా టెక్ సంస్థలు




ప్రపంచవ్యాప్తంగా టెక్ ఉద్యోగాల కోత కొనసాగుతున్నది. ఆర్థిక అస్థిరతతో గ్లోబల్ మార్కెట్లలో ఒత్తిడి, లాభాల క్షీణత, ఏఐ వినియోగం పెరగడం.. వెరసి కంపెనీలు ఖర్చులు తగ్గించుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి.టెకీల గుండెల్లో ఏఐ గుబులు.. పెద్ద సంఖ్యలో లేఆఫ్స్ ప్రకటించిన టీసీఎస్, మైక్రోసాఫ్ట్, ఇంటెల్ సహా టెక్ సంస్థలు ప్రపంచవ్యాప్తంగా టెక్ ఉద్యోగాల కోత కొనసాగుతున్నది. ఆర్థిక అస్థిరతతో గ్లోబల్ మార్కెట్లలో ఒత్తిడి, లాభాల క్షీణత, ఏఐ వినియోగం పెరగడం.. వెరసి కంపెనీలు ఖర్చులు తగ్గించుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఇందులో భాగంగా పెద్ద ఎత్తున ఉద్యోగులను (%జుఎజూశ్రీశీఎవవం%) తొలగిస్తున్నాయి. కరోనా వైరస్ వ్యాప్తి కారణంగా 2019లో మొదలైన ఈ కోతలు.. ఇప్పటికీ కొనసాగుతున్నాయి. ఈ ఏడాది కూడా వందలాది కంపెనీలు.. లక్షలాది మంది ఉద్యోగులను తొలగించాయి. టీసీఎస్, మైక్రోసాఫ్ట్, ఇంటెల్ వంటి ప్రపంచ దిగ్గజ సంస్థలు వేల సంఖ్యలో ఉద్యోగులకు ఉద్వాసన పలుకుతున్నాయి.

### టీసీఎస్‌లో 12వేల మంది ఔట్..!

కృత్రిమ మేధ రాకతో ప్రయోజనాల సంగతి ఏమోగానీ ఐటీ ఉద్యోగాలపై దీని ప్రభావం మాత్రం గట్టిగానే పడుతోంది. ఏఐ పుణ్యమాని ఇప్పటికే పలు దిగ్గజ సంస్థలు తమ స్టాఫ్‌ను తగ్గించుకుంటున్నాయి. భారత్‌లోని అతి పెద్ద ఐటీ సర్వీసుల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్(టీసీఎస్) తన మొత్తం ఉద్యోగులలో 2 శాతం మందికి ఉద్వాసన పలకనున్నది. వచ్చే ఏడాది కల్లా దాదాపు 12,200 మంది ఉద్యోగులపై దీని ప్రభావం పడనున్నది. మధ్య స్థాయి, సీనియర్ స్థాయి ఉద్యోగులపై అధికంగా వేటు పడే అవకాశం ఉంది. ఈ విషయాన్ని టీసీఎస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ కే కృతివేశన్ మనీకంట్రోల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు.అత్యంత వేగంగా సాంకేతిక మార్పులు చోటుచేసుకుంటున్న వేళ భవిష్యత్తు అవకాశాలను అందిపుచ్చుకునేందుకు సంసిద్ధంగా ఉండక తప్పదని ఆయన అన్నారు. ఉద్యోగుల సంఖ్యను ఎందుకు తగ్గించవలసి వస్తోందన్న ప్రశ్నకు యావత్ ఐటీ పరిశ్రమ మార్పు చెందుతున్నదని, పని చేసే విధానాలు మారుతున్నాయని ఆయన బదులిచ్చారు. 2025 జూన్ నాటికి ప్రపంచవ్యాప్తంగా 6.13 లక్షల మంది టీసీఎస్ ఉద్యోగులు ఉన్నారు. వీరిలో 2 శాతం మంది అంటే సుమారు 12,200 మంది ఉంటారు. లేఆఫ్‌లు జూనియర్ లెవెల్‌లో కాకుండా మిడిల్ మేనేజ్‌మెంట్, సీనియర్ లెవెల్స్‌లో అధికంగా ఉంటాయని కృతివాసన్ స్పష్టం చేశారు.

### మైక్రోసాఫ్ట్‌లో 9 వేల మందికి ఉద్వాసన

వ్యయ నియంత్రణలో భాగంగా సాఫ్ట్‌వేర్ దిగ్గజ సంస్థ మైక్రోసాఫ్ట్ మరోసారి భారీగా ఉద్యోగుల తొలగింపును చేపట్టింది. మొత్తం ఉద్యోగుల సంఖ్యలో 4 శాతానికి తక్కువ కాకుండా తొలగించాలని నిర్ణయించింది. దీంతో సుమారు 9 వేల మంది ఉద్యోగాలు కోల్పోనున్నారు. ఈ తొలగింపులు %శఏశీఞ%, గేమింగ్ విభాగాల్లో ఉండనున్నాయి. గత 18 నెలల కాలంలో మైక్రోసాఫ్ట్ చేపట్టనున్న నాలుగో అతిపెద్ద ఉద్యోగాల కోత ఇదే కావొచ్చని టెక్ వర్గాలు భావిస్తున్నాయి.కాగా, మైక్రోసాఫ్ట్ ఈ ఏడాది మే నెల మధ్యలో వేలాది మంది ఉద్యోగులను తొలగించిన విషయం తెలిసిందే. తమ సిబ్బందిలో మూడు శాతం మందికి లేఆఫ్‌లు ఇచ్చింది. అంటే దాదాపు 6వేల మందిని తొలగించింది. 2023లో 10 వేలమందికి ఉద్వాసన పలికిన అనంతరం ఇదే రెండో అతిపెద్ద తొలగింపు. మేనేజ్‌మెంట్ స్థాయిలను తగ్గించడం, సంస్థ కార్యకలాపాలను క్రమబద్ధీకరించడమే ముఖ్య లక్ష్యమని సంస్థ ప్రతినిధి ఒకరు చెప్పారు. ఇక ఈ ఏడాది జనవరి, జూన్ నెలల్లో కూడా పనితీరు ఆధారంగా కొంతమందిని సంస్థ తొలగించిన విషయం తెలిసిందే. డైనమిక్ మార్కెట్‌లో పోటీదారుగా నిలవడానికి, కంపెనీ పునర్ నిర్మాణ లక్ష్యాన్ని చేరుకోవడానికి కోతలు తప్పడం లేదని మైక్రోసాఫ్ట్ పేర్కొంది. 'మార్కెట్‌లో పైచేయి సాధించేలా సంస్థను ఉత్తమంగా ఉంచేందుకు అవసరమైన సంస్థాగత మార్పులను అమలు చేస్తూన్నాం' అని మైక్రోసాఫ్ట్ తెలిపింది.

### ఇంటెల్‌లో 20 శాతం కోత

మరోవైపు, ఈ ఏడాది సుమారు 25 వేల మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్లు ప్రముఖ చిప్ తయారీ సంస్థ ఇంటెల్ ఇటీవల ప్రకటించింది. ఇది మొత్తం ఉద్యోగుల్లో 20 శాతం. చిప్ డిజైన్, క్లౌడ్ ఆర్కిటెక్చర్, ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులు లేఆఫ్‌కు ప్రభావితం కానున్నారు. సమర్థతను పెంచి, చిన్న బృందాలతో వేగంగా పనిచేయడమే తమ లక్ష్యమని కంపెనీ నూతన సీఈవో లిప్-బు టాన్ పేర్కొన్నారు.

### ఐబీఎమ్‌లో 8 వేల మందిపై వేటు..

టెక్ దిగ్గజం ఐబీఎమ్ కూడా పెద్ద సంఖ్యలో ఉద్యోగులను తొలగించినట్లు సమాచారం. దాదాపు 8 వేల మంది ఉద్యోగులపై వేటు వేసినట్లు తెలిసింది. లేఆఫ్స్‌కు గురైన వారిలో ఎక్కువ భాగం హెచ్‌ఆర్ విభాగం నుంచే ఉన్నట్లు తెలిసింది. ఆటోమేషన్ ప్రచారంలో భాగంగా ఐబీఎమ్ ఇటీవలే హెచ్‌ఆర్ సిబ్బందిలో కొంత భాగాన్ని ఏఐ వ్యవస్థలతో భర్తీ చేసినట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. దాదాపు 200 మంది స్థానాలను ఏఐతో భర్తీ చేశారు.

### అమెజాన్, గూగుల్, మెటా..

ఇవేకాకుండా అమెజాన్, గూగుల్, మెటా వంటి ఇతర అగ్రశ్రేణి ఐటీ కంపెనీలు కూడా ఇదే బాటలో పయనిస్తున్నాయి. అమెజాన్ తన బుక్స్, కిండిల్ విభాగాలతో పాటు పలు ఇతర టీమ్‌లలో వందమంది వరకూ ఉద్యోగులను తగ్గించనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. 2022 నుంచి ఇప్పటివరకు అమెజాన్ 27 వేల మందికిపైగా ఉద్యోగులను తొలగించింది. జూన్‌లో దాదాపు 100 మంది ఉద్యోగులపై వేటు వేసింది.రానున్న రోజుల్లో మరింత మందిని తొలగించేందుకు అమెజాన్ సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఖర్చు తగ్గింపు ప్రణాళిలో భాగంగా ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 14,000 మందిని తగ్గించాలని యోచిస్తోంది. అంటే దాదాపు 13 శాతం అన్నమాట.ఈ ఏడాది ప్రారంభంలో మెటా 3 వేల మందికిపైగా ఉద్యోగులను తొలగించింది. కాగా, ప్రసూతి, మెడికల్ లీవ్‌లో ఉన్నవారినీ తొలగించారని విమర్శలు వచ్చాయి. సెర్చింజన్ దిగ్గజం గూగుల్.. క్లౌడ్, పీపుల్ ఆపరేషన్స్, సేల్స్ తదితర విభాగాల్లో వందల మంది ఉద్యోగులను తొలగించింది. ఏఐ కారణంగానే ఈ నిర్ణయమని తెలిపింది. లేఆఫ్స్‌తో ఉద్యోగుల గుండెల్లో ఏఐ గుబులు నెలకొంది. ఎప్పుడు ఎలాంటి వార్త వినాల్సి వస్తుందోనని భయంతో వణికిపోతున్నారు టెకీలు.ఖ

## ఆపరేషన్ తందూర్ కోరుకున్నాం : ఎంపీ రామశంకర్ రాజ్‌భర్




పెహల్గామ్ ఉగ్రదాడి తర్వాత దేశ ప్రజలు ఆపరేషన్ తందూర్ కోరుకున్నారని, ఆపరేషన్ సిందూర్ కాదు అని ఎంపీ రామశంకర్ రాజ్‌భర్ అన్నారు. లోక్‌సభలో చర్చ సమయంలో మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్ సమయంలో చనిపోయిన వంద మంది ఉగ్రవాదుల్లో.. పెహల్గామ్ ఉగ్రదాడి నిందితులు ఉన్నారా అని ఆయన ప్రశ్న వేశారు.న్యూఢిల్లీ: ఆపరేషన్ సింధూర్‌పై ఇవాళ లోక్‌సభలో చర్చ జరిగింది. ఆ చర్చలో సమాజ్‌వాదీ పార్టీ నేత ఎంపీ రామశంకర్ రాజ్‌భర్ మాట్లాడారు. పెహల్గామ్ ఉగ్రదాడి తర్వాత దేశం ఆపరేషన్ తందూం కోరుకుందన్నారు. ఆ దాడికి కారణమైన ఉగ్రవాదులను రోస్ట్ చేయాలని దేశ ప్రజలు కోరుకున్నట్లు తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌ను ఆశించలేదన్నారు. ప్రభుత్వం సరైన రీతిలో చర్యలు తీసుకునేందుకు విఫలం అయ్యిందన్నారు. ఆపరేషన్ సింధూర్‌లో జరిగిన జాప్యాన్ని ఆయన ప్రశ్నించారు. మూడు రోజుల్లో చేపట్టాల్సిన మిషన్‌ను ఎందుకు 17 రోజులు ఆలస్యంగా చేపట్టినట్లు ఆయన నిలదీశారు. పెహల్గామ్ అటాక్ పట్ల దేశ ప్రజలు ఆగ్రహంగా ఉన్నారని, ఆపరేషన్ సింధూర్ కాదు.. ఆపరేషన్ తందూర్ కోసం ప్రజలు ఎదురుచూశారన్నారు. సిందూర్ సమయంలో చనిపోయిన వంద మంది ఉగ్రవాదుల్లో.. పెహల్గామ్ ఉగ్రదాడి నిందితులు ఉన్నారా అని ఆయన ప్రశ్న వేశారు.శివసేన (యూబీటీ) ఎంపీ అరవింద్ సావంత్ మాట్లాడుతూ.. ఎన్నికలు జరగనున్న బీహార్‌కు వెళ్లారని, కానీ పెహల్గామ్‌కు ఎందుకు వెళ్లలేదని ప్రధాని మోదీని ఆయన ప్రశ్నించారు. మణిపూర్‌కు కూడా ఇంత వరకు ఎందుకు వెళ్లలేదన్నారు. దీని పట్ల మీరేమైనా సిగ్గుపడుతున్నారా అని ఆయన ప్రశ్నించారు. టీఎంసీ ఎంపీ కళ్యాణ్ బెనర్జీ మాట్లాడుతూ.. ఆపరేషన్ సింధూర్ పట్ల అమెరికా అధ్యక్షుడు చేసిన వ్యాఖ్యలు అవాస్తవమని ఎందుకు ట్విట్టర్‌లో పోస్టు చేయడం లేదని ప్రధాని మోదీని అడిగారు. అమెరికా అధ్యక్షుడి ముందు మీరు నిలబడినప్పుడు మీ ఎత్తు 5 ఫీట్లకు తగ్గుతుందని, మీ ఛాతి 56 ఇంచుల నుంచి 36 ఇంచులకు కుంచించుకుపోతుందని విమర్శించారు. అమెరికా అధ్యక్షుడంటే మీరెందుకు అంత భయపడుతున్నారని కళ్యాణ్ బెనర్జీ అడిగారు.స్వతంత్ర్య ఎంపీ పప్పూ యాదవ్ మాట్లాడుతూ.. పెహల్గామ్ ఉగ్రదాడికి కారణమైన ఉగ్రవాదులను ప్రభుత్వం ఇంత వరకు ఎందుకు పట్టుకోలేదని ప్రశ్నించారు. నెల రోజులు దాటినా వాళ్లను పట్టుకోలేదంటే, అప్పుడు దేశం సురక్షితమైన చేతుల్లో లేదని అర్థం అవుతోందన్నారు. కాంగ్రెస్ ఎంపీ మనీశ్ తివారీ మాట్లాడుతూ.. పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ ఐక్యంగా ఉందని, మే 7 నుంచి 10వ తేదీ మధ్య జరిగిన ఆపరేషన్‌తో పాక్ ఉగ్రవాదాన్ని ఎంత వరకు కట్టడిచేయగలిగామని ఆయన ప్రశ్నించారు.ఆపరేషన్ సిందూర్‌తో ఏం సాధించామో ప్రభుత్వం స్పష్టంగా చెప్పలేకపోయిందని కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ మసూద్ అన్నారు. పెహల్గామ్ ఉగ్రవాద దాడికి పాల్పడిన ఉగ్రవాదులు బ్రతికున్నారా లేక హతమయ్యారా అని ప్రశ్నించారు. ఆపరేషన్ సింధూర్ ద్వారా ఏం సాధించామో ప్రధాని మోదీ స్వయంగా పార్లమెంట్‌లో వెల్లడించాలన్నారు. మీరు ఓట్ల కోసం రాజకీయాలు చేస్తారని, ప్రధాని మోదీ దేశ సంక్షేమం కోసం రాజకీయాలు చేస్తారని బీజేపీ ఎంపీ రాజీవ్ రంజన్ సింగ్ అన్నారు. తన ప్రసంగంలో కాంగ్రెస్ నేత గగోయ్.. ఒక్కసారి కూడా పాకిస్థాన్ చర్యను ఖండించలేదని పేర్కొన్నారు.

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com


# బుద్ధి లేదా?..



కోట శ్రీనివాసరావు అంత్యక్రియలకు హాజరైన దర్శక ధీరుడు ఎస్ఎస్ రాజమౌళికి ఊహించని అనుభవం ఎదురైంది. ఆయన భార్యతో కలిసి నివాళులర్పించిన తర్వాత బయటకు వస్తుండగా, కొందరు అభిమానులు ఫోటోలు తీసేందుకు వేధించారు. ఓ అభిమాని ఏకంగా ఆయనకు అడ్డంగా నిలబడి సెల్ఫీ తీయాలనుకున్నాడు. దీంతో రాజమౌళి కోపంగా స్పందించి, "ఎక్కడికి వచ్చి ఫోటోలు తీసుకుంటున్నావ్?" అంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం కారెక్కి అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఎప్పుడూ శాంతంగా ఉండే రాజమౌళి ఈ విధంగా స్పందించటం ఇప్పుడు వైరల్ అవుతోంది.

ఏ సందర్భంలో ఎలా స్పందించాలో తెలుసుకునేందుకు మనిషికి విచక్షణా జ్ఞానం ఉండాలంటారు పెద్దలు. దాన్నే ఇంగ్లీషులో కామన్ సెన్స్ అంటారు. అయితే ఇటీవల కొంతమందిలో అది లోపిస్తున్నట్లు కనిపిస్తోంది. ముఖ్యంగా సినీ సెలబ్రెటీల పట్ల అభిమానులు ప్రవర్తిస్తున్న తీరు చాలా దారుణంగా ఉంటోంది. వాళ్లు బయట ఎక్కడ కనిపించినా సమయం సందర్భం లేకుండా వెంటపడటం, ఫోటోల కోసం ఇబ్బంది పెట్టడం వంటి ఘటనలు తరుచూ జరుగుతున్నాయి. తాజాగా విలక్షణ నటుడు కోట శ్రీనివాసరావు మరణించడంతో నివాళులు అర్పించేందుకు వచ్చిన సెలబ్రెటీలపై పట్ల కూడా కొందరు అలాగే ప్రవర్తించారు. కోట కుటుంబానికి నివాళులర్పించేందుకు వచ్చిన ఎన్టీఆర్ ఆయన గురించి ఎమోషనల్‌గా మాట్లాడి వెళ్లిపోతుండగా కొందరు ఫ్యాన్స్ జై ఎన్టీఆర్ అంటూ నినాదాలు చేశారు. అంతకుముందు దర్శక ధీరుడు ఎస్ఎస్ రాజమౌళికి కూడా ఇలాంటి అనుభవమే ఎదురైంది. ఎప్పుడూ శాంతంగా కనిపించే రాజమౌళికి కూడా ఫ్యాన్స్ తీరు ఇబ్బంది పెట్టింది. సతీసమేతంగా వచ్చి కోట శ్రీనివాసరావుకు నివాళులర్పించిన రాజమౌళి తెలుగు సినీ ఇండస్ట్రీకి ఆయన చేసిన సేవలు, ఆయనతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుని భావోద్వేగానికి గురయ్యారు. అనంతరం రాజమౌళి తిరిగి వెళ్లిపోతుండగా చాలామంది ఆయన్ని ఫోటోలు తీసేందుకు ఉత్సాహపడ్డారు. అవన్నీ పట్టించుకోకుండా కారెక్కేందుకు ఆయన ప్రయత్నించగా ఓ అభిమాని మాత్రం చాలా చిరాకు పెట్టాడు. రాజమౌళికి అడ్డం పడి వెళ్లి సెల్ఫీ తీసుకునేందుకు ప్రయత్నించాడు. దీంతో చిర్రెత్తుకొచ్చిన రాజమౌళి అతడిని ఒక్క తోపు తోసి ఎక్కడికి వచ్చి ఫోటోలు తీసుకుంటున్నావ్ అంటూ అసహనం వ్యక్తం చేస్తూ కారెక్కి వెళ్లిపోయారు.

ఈ వీడియో సోషల్‌మీడియాలో వైరల్ అవ్వడంతో నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి వాళ్లకి మాటలతో చెప్తే అర్థం కాదని.. రెండు దెబ్బలు వేస్తేనే లైన్లోకి వస్తారని కామెంట్లు చేస్తున్నారు. ఇలాంటోళ్లకు బాలయ్య బాబే కరెక్టని అంటున్నారు. అక్కడున్న పరిస్థితిని అర్థం చేసుకోకుండా ఫోటోల కోసం ఎగబడే వాళ్లని ఏం చేసినా పాపం లేదని, ఇలాంటి వాళ్ల చేష్టలు భరించలేకే బాలయ్య, మోహన్‌బాబు అప్పుడప్పుడు రెండు తగిలిస్తుంటారని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.

# అనారోగ్యమా.. సినిమా కోసమా?..





యంగ్ టైగర్ ఎన్టీఆర్ లేటెస్ట్ లుక్ చూసిన అభిమానులు ఒక్కసారిగా షాక్ అయ్యారు. ఎప్పుడూ బలంగా, ఎనర్జిటిక్‌గా కనిపించే తారక్ తాజాగా బక్కగా మారిపోవడంతో అభిమానుల్లో ఆందోళన మొదలైంది. 'ఆర్ఆర్ఆర్', 'దేవర' కోసం బరువు పెరిగిన తారక్, 'వార్ 2' కోసం కాస్త స్లిమ్ అయ్యాడు. కానీ ఇప్పుడు మరీ సన్నగా, పీలగా కనిపిస్తుండటం ఫ్యాన్స్‌ని కలవరపాటుకు గురిచేస్తోంది. ఆ లుక్ నీల్ సినిమా కోసమా.. లేక నిజంగానే అలా మారిపోయాడా అని ఫ్యాన్స్ టెన్షన్ పడుతున్నారు, ఆర్ఆర్ఆర్, దేవర చిత్రాలతో బ్లాక్ టు బ్యాక్ హిట్లు కొట్టిన యంగ్ టైగర్ ఎన్టీఆర్ ప్రస్తుతం ప్రశాంత్ నీల్ డైరెక్షన్లో ఓ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. మరోవైపు ఆయన డెబ్యూ హిందీ చిత్రం 'వార్ 2' ఆగస్టు 14న రిలీజ్ కానుంది. ఇందులో హృతిక్ రోషన్‌తో కలిసి నటిస్తు న్నాడు ఎన్టీఆర్. ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా రిలీజ్ చేసిన టీజర్‌కి భారీ రెస్పాన్స్ వచ్చింది. ఓ వైపు ప్రశాంత్ నీల్‌తో మూవీ చేస్తూనే త్రివిక్రమ్‌తో మరో ప్రాజెక్టుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చే శాడు. ఇది హిందూ దేవుడైన కుమారస్వామి ఆధారంగా తెరకెక్కనున్నట్లు ఇండస్ట్రీ టాక్.

అయితే తాజాగా ఎన్టీఆర్ లుక్‌పై ఫ్యాన్స్ టెన్షన్ పడుతున్నారు. కోట శ్రీనివాసరావుకి నివాళులర్పించడానికి ఆదివారం ఆయన ఇంటికి వెళ్లిన ఎన్టీఆర్ ఆ తర్వాత మీడియాతో మాట్లాడారు. కోట లాంటి మహానటుడితో కలిసి నటించడం తన అదృష్టమని... ఆయన లాంటి నటుడు మళ్లీ పుట్టరని అన్నారు. చివర్లో అభిమానులు జై ఎన్టీఆర్ అని నినాదాలు చేస్తే ఎన్టీఆర్ వాళ్లని వారించి జై కోట అని నినాదం చేశారు. అయితే అంతా బాగానే ఉన్నా ఇప్పుడు ఎన్టీఆర్ లుక్‌పైనే అందరి దృష్టి పడింది. ఆయన్ని చూస్తుంటే అనారోగ్యంగా బాధపడుతున్నట్లుగా, మొహంలో కళ లేకుండా పేషెంట్‌లా కనిపిస్తున్నారు. బాగా బక్కచిక్కిపోయి నీరసంగా కనిపిస్తున్నారు. ఇదే ఇప్పుడు ఎన్టీఆర్ ఫ్యాన్స్‌ని ఆందోళనకు గురిచేస్తోంది.

అసలు ఎన్టీఆర్‌కి ఏమైంది.. ఎందుకిలా అయిపోయాడని అభిమానులు ఆరా తీస్తున్నారు. ఈ మధ్యకాలంలో ఎన్టీఆర్ అనారోగ్యానికి గురైనట్లు ఎక్కడా వార్తలు రాలేదు. అలాంటిది ఆయన ఇంత బక్కగా కనిపించడానికి కారణాలేమిటో అర్థంకాక టెన్షన్ పడుతున్నారు. ఆర్ఆర్ఆర్, దేవర చిత్రాల కోసం బరువు పెరిగిన ఆయన.. 'వార్ 2' కోసం కాస్త బరువు తగ్గాడు. అయినా కూడా టీజర్‌లో బాగానే కనిపించాడు.

మరిప్పుడు ఈ లుక్ ప్రశాంత్ నీల్ సినిమా కోసమా.. లేక నిజంగానే తారక్ అలా మారిపోయాడా? అని టెన్షన్ పడుతన్నారు. ప్రశాంత్ నీల్ సినిమాల్లో హీరోలు బాగా దిట్టంగా, స్టైలిష్‌గా కనిపిస్తుంటారు. కానీ ఈ మూవీలో ఆయన ఎన్టీఆర్‌ని ఎలా చూపించబోతున్నారో అని అభిమానులు ఆత్రుతగా ఉన్నారు. ఇలాంటి సమయంలో ఎన్టీఆర్ ఇలా కనిపించడంతో అయోమయానికి గురవుతున్నారు.

# మంచి ఛాన్స్ కొట్టేసిందిగా!



వరుస ఫ్లాపులతో ఢీలా పడిపోయిన కన్నడ బ్యూటీ పూజా హెగ్డేకు టాలీవుడ్‌లో మళ్లీ ఒక మంచి అవకాశమొచ్చింది. మలయాళ స్టార్ దుల్కర్ సల్మాన్ నటించనున్న కొత్త తెలుగు చిత్రంలో హీరోయిన్‌గా పూజాను తీసుకోవాలని మేకర్స్ నిర్ణయించుకున్నారు. ఈ చిత్రాన్ని ఎస్ఎల్‌వి సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మించనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే కథ వినిపించగా పూజా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. ఈ సినిమాతో పూజా కెరీర్ మళ్లీ పుంజుకుంటుందా? అనే ఆసక్తికర చర్చ టాలీవుడ్‌లో నడుస్తోంది.

మోడలింగ్ నుంచి సినిమాల్లోకి వచ్చి తెలుగు ప్రేక్షకుల మనసు దోచుకుంది కన్నడ బ్యూటీ పూజా హెగ్డే . 2014లో నాగచైతన్య సరసన 'ఒక లైలా కోసం' సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన పూజా పెద్దగా ఆకట్టుకోలేకపోయినా ఆఫర్లు మాత్రం బాగానే వచ్చాయి. అల్లు అర్జున్‌తో 'దువ్వాడ జగన్నాథం' మంచి బ్రేక్ ఇవ్వడంతో ఇక తెలుగులో వెనుదిరిగి చూసుకోలేదు. ఆ తర్వాత అరవింద సమేత, అల వైకుంఠపురములో వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాల్లో నటించి మెప్పించింది. 'అల వైకుంఠపురములో' 'బుట్ట బొమ్మ' తెగ వైరల్ కావడంతో పూజా కాస్తా బుట్టబొమ్మగా స్థిరపడిపోయింది. ఆ తర్వాత చేసిన సాక్ష్యం, రాధేశ్యామ్, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్, ఆచార్య.. చిత్రాలు ఫ్లాప్ కావడంతో ఆమెపై ఐరన్ లెగ్ ముద్ర వేసేశారు.

టాలీవుడ్‌లో ఛాన్సులు లేకపోవడంతో కోలీవుడ్‌లో ప్రయత్నిస్తే అక్కడా 'బీస్ట్' రూపంలో భారీ దెబ్బ తగిలింది. 'రెట్రో'తో సూర్య అయినా తన లక్ మారుస్తాడని ఆశ పెట్టుకోగా అదికూడా వర్కౌట్ కాలేదు. దీంతో కోలీవుడ్‌లోనూ రూటు మార్చి ఐటమ్ గర్ల్‌గా మారింది. తాజాగా రజినీకాంత్ 'కూలీ' చిత్రంలో ఐటెమ్ సాంగ్ చేసిన పూజా రెడ్ కలర్ డ్రెస్‌లో గ్లామర్ చూపిస్తూ రెచ్చిపోయింది. వయ్యారాలు ఒలకబోస్తూ ప్రేక్షకుల్ని ఆకట్టుకునేందుకు బాగానే కష్టపడింది. తెలుగులో మళ్లీ గట్టి కమ్‌బ్యాక్ ఇస్తానని 'రెట్రో' ప్రమోషన్లలో చెప్పిన బుట్టబొమ్మ ఆ ప్రయత్నంలో తొలి అడుగు బలంగానే వేసినట్లు కనిపిస్తోంది. తాజాగా టాలీవుడ్‌లో ఓ బంపరాఫర్‌ని పట్టేసిందని టాక్ వినిపిస్తోంది. మలయాళ సూపర్‌స్టార్ మమ్ముట్టి వారసుడిగా సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చిన దుల్కర్ సల్మాన్ హీరో నుంచి స్టార్ హీరో రేంజ్‌కి వడివడిగా అడుగులు వేస్తున్నాడు. సీతారామం, లక్కీ భాస్కర్ చిత్రాలతో బ్లాక్‌బస్టర్లు అందు కున్న దుల్కర్ తెలుగులో మరో భారీ ప్రాజెక్టుకు రెడీ అవుతున్నాడు. కొత్త డైరెక్టర్ తీయబోయే ఈ సినిమాని ఎస్ఎల్‌వి సినిమాస్ బ్యానర్ పై సుధాకర్ చెరుకూరి నిర్మించనున్నారు. ఇందులో పూజా హెగ్డేని హీరోయిన్‌గా తీసుకునేందుకు మేకర్స్ నిర్ణయించుకున్నారట.

# తెలుగు నేల నిన్ను మరిచిపోదమ్మా...



తెలుగు, తమిళ, కన్నడ చిత్రాల్లో లెజెండరీ నటిగా గుర్తింపు పొందిన బి.సరోజా దేవి (87) సోమవారం బెంగళూరులో కన్నుమూశారు. వృద్ధాప్య సమస్యలతో మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆమె మృతిపై టాలీవుడ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తోంది. "భూకైలాస్, పాండురంగ మహత్యం, శకుంత ల, దాన వీర శూర కర్ణ" వంటి క్లాసిక్ చిత్రా ల్లో ఎన్టీఆర్, ఏఎన్నార్‌తో కలిసి చిత్రాల్లో నటించారు. తెలుగులో ఎన్టీఆర్-బి.సరోజ జోడీ హిట్ పెయిర్ ప్రేక్షకుల మనసుల్లో నిలిచిపోయింది. పెళ్లయి, పిల్లలు పుట్టిన తర్వాత కూడా ఎన్నో చిత్రాల్లో నటించిన ఆమె భర్త మరణం తర్వాత సినిమాలకు పూర్తిగా దూరమైపోయారు. 87 ఏళ్ల వయసులో వృద్ధాప్య సమస్యలతో బాధపడుతూ సోమవారం బెంగళూరులో కన్నుమూశారు. దీంతో తెలుగు సినీ పరిశ్రమ ఆమెకు ఘనంగా నివాళులర్పిస్తోంది.



నటించిన ఆమె అన్ని భాషల్లోనూ లేడీ సూపర్‌స్టార్ హోదాను ఆస్వాదించారు. ఆమె



ప్రముఖ నటి శ్రీమతి బి.సరోజాదేవి గారు కన్నుమూశారని తెలిసి బాధపడ్డాను. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. 1955 నుంచి దాదాపు మూడు దశాబ్దాల పాటు తెలుగు, కన్నడ, తమిళ భాషా చిత్రాల్లో నటించి చిత్రసీమపై తనదైన ముద్రను వేశారు. భూకైలాస్, పాండురంగ మహత్యం, సీతారామ కళ్యాణం, జగదేకవీరుని కథ, శకుంతల, దానవీర శూర కర్ణ, ఆత్మబలం లాంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులను మెప్పించారు. శ్రీమతి బి.సరోజా దేవి గారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను– **పవన్ కళ్యాణ్**



దక్షిణ భారత సినీ పరిశ్రమలో ఒకనాడు ధ్రువతారగా వెలుగొందిన ప్రముఖ నటీమణి "పద్మభూషణ్" బి. సరోజాదేవి గారు పరమపదించారన్న వార్త అత్యంత బాధాకరం. అప్పట్లో తెలుగులో NTR గారితో, తమిళంలో MGR గారితో, కన్నడంలో రాజ్ కుమార్ గారితో ఏకకాలంలో హిట్ పెయిర్‌గా వెలుగొందిన ఘనత ఆమెది. మా తండ్రి NTR గారి కాంబినేషన్లో 20 సంవత్సరాల కాలంలో దాదాపు 20 చిత్రాలలో హీరోయిన్‌గా నటించారు. ఆయనతో శ్రీరాముడి ప్రక్కన సీతాదేవిగా, రావణాసురుడి ప్రక్కన మండోదరిగానూ నటించిన ప్రత్యేకత ఆమె సొంతం. శ్రీమతి బి. సరోజా దేవి మరణం భారతీయ చిత్ర పరిశ్రమకు, ముఖ్యంగా దక్షిణ భారత చిత్ర పరిశ్రమకు తీవ్ర విచారకరమైన పరిణామం. ఆమె వెండితెరపై మరియు నిజజీవితంలో చేసిన సేవలు రాబోయే తరాల తారలకు, చలనచిత్ర వర్గాల వారికి స్ఫూర్తిని స్తాయి. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతు డిని ప్రార్థిస్తూ.. వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాను – **నందమూరి బాలకృష్ణ**

**బి.సరోజ మృతిపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ., తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మాజీ ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు తదితర రాజకీయ ప్రముఖులు కూడా సంతాపం ప్రకటించారు.**

మృతికి పవన్ కళ్యాణ్, నందమూరి బాలకృష్ణ, తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ప్రగాఢ సంతాపం తెలిపారు. తెలుగు, తమిళ, కన్నడ, హిందీ భాషల్లో ఎన్నో చిత్రాల్లో నటించి మెప్పించిన అలనాటి నటి బి.సరోజా దేవి సోమవారం కన్నుమూశారు. తెలుగులోనూ ఎన్టీఆర్, ఏఎన్నార్‌లతో ఎన్నో చిత్రాల్లో నటించి ఆమె ఆ కాలంలో సౌత్‌లో లేడీ సూపర్‌స్టార్ హోదాను అనుభవించారు. భారతీయ సినీ చరిత్రలో అత్యంత విజయవంతమైన హీరోయిన్లతో ఒకరిగా, ఆ కాలంలో అత్యధిక రెమ్యునరేషన్ తీసుకున్న నటిగా ప్రసిద్ధి చెందారు. మాతృభాష అయిన కన్నడ చిత్రం 'మహాకవి కాళిదాసు'తో తెరంగ్రేటం చేసినా తెలుగు, తమిళ భాషల్లోనే ఎక్కువ చిత్రాల్లో నటించడం విశేషం. ఇక తమిళంలో అయితే ఆనాటి హీరోలైన ఎంజీఆర్, శివాజీ గణేషన్, జెమినీ గణేషన్‌లతో వరుస చిత్రాలు చేశారు. ఆ కాలంలో హీరో ఎవరైనా హీరోయిన్ మాత్రం బి.సరోజనే అనేంతగా ఖ్యాతి గడించారు.

'పాండురంగ మహత్యం'తో తెలుగులో ఎంట్రీ ఇచ్చిన ఆమె భూకైలాస్, పెళ్లి సందడి, పెళ్లి కానుక, సీతారా మ కళ్యాణం, జగదేకవీరుని కథ, ఇంటికి దీపం ఇల్లాలే, మంచి చెడు, శ్రీకృష్ణార్జున యుద్ధం, దాగుడు మూతలు, ఆత్మ బలం, అమరశిల్పి జక్కన్న, ప్రమీలార్జునీయం, శకుంతల, రహస్యం, భాగ్యచక్రం, ఉమా చండీ గౌరీ శంకరుల కథ, పండంటి కాపురం, శ్రీరామాంజనేయ యుద్ధం, దాన వీర శూర కర్ణ, అల్లుడు దిద్దిన కాపురం.. తదితర



# ఓ ప్రీక్వెల్.. ఓ సీక్వెల్.. ఓ హిస్టారికల్..



'కాంతార'తో బాక్సాఫీస్ వద్ద హిట్ కొట్టిన రిషబ్ శెట్టి పలు భాషల్లో.. హిస్టారికల్, మైథలాజికల్ ఫాంటసీ చిత్రాలతో అభిమానులను అలరించేందుకు సిద్ధమ య్యారు. ప్రస్తుత 'కాంతార' ప్రీక్వెల్ 'కాంతార: ఛాప్టర్ 1'లో నటిస్తున్నాడు. స్వీయ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ మూవీని హెూంబలే ఫిల్మ్స్ నిర్మిస్తోంది. ఈ అక్టోబరు 2న సినిమాను విడుదల చేసేం దుకు సన్నాహాలు చేస్తున్నారు.

మరోవైపు 'ది ప్రైడ్ ఆఫ్ భారత్: ఛత్రపతి శివాజీ మహారాజ్'లోనూ రిషబ్ నటిస్తున్నాడు. ఈ చిత్రానికి సందీప్ సింగ్ నిర్మాణ, దర్శకత్వ బాధ్యతలు వహిస్తున్నాడు. పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న ఈ మూవీ జనవరి 2027లో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశముంది. అలాగే, '1770 మూవీ' పట్టాలకెక్కనుంది. బంకించంద్ర ఛటర్జీ నవల.. ఆనంద్‌మఠ్ ఆధారంగా దీన్ని తీర్చిదిద్దనున్నారు. ఈ సినిమాకు 'ఆకాశవాణి' ఫేమ్ అశ్విన్ గంగరాజు దర్శకత్వం వహిస్తున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న ఈ మూవీ త్వరలో సెట్స్‌పైకి వెళ్లనుంది.

అశుతోష్ గోవారికర్ దర్శకత్వం వహిస్తున్న శ్రీకృష్ణదేవరాయల బయోపిక్‌లోనూ రిషబ్ భాగమయ్యారు. ఈ చిత్రానికి విష్ణువర్ధన్ ఇందూరి ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ఇక ప్రశాంత్ వర్మ దర్శకత్వం వహిస్తున్న 'జై హనుమాన్'లో హనుమంతుడి పాత్రలో కనిపించనున్నాడు. ఈ చిత్రం 'హను-మాన్'కు ప్రీక్వెల్‌గా రూపుదిద్దుకుంటోంది. ఇలా రిషబ్ శెట్టి వేర్వేరు కాలాలు, నేపథ్యాలు, ఇతివృత్తాలకు సంబంధించిన చిత్రాల్లో భాగమై, ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతున్నారు.

# గెలిచేది సత్యమే!



ఈ ఏడాది వరుస సినిమాలతో అలరించడానికి ముస్తాబవుతోంది అనుపమ పరమేశ్వరన్. ఆమె ప్రధాన పాత్రలో 'జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ' అనే చిత్రంలో నటించింది. ప్రవీన్ నారాయణన్ దర్శకత్వం వహించారు. సురేశ్ గోపీ కీలక పాత్ర పోషించారు. జూన్‌లో థియేటర్లలోకి రావాల్సిన ఈ సినిమా పేరును మార్చాలంటూ సెన్సార్ బోర్డు అభ్యంతరం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. తాజాగా సెన్సార్ పనుల్ని పూర్తి చేసుకున్న ఈ సినిమా పేరును 'జానకి వీ వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ' అని మార్చినట్లు తెలుపుతూ.. ఇన్‌స్టా వేదికగా కొత్త విడుదల తేదీని ప్రకటించింది చిత్రబృందం. "ప్రతి ఆలస్యం వెనుక.. ఒక విలువైన నిజం ఉంటుంది. అయినా చివరికి సత్యమే గెలుస్తుంది. ఈ నెల 17న సిద్ధంగా ఉండండ"నే వ్యాఖ్యను జోడించింది.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy st.Telangana tate and printed at Gayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDY EMAIL: Localguide9999@gmail.com web:www.localguidenews.com,contact:8977761499